1993-2013 నడుస్తున్న చరిత్ర

సంపుటి : 3
సంచిక : 1
రు. 20/-లు
తెనాలి

తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

నుడి నాడు నెనరు

మార్చి 2017




## సొంతభాషలో విద్యాబోధనకై సత్యాగ్రహం : ప్రజా ఉద్యమం ప్రారంభం

Bommidala
International

# తెలుగు ఉగాది శుభాకాంక్షలు







## బొమ్మిడాల ఇంటర్నేషనల్ ప్రై.లిమిటెడ్

భారత ప్రభుత్వ గుర్తింపు పొందిన ఎగుమతి సంస్థ

బి.టి.సి.హౌస్, ఐదవ వీధి
చంద్రమౌళినగర్, గుంటూరు–522 007

Tel :91-863-2357615, 2357616
Fax : 91-863-2351343
E mail : murtybsk@bommidalainternational.com
bskmurty@yahoo.co.in
Website : www.bommidalainternational.com



# కవిత్వభాష

కవిత్వానికీ భాషకూ ఉండే సంబంధాన్ని గురించి అనాదిగా చర్చ సాగుతున్నది. కవిత్వం భాషలోనే సాధ్యం. అయినా భాష నుంచి విడదీసి చూపించలేం. ఇదిగో ఇక్కడ కవిత్వం ఉంది అని చూపించిన చోట అయినా అది భాష కూర్పే అవుతుంది. శరీరం నుంచి ప్రాణా న్ని ఎట్లా విడదీయలేమో భాష నుంచి కవి త్వాన్ని అట్లా వేరు చెయ్యలేం. కవిత్వం లేని భాష ఉండవచ్చు గాని భాషలేని కవిత్వం ఉండదు.

మాట వరసకన్నాను గాని, కవిత్వం లేని భాష కూడా ఎక్కడా లేదు. ప్రపంచ భాషలన్నిట్లోనూ కవిత్వం ఉంది. అప్పుడు కవిత్వం అంటే ఏమిటి అనే ప్రశ్న వస్తుంది. దీన్ని నిర్వచించటానికి ప్రపంచమేధావులంతా చిరకాలం నుంచి విఫలయత్నం చేస్తూనే ఉన్నారు. నిర్వచన సాధ్యంకాని అనేక విషయాల్లో ఇదీ ఒకటి. అయినా నిర్వచించటం మానుకోని అనేక విషయాల్లో ఇదీ ఒకటి. చెప్పే విషయాన్ని బట్టి, ఆ సందర్భాన్ని బట్టి, అవసరాన్ని బట్టి నిర్వచనాలేర్పడుతూనే ఉన్నాయి.

కవిత్వ భాష అంటూ సిద్ధంగా ఒకటి ఉండదు. లోకం నుంచే కవులు భాషను గ్రహిస్తారు. "సిద్ధిర్లోకాదృశ్యా" అనే చింతామణికారుని సూత్రానికర్థం ఇదేనను కుంటా. భాషాసిద్ధి లోకంలో జరిగితే, కవిత్వ భాషను కవులు తయారు చేసుకుంటారు. సాధారణ భాష కవిత్వ భాషగా మారే క్రమం ఒకటుంటుంది. ఆ క్రమంలో జరిగే పరిణామాలను గుర్తిస్తే కవిత్వభాషా స్వరూపం అర్థం అవుతుంది.

ఇది గ్రాంథిక వ్యావహారిక భాషలకంటే భిన్నం. ప్రమాణ-మాండలిక భాషలకంటే భిన్నం. వ్యాకరణ సమ్మత-విరుద్ధతల కంటే భిన్నం. ఇదొక సృజనాత్మక వ్యాపారం. అన్ని సృజనాత్మక వ్యాపారాలవలెనే ఇదీ విశ్లేషణలకు సంపూర్ణంగా లొంగదు. అంతమాత్రం చేత నిరాశపడగూడదు, నిస్పృహకు లొంగకూడదు. ఈ విశ్వాసాన్ని అర్థం చేసుకునే క్రమంలో సాధారణ భాష సాహిత్య భాషగా మారే క్రమం-**[illegible]**




ప్రాథమిక విద్యను తప్పనిసరిగ మాతృభాషామాధ్యమంలోనే నేర్పాలని, ఇది రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలన్నిటికి వర్తించేటట్టు చట్టం తేవాలని డిమాండు చేస్తూ విజయవాడలో ఫిబ్రవరి19న జరిగిన సత్యాగ్రహ దీక్షను ప్రారంభిస్తున్న సారస్వసంఘ సభ్యుడు వి.బాసుబ్రహ్మణ్యం, ఎమ్.ఎల్.సి. అంతర చిత్రాలలో విశ్వవిద్యాలయాలనుంచి వచ్చిన పరిశోధక విద్యార్థులు, కళాకారులు.

## *లోపలి పుటలలో....*


| | | | |
|---|---|---|---|
| **ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి బహిరంగలేఖ :** | | | 5 |
| **సంపాదకహృదయం :** | మాతృభాషామాధ్యమ వేదికను బలపర్చండి | **-డా॥సామల రమేష్‌బాబు** | 7 |
| **ప్రాథమిక విద్యనుండే తెలుగు మాధ్యమాన్ని...** | | | 8 |
| **మాతృభాషామాధ్యమం కోసం సత్యాగ్రహం :** | వార్తలు | | 9 |
| కొన్ని ప్రశ్నలు-సమాధానాలు | | **-డా॥గారపాటి ఉమామహేశ్వరరావు** | 12 |
| పరిశోధక విద్యార్థుల అభిప్రాయాలు | | | 15 |
| పద్మశ్రీ డా॥ఎం.ఆర్.రాజు | | | 18 |
| **మాతృభాషామాధ్యమం -చర్చ :** | మాతృభాష తర్వాతే పరాయి భాషలు | **-రంగనాయకమ్మ** | 19 |
| భాష-భావం-బతుకు | | **-ఎన్.వీరయ్య** | 21 |
| **అమ్మనుడి పండుగ :** | తెలుగువారి కర్తవ్యం | **-డా॥సామల రమేష్‌బాబు** | 23 |
| **బోధనామాధ్యమ చర్చ :** | మూలాలను మరచిన...... | **-ఎడమ శ్రీనివాసరెడ్డి, ఖైరిసత్యనారాయణ** | 25 |
| **సాహిత్యరంగం :** | కథ శ్రీకాకుళానికి... | **-డా॥మధురాంతకం నరేంద్ర** | 29 |
| **సాహిత్య సమీక్ష :** | పొట్లూరి సుబ్రహ్మణ్యం కథలు | **-కాళిదాసు పురుషోత్తం** | 31 |
| **పొరుగు నుడుల కవిత్వం :** | సమకాలీన ఒడియా కవిత్వం | **-డా॥తుర్లపాటి రాజేశ్వరి** | 33 |
| **తెలుగులెంక సూక్తులు :** | | **-డా॥నాగభైరవ ఆదినారాయణ** | 34 |
| **మనరాజులు-బిరుదులు :** | తరువాతి తూర్పుగాంగులు | **-డా॥ఈమని శివనాగిరెడ్డి** | 35 |
| **స్పందన :** | | | 37 |
| **ప్రసంగం :** | నిజమైన అక్షరాస్యతకు.... | **-డా॥చుక్కా రామయ్య** | 40 |
| **న్యాయస్థానాల్లో ప్రజల భాష :** | న్యాయస్థానాల్లో తెలుగు అమలు... | **-డా॥ఏ.రవీంద్రబాబు** | 44 |
| **పిట్టచూపు :** | మహిళలకు స్వాతంత్ర్యం ఎప్పటికి? | **-చలసాని నరేంద్ర** | 47 |

| | | | |
|---|---|---|---|
| | **-ఎస్.ఆర్.పృథ్వీ** | గజల్ | 17 |
| **కవితలు** | **-గుర్రాల రమణయ్య** | స్వాగతగీతి | 20 |
| | **-సద్దపల్లి చిదంబరరెడ్డి** | అమ్మభాషకు అవసరం సాగునీరు | 31 |
| | **-ఎస్.కాశింబి** | సంపద | 36 |



ముఖచిత్ర అలంకరణ : **కలిమిశ్రీ**

ఫొటోలు : **తమ్మా శ్రీనివాసరెడ్డి** పకపకలు : **సరసి, శేఖర్**



రచనలు, ఉత్తరాలు పంపుటకు చిరునామా

**డాక్టర్ సామల రమేష్‌బాబు**, సంపాదకుడు, **అమ్మనుడి,**

జి-2, శ్రీ వాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి, మాచవరం, విజయవాడ-520004.

దూరవాణి: కార్యాలయం : *0866-2439466* సంపాదకుడు : *9848016136*

e-mail : editorammanudi@gmail.com



పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం.
వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.

తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

మాసపత్రిక

• • •

సంపాదకుడు డా॥ సామల రమేష్‌బాబు

శాలివాహన శకం 1938 : దుర్ముఖినామ సంవత్సర ఫాల్గుణ
*(వేగాపి)
*(ముత్తాపి) శుద్ధ చవితి శుక్రవారం వరకు
* వేగాపి * ముత్తాపి : తెలుగు నెలలు


## చందా వివరాలు

| | | వ్యక్తులకు | సంస్థలకు | విదేశీయులకు |
|---|---|---|---|---|
| శాశ్వత చందా | : | రూ.5000 | రూ.7500 | -- |
| 5 సం॥ | : | రూ.1000 | రూ.1500 | 150 డాలర్లు |
| 3 సం॥ | : | రూ. 700 | రూ.1000 | 75 డాలర్లు |
| 1 సం॥ | : | రూ. 240 | రూ. 400 | 25 డాలర్లు |

ఎం.ఓ. లేదా తెనాలిలో చెల్లునట్లు బ్యాంకు డి.డి.ని **'అమ్మనుడి'** పేర పంపాలి. చెక్కు పంపేట్లయితే దయచేసి అదనంగా రు.30 లు చేర్చి పంపండి.

ఆన్‌లైన్ ద్వారా చందాను పంపేవారు NEFT / RTGS ద్వారా **'అమ్మనుడి'**-యాక్సిస్ బ్యాంకు, తెనాలి శాఖకు పంపాలి.

**AMMA NUDI - AXIS BANK, TENALI**

అకౌంట్ నెం. **915020010550189**

**IFSC Code : UTIB0000556**

ఆన్‌లైన్‌లో చందాను పంపినవారు, ఆ వెంటనే దయతో - చిరునామా, ఫోన్ నెం. తదితర వివరాలను జాబుద్వారాగాని, ఫోన్ మెసేజి ద్వారాగాని తెలుపగలరు.

చందాలు పంపడం, దానికి సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలకు చిరునామా


**డా॥ సామల లక్ష్మణబాబు,** ప్రచురణకర్త, 'అమ్మనుడి'
8-386, జీవక భవనం, అంగలకుదురు పోస్టు, **తెనాలి**
గుంటూరు జిల్లా - 522 211. ఫోన్ : 9440448244
ఇ-మెయిల్ : ammanudi@gmail.com


**చందాదారులు కోరినట్లయితే ఆన్‌లైన్‌లో కూడా పత్రికను పంపగలము. ఇందుకోసం మీ ఇ-మెయిల్ ఐడిని తప్పక తెలుపగలరు.**

## చందాదారులకు సూచనలు

1. చందా కాలం ముగింపు తేదీ - పత్రిక కవరుమీద మీ చిరునామా పై భాగంలోనే ఉంటుంది. గమనించండి.
2. చందా పూర్తయ్యేందుకు ఒక నెల ముందే దయచేసి మీ చందాను పంపించండి.
3. మీ ఇంటి నెంబరుతో పూర్తి చిరునామాను, పిన్‌కోడ్ నెంబరుతో సహా తెలియపరచాలి. మీ ఫోన్ నెంబరును, వుంటే మీ మెయిల్ ఐడి ని తెలపాలి.
4. మీ చిరునామా మారినట్లయితే దయచేసి వెంటనే తెలియజేయండి.


## నడుస్తున్న చరిత్ర

(2013 నవంబరు వరకు)

## అమ్మనుడి

(2015 మార్చి నుండి...)

పాత సంచికలు విడిగా గాని,
సంపుటి (వాల్యూం) బౌండులుగా గాని
కావలసినవారు సంప్రదించండి.

అమ్మనుడి, జి-2, శ్రీ వాయుపుత్ర రెసిడెన్సీ,
హిందీ కళాశాల వీధి, మాచవరం, విజయవాడ-4.
ఫోన్ : 98480 16136, 0866-2439466


STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS OF **"AMMANUDI",** MONTHLY MAGAZINE, **Tenali** as required under Rule 3 of the Registration of News Papers (Central) Rules 1956.

## FORM IV (See Rule 3)

| | | |
|---|---|---|
| 1. Place of Publcation | : | Angalakuduru |
| 2. Periodicity | : | Monthly |
| 3. Printer's Name | : | SAMALA LAKSHMANA BABU |
| 4. Whether Citizen of India | : | Yes |
| 5. Address | : | D.No.8-386, Angalakuduru Post, Tenali Mandal - 522 211 Guntur Dist., A.P. |
| 6. Publishers Name | : | SAMALA LAKSHMANA BABU |
| Address | : | As above |
| 7. Editor's Name | : | SAMALA RAMESH BABU |
| Address | : | As above |
| 8. Names & Addresses of individuals who own the Magazine | : | SAMALA LAKSHMANA BABU As above |

I, Samala Lakshmana Babu, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

sd/- S. Lakshmana Babu
Publisher

Tenali
1-03-2017

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారికి బహిరంగ లేఖ

# ప్రాథమిక విద్యను మాతృభాషలోనే రాష్ట్రమంతటా తప్పనిసరి చెయ్యాలి

అయ్యా!

నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో సమున్నత స్థాయికి చేర్చేందుకు తాము అవిరళ కృషి చేస్తున్నారు. అందులో భాగంగా తెలుగు భాషాసంస్కృతులకు మహోన్నత వైభవాన్ని చేకూర్చేందుకు సంకల్పించి, అందుకోసం స్వతంత్ర ప్రతిపత్తి గల వ్యవస్థను ఏర్పాటుచేస్తామని, ఆ వ్యవస్థ రూపకల్పనకై శాసనసభ ఉపసభాపతి, సాంస్కృతికశాఖ మంత్రి, ప్రభుత్వ సలహాదారు, అధికారులతో ఒక కమిటీని నియమిస్తున్నట్లు, ఆగస్టు 29న తెలుగుభాషాదినోత్సవ సభలో తాము ప్రకటించారు. నెలరోజుల్లో ఆ కమిటీ నివేదికను తెప్పించుకొని తెలుగు ప్రాధికార సంస్థను ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు.ఆ కమిటీవారు ఇటీవలనే తమకు నివేదిక ఇచ్చినట్లు తెలుస్తున్నది.

అయితే ఆ నివేదిక వచ్చేలోపుగానే తమ ప్రభుత్వం విద్యారంగంలో తెలుగు మీడియంకు స్వస్తి పలికి, ఇంగ్లీషు మీడియంను వెంటనే ప్రాథమిక స్థాయినుండే ప్రవేశపెడుతూ జి.ఒ.నెం.14/ 2.1.2017ను పురపాలక మంత్రిత్వశాఖ నుండి జారీచేసింది. ఆ వెంటనే మెమో నెం.7176/డి1/2016: తేదీ.5.01.2017 ద్వారా ఈమార్చినుండి మొదలుగానున్న విద్యాసంవత్సరం నుండి దానిని అమలుచేస్తున్నట్లు ప్రకటించింది. దానికనుగుణంగా శరవేగంతో పనులు ప్రారంభించింది. ఈచర్య తొలుత మీరు ప్రకటించిన లక్ష్యాలకు, హామీలకు విరుద్ధంగా ఉన్నది. కమిటీ రిపోర్టు రాకుండానే, తెలుగును కూకటివేళ్ళతో పెకలించే ఈ చర్యతమ ఆశయాలను ఖండిస్తున్నట్లుగా ఉంది.

ఇక్కడ తమకు ముఖ్యంగా మనవి చెయ్యవలసినదేమిటంటే- ప్రాథమిక స్థాయిలో మాతృభాషామాధ్యమం అనివార్యమైన అవసరమని భారత రాజ్యాంగం(అధికరణం 350 ఎ) చెప్పింది. కొఠారి కమీషన్ చెప్పింది. ఐక్యరాజ్యసమితిలో భాగమైన 'యునెస్కో'నేకాదు అభివృద్ధి చెందిన దేశాల చరిత్ర, మరియు వర్తమానం అదే చెప్తున్నాయి. 2010లోభారతప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం, విభాగం29(2)లో ఎలిమెంటరీ స్థాయిలో మాతృభాషామాధ్యమాన్ని అమలు చెయ్యాలని నిర్దేశించింది. తాము నియమించిన కమిటీకూడ తమ రిపోర్టులో బహుశా ఇదే సిఫారసు చేసిఉంటుందని మేము దృఢంగా నమ్ముతున్నాము.

విద్యారంగంలో పేద, ధనిక వర్గాల మధ్యగాని, మరోవిధంగా గాని వివక్షణ చూపడం తగనిపని. అందరికీ ఒకేరకమైన విద్య అందుబాటులో ఉండాలి. అందువల్ల ఆర్థికంగా బలహీనులైన వారికి ప్రభుత్వ పాఠశాలలనీ, డబ్బున్నవారికి ప్రయివేటు స్కూళ్ళనే పరిస్థితి ఎంతమాత్రం తగదు. కనుక-మొత్తం రాష్ట్రంలో ప్రయివేటు, ప్రభుత్వ స్కూళ్ళన్నింటికీ వర్తించే విధంగా ఒకే విధానం ఉండాలి. కనుక-ప్రాథమిక విద్యలో కనీసం 5వ తరగతి వరకు అన్ని పాఠశాలల్లో మాతృభాషామాధ్యమాన్ని తప్పనిసరి చెయ్యాలని, 6వ తరగతి నుండి విద్యార్థి ఎంపిక ప్రకారం ఏమాధ్యమంలోనైనా చదువుకోడానికి వీలుగా రెండుమాధ్యమాల్లోనూ 10వ తరగతి వరకూ సమాంతరంగా తరగతులుండాలని మనవి చేస్తున్నాము. ఇదే శాస్త్రీయ విద్యావిధానం అవుతుంది తప్ప, పసిబిడ్డలను పాఠశాలకు పంపడంతోనే తనకు తెలియని భాషలో తెలియని జ్ఞానాన్ని నేర్చుకోవాలనడం అవివేకం, అశాస్త్రీయం. పరాయిభాషలో ప్రాథమిక విద్యనుండీ చదువు చెప్పడం ఎంత అసమంజసమో, అభివృద్ధి చెందిన దేశాలను చూచి మనం గ్రహించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

మనభాషను మనం వినియోగించేకొద్దీ అభివృద్ధి చెందుతుంది. తెలుగును కూడ వృద్ధిచేసుకొంటేనే అన్నిరంగాల్లోనూ దాన్ని ఒక అత్యాధునిక భాషగా పెంపొందించుకోగలం. అదే సమయంలో ఇంగ్లీషును వద్దు అనడం విజ్ఞత కాదు. ఇంగ్లీషేకాదు, మరే ఇతర భాషను నేర్చుకోవాలన్నా మాతృభాషలో పునాది పటిష్టంగా ఉండాలి. విషయ గ్రహణ శక్తిని, విషయ వివరణ శక్తిని మాతృభాషలో పొందుతూ, ప్రక్కన ఒక భాషగా ఇంగ్లీషును 1వ తరగతినుండే అర్హతగల టీచర్లచేత నేర్పాలి. అప్పుడు మెరికల్లాంటి విద్యార్థులు తయారౌతారు. అటు తెలుగు సరిగా రాక, ఇటు ఇంగ్లీషు సరిగా రాని నేటితరాలకు బదులు, మాతృభాష తెలుగులోనూ, ఇటు ఇంగ్లీషులోనూ సమర్థులైన పౌరులు తయారౌతారు. వారు మన దేశంలోనూ, బయటి దేశాల్లోనూ మన తెలుగుజాతి శక్తిని మరింతగా చాటుతారు.

ఇంతటి విప్లవాత్మకమైన చర్యను మీ ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నాం. మేము చేస్తున్న విన్నపంలో ఎటువంటి అశాస్త్రీయత, అసంబద్ధత లేదని మనవిచేస్తూ-తాము ఈ క్రిందికోరికలను మన్నిస్తూ తగు అధికారిక ఉత్తర్వులివ్వాలని కోరుతున్నాం

1. ప్రాథమిక విద్యను మాతృభాషలో/రాష్ట్ర అధికార భాషలో రాష్ట్రమంతటా అన్ని ప్రభుత్వ, ప్రయివేటు స్కూళ్ళలో (మిషనరీ స్కూళ్ళతో సహా) తప్పనిసరి చెయ్యాలి. ఇదే సమయంలో ఇంగ్లీషును ఒక భాషగా పటిష్టంగా బోధించడాన్ని తప్పనిసరి చెయ్యాలి. ఎటువంటి తేడా లేకుండా అందరికీ ఒకేరకమైన విద్యను అందించడానికి ఇది తొలిచర్య అవుతుందని మనవి చేస్తున్నాను.
2. జి.ఒ.నెం.14ను వెంటనే రద్దుచెయ్యాలి.
3. ఉన్నత పాఠశాలలలో మాతృభాషా మాధ్యమాన్ని కూడా కొనసాగించాలి.
4. తెలుగు మంత్రిత్వశాఖ ఏర్పడివున్నందున, తాము ప్రకటించిన విధంగా వెంటనే ప్రాధికారసంస్థను ఏర్పాటుచేస్తూ, అన్నిరంగాల్లో తమ ప్రభుత్వ భాషావిధానాన్ని వెంటనే రూపొందించాలి.

తెలుగుభాషకు, తెలుగుప్రజలకు అన్ని విధాలా మేలు కలిగించాలనే తమ సంకల్పానికి జేజేలు.తమ సంకల్పసాధనకు పైన పేర్కొన్న చర్యలు రాచబాటను ఏర్పరుస్తాయి.

ధన్యవాదాలతో..

**డాక్టర్ సామల రమేష్‌బాబు**
తెలుగుభాషోద్యమ సమాఖ్య అధ్యక్షుడు
మాతృభాషామాధ్యమ వేదిక సారధ్య సంఘ సభ్యుడు
సెల్: 9848016136

**ఆంధ్రజ్యోతి**



ఫిబ్రవరి 10న
విజయవాడలో
పూజ్య దలైలామాకు
**'అమ్మనుడి'**

# తెలుగుజాతి (ట్రస్టు) విన్నపం

'నడుస్తున్న చరిత్ర' ప్రోత్సాహంతో ఆంధ్రప్రదేశ్‌లోనే కాక, పొరుగు రాష్ట్రాల్లోనూ నివసిస్తున్న తెలుగువారి శ్రేయస్సుకు, తెలుగు భాషోద్యమ నిర్మాణానికి కృషి జరిగింది. దక్షిణ భారతదేశమంతటా చిక్కగా అల్లుకొని, మొత్తం దేశంలోనేకాక, అనేక ఇతర దేశాల్లో కూడా భాషా సాంస్కృతిక మూలాలను విస్తరించుకొనివున్న తెలుగుజాతిలో చైతన్యాన్ని పెంపొందించి, వారిలో సంఘీభావాన్ని, భావసమైక్యతను బలపరచవలసిన అక్కరను గుర్తించిన కొందరు కార్యకర్తలు అందుకోసం పనిచేస్తున్నారు. అయితే, అనివార్య కారణాల వల్ల నడుస్తున్న చరిత్ర పత్రికను 2013 నవంబరు నుంచి నిలిపి వేయవలసి వచ్చింది. మళ్ళీ పత్రికను ప్రచురించడంతోపాటు తెలుగు నుడి, చరిత్ర, జాతి ముందడుగుకు అవసరమైన పుస్తకాల ప్రచురణను, ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని తలపెట్టాము. ఇందుకోసం 'తెలుగుజాతి' పేరిట ఒక ట్రస్టును నమోదు చేయించాము. (92/2014). తెలుగు అమ్మనుడిగా కలిగినవారు ఎక్కడ నివసిస్తున్నా, వారి శ్రేయస్సు కోసం ఈ సంస్థ పనిచేస్తుంది.

2015 మార్చి నుంచి **అమ్మనుడి**

దాత ఫొటోను, క్లుప్తంగా పరిచయాన్ని 'అమ్మనుడి'

సొమ్మును చెక్ / డ్రాఫ్టుగా / ఆన్‌లైన్‌లో 'TELUGUJAATHI' పేర పంపాలి. యాక్సిస్ బ్యాంక్, సికిందరాబాదు.
అక్కౌంట్ నెం. 914020020387880 I.F.S.C.Code : UTIB0000068

**డా॥ సామల రమేష్‌బాబు,** 9848016136 ట్రస్టీలు : 9505298565
9393015584 8500548142 9440448244

సంపుటి : 3 సంచిక : 1
**అమ్మనుడి**
మార్చి 2017

సంపాదకీయం

# మాతృభాషామాధ్యమ వేదికను బలపరచండి

తె

సామల రమేష్ బాబు

# ప్రాథమిక విద్య నుండే
# తెలుగు మాధ్యమాన్ని తొలగించేందుకు
# 2015 నుండీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రయత్నాలు

వ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన దగ్గరనుండీ పాఠశాల విద్యారంగంలో తెలుగును ఒక బోధనాభాషగా పూర్తిగా తొలగించేందుకు రాష్ట్రప్రభుత్వం పట్టుదలతో ప్రయత్నిస్తోంది. దీనికి పరాకాష్ఠ 2017 జనవరి 2న పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ జారీ చేసిన జి.ఒ.నెం.14. తెలుగు ప్రజలపైనా, పాఠశాల విద్యపైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాగిస్తున్న దాడి ఇలా సాగింది.

నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 8,428 సక్సెస్ పాఠశాలల్లో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలు రెండూ ఉన్నాయి. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు తెలుగు మాధ్యమాన్ని ఎంచుకునే అవకాశం కూడ ఉంది. ఇప్పటికీ ఈ పాఠశాలలలో రెండువంతుల మంది విద్యార్థులు, ప్రధానంగా మొదటి తరం విద్యార్థులు తెలుగుమాధ్యమాన్నే ఎంచుకొంటున్నారు. 2015 ఆగస్టు 14న విడుదల అయిన జి.ఒ.53, సక్సెస్ పాఠశాలలలో తెలుగుమాధ్యమాన్ని తొలగించాలని నిర్దేశిస్తుంది. నిరసనలు రావడంతో ఆ జి.ఒ.ను ఆనాడు తాత్కాలికంగా నిలుపుదల చేశారు. సదరు జి.ఒ. ను తిరిగి పునరుద్ధరించాలనే ప్రయత్నాలు 2016 - 17 విద్యాసంవత్సరంలో ప్రారంభమయినాయి. ఈ సక్సెస్ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమంలో 4,20,066 మంది విద్యార్థులు, తెలుగు మాధ్యమంలో 9,19,114 మంది విద్యార్థులు చదువుతున్నారు. సదరు జి.ఒ.58 పునరుద్ధరించబడి అమలు జరిగితే, తెలుగుమాధ్యమం విద్యార్థులు తమకు ఇష్టంలేని, ఆ పైన కష్టమైన ఆంగ్లమాధ్యమంలోనైనా చేరాలి లేదా పాఠశాలను విడిచిపెట్టవలసి ఉంటుంది. ఈ జి.ఒ. ఇంతవరకు (ఫిబ్రవరి, 2017) రద్దుకాలేదు.

## ప్రాథమిక విద్యలో తెలుగుమాధ్యమానికి మంగళం!
## మునిసిపల్ పాఠశాలలనుండి ఈ విధ్వంసం మొదలు!!

అ) విద్యాశాఖ ప్రయత్నాలు పైవిధంగా ఉండగా, మున్సిపల్ పరిపాలన మరియు అభివృద్ధిశాఖ 2016 జూన్ 4వ తేదీన మున్సిపల్ పాఠశాలలలో అన్ని స్థాయిలలో ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని ప్రయత్నాలు ప్రారంభించింది. అందుకు ఒక కమిటిని నియమించింది. (జి.ఒ.332, 04-06-2016). ఆ కమిటీలో ప్రధానంగా ప్రభుత్వ అధికారులే ఉండినారు. ఆ కమిటి ఇచ్చిన నివేదికను ఉటంకిస్తూ 2016 అక్టోబర్ 25న 262 నెంబరుగల జి.ఒ. ఇచ్చింది. ఈ జి.ఒ. అన్ని మున్సిపల్ పాఠశాలలకు వర్తిస్తుంది. ఆ జి.ఒ. ప్రస్తుత విద్యాసంవత్సరంలో (2016-17) విద్యార్థుల సంఖ్య ఉపాధ్యాయుల సంఖ్యనుబట్టి, పాఠశాల స్థాయినిబట్టి పూర్తిగాగాని, సమాంతరంగాగాని ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెట్టడానికి అనుమతిస్తూ వచ్చేవిద్యాసంవత్సరం నుండి (2017-18) నిర్బంధంగా అన్ని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలలో - నమోదుతో సంబంధం లేకుండా సమాంతరంగా ఆంగ్లమాధ్యమం ప్రవేశ పెట్టాలని, **ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలలో తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా తొలగించి ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని నిర్దేశించింది.**

ఆ) అనంతరం 2016 నవంబరు 3న ఈ వెసులుబాటులన్నింటిని తొలగిస్తూ జి.ఒ. నెంబరు 280ని తీసుకువచ్చారు. నిజానికి ఈ జి.ఒ. మాతృభాషా మాధ్యమానికి వ్యతిరేకంగా ఉండడమేకాకుండా అసలు చాలాగందరగోళంగా ఉంది. అక్టోబర్ జి.ఒ.లో కూడా కొంత గందరగోళం ఉన్నా కొంతైనా అర్థంచేసుకోవచ్చు. ఈ నవంబర్ జి.ఒ. ఇంకా గందరగోళంగా ఉంది. ప్రస్తుత విద్యాసంవత్సరం నుండే అన్ని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలలో నమోదుతో సంబంధంలేకుండా సమాంతరంగా ఆంగ్లమాధ్యమం ప్రవేశ పెట్టాలి, **ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలలో తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా తొలగించి ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని** ఈ జి.ఒ. లో పేర్కొన్నట్లు అర్థంచేసుకోవచ్చు.

ఇ) **2017 జనవరి 2 న ఇచ్చిన జి. ఓ సంఖ్య 14, అన్ని స్థాయిల పాఠశాలలలో తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా తొలగించి ఆంగ్లమాధ్యమాన్ని తక్షణమే అమలుచేయాలని నిర్దేశిస్తుంది.** వ్యతిరేకతరావడంతో అమలును వచ్చేవిద్యాసంవత్సరానికి 2017-2018 వాయిదా వేసింది. **గమనించవలసిన విషయమేమంటే వచ్చేవిద్యాసంవత్సరం గతంలోవలే వేసంగి శలవుల తరువాత కాకుండా వేసంగి శలవులకు ముందే మార్చి 21 నుండి ప్రారంభం కానుంది.** ప్రధానమైన విషయం ఏమంటే అక్టోబర్లో మరియు నవంబర్లో ఇచ్చిన జి.ఒ. లు ప్రాథమిక స్థాయిలో ఆంగ్లమాధ్యమాన్ని సమాంతరంగా ప్రవేశపెట్టమని నిర్దేశిస్తే 2017 జనవరి2న వచ్చిన జి.ఒ. నెం.14 మునిసిపల్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమానికి పూర్తిగా మంగళం పాడింది.

మునిసిపల్ శాఖతో మొదలైన ఈ భాషావిధ్వంసం త్వరలో రాష్ట్రమంతటా తెలుగుమాధ్యమాన్ని కూకటివేళ్ళతో పెకలించివేసేదాకా సాగుతుందనీ, ఇది కేవలం ఒకటి రెండు మంత్రిత్వ శాఖలే గాక, మొత్తం రాష్ట్రప్రభుత్వం చేపట్టిన విధానంగా అనుకొంటే తప్పు ఎలా అవుతుంది?

# మాతృభాషా మాధ్యమం కోసం సత్యాగ్రహం

## ఫిబ్రవరి 19న విజయవాడలో
## రాష్ట్రస్థాయి సత్యాగ్రహం విజయవంతం






సత్యాగ్రహ ప్రారంభంలో ప్రసంగిస్తున్న మాతృభాషామాధ్యమ వేదిక సారధ్యసంఘ సభ్యులు వితపు మాలసుబ్రహ్మణ్యం, ఎమ్.ఎల్.సి., సామల రమేష్ బాబు, నిరాహారదీక్షలో పాల్గొంటున్న వారితో సారధ్యసంఘ సభ్యులు పరిమి, గారపాటి ఉమామహేశ్వరరావు, రమేష్ పట్నాయిక్ , వి.సింగారావు, ఎమ్.వి.యస్.శర్మ, ఎమ్.ఎల్.సి. తదితరులు.

---

❊ రాష్ట్రమంతటా ప్రాథమిక విద్యను మాతృభాషామాధ్యమంలోనే తప్పనిసరి చెయ్యాలి.

❊ ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలన్నింటిలోనూ ఇదే విధానం ఉండాలి.

❊ వెంటనే జి.ఒ.నెం.14ను ఉపసంహరించాలి.

జి.ఒ.14 కు తమ వ్యతిరేకతను ప్రభుత్వానికి మాతృభాషామాధ్యమ వేదిక తెలియజేసింది. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలలో మాతృభాషామాధ్యమం అవసరమని నమ్మి కృషిచేసేవారు, పరితపించేవారితో ఫిబ్రవరి 19న విజయవాడలో అలంకార్ హోటల్ వద్దగల ధర్నాచౌక్‌లో మాతృభాషా మాధ్యమ వేదిక ఆధ్వర్యంలో జరిగిన (ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు) సత్యాగ్రహ కార్యక్రమం విజయవంతమైంది. దీనిలో సుమారు 200ల పైగా రచయితలు, పత్రికా సంపాదకులు, ప్రచురణకర్తలు, ఉపాధ్యాయులు, కళాకారులు, తెలుగు భాషాభిమానులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు మాతృభాషామాధ్యమ వేదిక సారధ్యసంఘం సభ్యులు వి. బాలసుబ్రహ్మణ్యం,ఎం.ఎల్.సి., విద్యావేత్త పరిమి, తెలుగు భాషోద్యమసమాఖ్య అధ్యక్షుడు రమేష్‌బాబు, విద్యావికాస వేదిక ప్రతినిధి రమేష్ పట్నాయక్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ఆచార్యులు గారపాటి







*పద్మశ్రీ డా॥ఎమ్.ఆర్.రాజు సత్యాగ్రహులను, నిరసనలో పాల్గొంటున్న వారందరినీ ఉద్దేశిస్తూ మాట్లాడుతున్న దృశ్యం.*

ఉమామహేశ్వరరావులతో పాటు నాగార్జున విశ్వవిద్యాలయం ఆచార్యులు ఎన్. అంజయ్య, శాసన మండలి సభ్యులు ఎం.వి.ఎస్. శర్మ, ప్రజాశక్తి బుక్‌హౌస్ సంపాదకురాలు కె.ఉషారాణి, కథా రచయిత సడ్లపల్లి చిదంబరరెడ్డి(హిందూపురం), శ్రీమతి కోకా విమలకుమారి, రెజీనా, డా॥హేమ పరిమి-మరికొందరు డాక్టర్లు, చుండూరు నుండి వచ్చిన రైతు నాయకులు, ఎ.జగన్నాథరావు (సోషల్ సైన్సెస్), ఉయ్యూరు రాఘవరెడ్డి, శీలా లక్ష్మారెడ్డి, చందు నాగేశ్వరరావు, ఏపీటిఎఫ్ నాయకుడు డి.నాగరాజు, భాషోద్యమ కారుడు కోటిపల్లి సుబ్బారావు(రాజమండ్రి), వై.హనుమంతరావు, ప్రభుదాస్, రమా కల్పవల్లి, హజరత్ ఆలీ, చలంచర్ల భాస్కరరెడ్డి( నెల్లూరు), డి.తిరుపతి (ఒంగోలు), ఈదర గోపీచంద్ (నరసరావు పేట), డిటిఎఫ్.భానుమతి, సామల లక్ష్మణబాబు బృందం(తెనాలి) తదితరులు సుమారు వందమంది నిరాహారదీక్షలో పాల్గొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ పరిశోధక విద్యార్థులు, నాగార్జున విశ్వ విద్యాలయం విద్యార్థులు కూడా నిరాహారదీక్షలో పాల్గొన్నారు. సత్యా గ్రహ శిబిరాన్ని సందర్శించి దీక్షకు మద్దతు తెలిపిన వారిలో ప్రముఖ కవి ఖాదర్ మొహియుద్దీన్, పాపినేని శివశంకర్, కొత్తపల్లి రవిబాబు, చీకటి దివాకర్, డా॥దాసరి రామ కృష్ణ ప్రసాద్, శాసనమండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు, ఆచార్య ఎస్.గంగప్ప, న్యాయవాది బి.హనుమారెడ్డి, ఫ్రెండ్స్ షూ కంపెనీ సాంబశివరావు, దివికుమార్ తదితరులు ఉన్నారు. భాషోద్యమ గీత రచయిత గాయక కళాకారులు యలమర్తి రమణయ్య - సూర్యశ్రీ దంపతులు(కర్నూలు) నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు తెలుగు భాషపై పాడిన గేయాలు శిబిరంలో ఉత్తేజం నింపాయి.

శిబిరంలో ప్రసంగించిన వారు ప్రభుత్వం తీసుకొచ్చిన జి.వో.ను పూర్తిగా రద్దుచేయాలని, భాషా విధానాన్ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాయంత్రం 5 గంటలకు దీక్షలో పాల్గొన్న వారు నిమ్మరసం తాగి, దీక్షను విరమించారు.

కార్యక్రమానికి సహకరించిన వారందరికీ ముఖ్యంగా దినపత్రికల వారికి, మీడియా వారికి కె.లక్ష్మయ్య ధన్యవాదాలు తెలిపారు.



*నిరాహారదీక్షలో వేదిక సారధ్యసంఘ సభ్యులు రమేష్ పట్నాయక్, కోటిపల్లి సుబ్బారావు, వై.హనుమంతరావు, విద్యార్థి నాయకులు*



*సంతకాలు పెడుతున్న కొందరు యూనివర్శిటీ విద్యార్థులు*



ఉద్యమ గేయాలతో ఉత్తేజాన్ని నింపిన రమణ, రాజేష్ తదితర ప్రజానాట్యమండలి బృందం



ఉద్యమాన్ని గురించి, ఉద్యమ లక్ష్యాలు గురించి మీడియాకు వివరిస్తున్న వేదిక సారధ్యసంఘ సభ్యులు పరిమి

నిరాహారదీక్షలో పాల్గొన్నవారంతా తమని గురించి పరిచయం చేసుకుని మాతృభాషలో ప్రాథమిక విద్య కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరాన్ని గురించి వక్కాణించారు. అనేక సూచనలు చేశారు. తమ తమ ప్రాంతాల్లో విస్తృతంగా కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు. లక్ష్యాలను సాధించేదాకా ఉద్యమాన్ని కొనసాగించాల్సిందేనని, ప్రభుత్వం వెనుక వున్న స్వార్థశక్తుల వ్యవహారాలను తిప్పికొట్టడానికి ఉద్యమాలే శరణ్యమని అన్నారు. చివరగా వేదిక సారధ్య సంఘ సభ్యులు, విద్యావేత్త, వికాసవిద్యావనం నిర్వాహకులు కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. భాషగా నేర్చుకోవడం, మీడియంగా ఇంగ్లీషును వుంచడం మధ్య స్పష్టత వుండాలన్నారు. పిల్లల భవిష్యత్తుతో ఆటలాడుకోవద్దని, ఆంగ్లమాధ్యమ వాదులకు సున్నితంగా హితవు చెప్పారు. ఆంగ్లాన్ని రుద్దడం వల్ల పిల్లలను తద్వారా భవిష్యత్ సమాజాన్ని ఎప్పటికీ కోలుకోలేకుండా చేస్తున్నామని, ఈ పరిస్థితి మార్చాలని ఈ ఉద్యమాన్ని తలపెట్టామని అన్నారు. ప్రభుత్వ స్కూళ్ళ నిర్వహణ తీరు, కార్పొరేట్ స్కూళ్ళ అర్థం కాని విద్య పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నాయన్నారు. కార్యకర్తలు హేతుబద్ధంగా మాట్లాడి ప్రజల్లో ఉద్యమ ఆశయాల్ని ప్రచారం చేయాలని కోరారు.

కార్యక్రమం చివరలో డా॥సామల రమేష్‌బాబు మాతృభాషామాధ్యమ వేదిక తరపున 4 తీర్మానాలను ప్రవేశపెట్టి శిబిరంలో పాల్గొన్నవారందరి ఆమోదం తీసుకున్నారు. అవి :

1. అన్ని మునిసిపల్ పాఠశాలల్లో తెలుగుమాధ్యమాన్ని తొలగించి, పూర్తిగా వాటిని ఇంగ్లీషు మాధ్యమం లోకి మార్చుతూ జనవరి 2న ఇచ్చిన జి.ఒ. నెం.14ను తక్షణమే పూర్తిగా రద్దుచేయాలి.

2. ప్రాథమిక స్థాయిలో తప్పనిసరిగా విద్యార్థుల మాతృభాషా మాధ్యమంలోనే విద్యను గరపాలి. ఇది రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు యాజమాన్యాలకింద నడుస్తున్న అన్ని పాఠశాలలకు వర్తించే విధానంగా ప్రభుత్వం ఒక చట్టాన్ని తేవాలి.

3. ఉన్నత పాఠశాలలలో మాతృభాషా మాధ్యమాన్ని కూడా కొనసాగించాలి.

4. మొత్తం విద్యారంగంలో ప్రభుత్వ భాషావిధానాన్ని స్పష్టంగా ప్రకటించాలి. ◆




జి.ఒ.లకు సంబంధించి న్యాయశాస్త్రపరమైన అంశాలను వివరిస్తున్న న్యాయవాది హనుమారెడ్డి.

మాతృభాషా మాధ్యమం చర్చ

# తెలుగు మాధ్యమం- కొన్ని ప్రశ్నలూ సమాధానాలూ

,
హైదరాబాదు విశ్వవిద్యాలయం

**1.** భాష పట్ల ప్రభుత్వాల నిర్ణయాలలో శాస్త్రీయత ఎంత?

**2.** భాష గురించి ఎందుకు ఇంత ఆక్రోశం ?

**3.** "ఇంటర్మీడియేట్ విద్య వరకూ మాతృభాషా మాధ్యమమే ఉండాలనీ అదీ ప్రభుత్వ బడులూ, ప్రైవేటు బడులూ కార్పోరేట్ బడులూ అనే తేడాలేకుండా అందరికీ తెలుగు మాధ్యమంలోనే విద్యను అందించాలని చట్టం ఎందుకు చేయకూడదు?"

**4.** వెనుకబడినవారే సర్కారు బడులకు పిల్లలను పంపుతున్నారు కాబట్టి వారిమీద మనం తెలుగు మాధ్యమం రుద్దితే దాన్ని అగ్రకులాల కుట్రగా చూస్తారు, చూస్తున్నారు.

**5.** ఈనాడు ప్రపంచ సమాచార సాంకేతికతకు (ITకి) ఇంటర్నెట్

ఎంత ముఖ్యమో ఆధునిక జీవన గతికి ఇంగ్లీష్ అంతే ముఖ్యమని ప్రజలు భావిస్తున్నందున మనం వారిని అనుకరించక తప్పదు.

**6.** కోటి చదువులు కూటికోసమే అనే మాట ఎప్పుడూ ఉన్నదే. కూడు పెట్టలేని విద్య ఎందుకూ కొరగాదు గదా?

వస్తూత్పత్తికి దోహదం చేసే విజ్ఞానమే జ్ఞానం అనే దశకు చేరుకొంది

**27.** మాతృభాషా మాధ్యమం కోసం అలజడులూ, ఆందోళనలూ, దీక్షలూ, ధరణాలూ, సమ్మెలూ, న్యాయపోరాటాలూ జరుపుతున్నాం ఏమన్నా ఉపయోగం ఉందా?

తెలుగుమాధ్యమంలో చదివినవారికి ఉద్యోగ భద్రత ఉండాలి. తెలుగు రాష్ట్రాలలో ఉద్యోగాలకు తెలుగు భాషామాధ్యమం తప్పనిసరి చేయాలి. అందుకు చట్టాలు చేయాల్సిందే.

ఒకే భాషలో

ప్రపంచ విజ్ఞానం అంతా ఉండడం నియంత్రణకూ, నియంతృత్వానికి దారితీస్తుంది.

◆

ఫిబ్రవరి సంచికలో తప్పొప్పులు:

# ఫిబ్రవరి 19న మాతృభాషామాధ్యమ వేదిక సత్యాగ్రహంలో పాల్గొన్న హైదరాబాదు విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థుల అభిప్రాయాలు:






మా

వి



ద్వారా అన్ని బడుగువర్గాలకు మేలు కలిగేలా ఉంటుందని ఆశిస్తున్నాను.

**మాతృభాషలోనే జరగాలి. విద్యను ఎవరూ కొనగూడదు, భారతీయులందరూ సమానులయినప్పుడు విద్యను కూడా సమానంగా అందించాలి. మాతృ భాష వల్ల కలిగే విజ్ఞానం పరాయిభాష వలన సాధ్యం కాదు**

నాన్ని మారుస్తాయని ఆశిస్తున్నాను. ఈ ఉద్యమం విద్యార్థుల తల్లిదండ్రులకు చేరేవరకు, వారికి కనువిప్పు కలిగేవరకు ఆగకూడదు. ఈ ఉద్యమాన్ని ఇంకా ముందుకు తీసుకుపోవడానికి నా శాయశక్తులా కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నాను.



ఫి

**తొ**లినాళ్ళలో ప్రాథమిక విద్య మాతృభాషలో ఉండాలో ఆంగ్లంలో ఉండాలో అనే సందిగ్ధత ఉండేది. ఆంగ్లభాష మాధ్యమంలోనే విద్యాబోధన ఉండాలి అనే అపోహలో ఉండేవాడిని. కాని మా గురువులు 'బోధనా మాధ్యమం- మాతృభాష' అనే అంశంపై చర్చాగోష్ఠి పెట్టినారో, మాతృ భాషలోనే ఎందుకు బోధన జరగాలో, దాని ఆవశ్యకత గూర్చి మాకు తెలియజేసినప్పటి నుండి ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరగాలని నేను గట్టిగా నమ్మసాగాను. ఆంగ్లభాష మీద ఉన్నది మోజు మాత్రమే, మాతృభాషలో చదువుకోవడానికి ఎక్కువ సమయం పట్టదు, మాట్లాడే భాష కాబట్టి. ఆ మాటలలో నేర్పడానికీ, నేర్చుకోవడానికీ ఎక్కువ సమయం పట్టదు. ఇంటి భాష, బడి భాష ఒకటే అయితే చాలా సులభంగా విద్యార్థులు ఆకళింపు చేసుకొంటారు. అదే పరాయి భాషలో అయితే చాలా సమయం



కేటాయించాల్సి ఉంటుంది. ఇంటిలో ఒక భాష, బడిలో ఇంకొక భాష ఉంటే విద్యార్థులలో గందరగోళం ఏర్పడుతుంది. మాతృభాషలో ప్రావీణ్యం ఉంటే పరాయి భాషలు ఏవైనా సులభంగా నేర్చుకోవచ్చు. **ఆంగ్లంలో జరిగే చదువులు జ్ఞానసముపార్జన కంటే బట్టీపట్టి తిరిగి పరీక్షలలో రాయడానికి మాత్రమే పనికొస్తుంది.** ఆంగ్లబోధనా ప్రేమికుల యొక్క ముఖ్య వాదన ఆంగ్ల మాధ్యమంలో చదివితే ఉద్యోగవకాశాలు ఎక్కువగా ఉంటాయని అంటారు కాని అది అసత్యం. ఉద్యోగానికి కావలసిన నైపుణ్యం, విషయ పరిజ్ఞానం, భావవ్యక్తీ కరణ ముఖ్యం. ఎప్పుడైతే అవి ఉంటాయో ఉద్యోగవకాశాలు వాటంతట అవే వస్తాయి. ప్రస్తుత పరిశోధనలు కూడా ఈ విషయాన్ని నొక్కి వక్కాణిస్తున్నాయి. మా పరిశోధనా కేంద్రంలో జరిగిన పరిశోధనలు కూడా మాతృభాష మాధ్యమంలో చదివిన బాలబాలికలే ఆంగ్ల మాధ్యమంలో చదివిన బాల బాలికలకంటే మెరుగైన నైపుణ్యం, విషయ పరిజ్ఞానం భావవ్యక్తీకరణలో ముందున్నారని తెలిపాయి. ఇప్పటి వరకు ఉద్యోగాలు చేస్తున్నవారు అందరిలో ఎక్కువ శాతం మాతృభాషలో చదివినవారే. వారివారి రంగా లలో నిష్ణాతులుగా వర్ధిల్లుతున్నారు. ఇప్పటికైనా మా కళ్ళుతెరిపించి మమ్ములను కూడా ఈ మహోద్య మంలో భాగస్తులను చేస్తూ మమ్ములను మేల్కొలిపినందుకు భాషోద్యమ నాయకులకు కృతజ్ఞులం. విజయవాడలో జరిగిన సత్యాగ్రహ సభ మమ్మల్ని ఎంతగానో ప్రభావితం చేసింది. ఎన్నో విషయాలను తెలుసుకొన్నాము. మేము తెలుసుకొన్న ఈ సత్యాన్ని ప్రజలకు మరీ ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థుల తల్లి దండ్రులకు తెలియజేయవలసిన బాధ్యత మన అందరి పై ఉంది. దీనికిగాను ఒక ప్రణాళికను యేర్పరచుకొని దాని ప్రకారం ముందుకు వెళ్ళవలసిన బాధ్యత యువకులుగా మాపై ఉంది.

**-టి. సంపత్‌బాబు,** పరిశోధక విద్యార్థి,
హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం

***'శిశువుకు తల్లిపాలు ఎలాంటిదో విద్యార్థికి మాతృభాషలో బోధనా అలాంటిది'*** - రవీంద్రనాథ్ ఠాగూర్.

మాతృభాష మధురమైనది కానీ ప్రభుత్వ పాలసీలతో మాతృ భాష వద్దు పరాయిభాష ముద్దు అనే దుస్థితి ఇపుడు మనకు కన బడుతుంది. ఇలాంటి దుస్థితి రావడానికి కారణం ప్రభుత్వ వ్యవ స్థలో పెట్టుబడిదారుల ప్రభావం కనబడటమే. డబ్బే ప్రాణంగా భావించే కొంతమంది నాయకులు ప్రభుత్వంలో భాగమై, వారి వ్యాపారాలకు అనుగుణంగా పాలసీలను, చట్టాలను చేసి అమ్మ భాషకు గొడ్డలివేటు వేయడం జరిగింది. ప్రభుత్వ బడులలో కూడా మాతృభాష స్థానంలో పరాయి భాష ఆక్రమించింది. కొంతమంది విద్యార్థులకు జీవితం, ఆంగ్లభాష బోధనా నైపుణ్యాలు సరిగా లేనందువలన భాషపై పట్టు సాధించలేక



కుడితిలో పడిన ఎలుక సామెతగా మారింది. మరికొంతమంది ఆంగ్లం మత్తులో మునిగి పోయారు. ఆ మత్తు మాతృభాష మనుగడకే ప్రమాదం అనే స్థితి ఈనాటి యువతరం గుర్తెరగాలి. మాతృభాష అమృతనం, అమ్మ మమకారం లాంటిదని, **మాతృభాషలో చది విన విద్యార్థులు నేటి డిగ్రీ కళాశాలలలో, విశ్వవిద్యాలయాలలో అనేకంగా ఉన్నారు. వారిని చైతన్యపరుస్తూ మాతృభాషలో చదివే వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో, పోటీపరీక్షల్లో తప్పనిసరిగా పది నుండి పదిహేను శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడే యువత ఆంగ్లం మత్తు వదిలి అమ్మభాషలోకి చేరుకుంటారు.** మాతృభాష పరిరక్షణ భాగంలో యువతది ఎంత బాధ్యత ఉందో, తల్లిదండ్రు లకు కూడా అదేస్థాయిలో ఉన్నది. భాషాపరిరక్షణలో విద్యార్థుల తల్లిదండ్రులలో తల్లి యొక్క పాత్ర చాలా ప్రాముఖ్యతను కలిగి ఉంది. అదే స్థాయిలో ప్రభుత్వం పరిపాలన తెలుగులోనే ఉండే విధంగా చేసినపుడు మాత్రమే తెలుగుభాషను కాపాడుకోగలం. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయంలోని మేధావులవర్గం, విద్యార్థులకు మాతృభాషపై మమకారం పెంచకలిగినపుడు మాత్రమే అమ్మభాష మనకు అందుబాటులో ఉండగలుగుతుంది.

ఆంగ్లమాధ్యమం విద్యార్థుల కంటే తెలుగుమాధ్యమ విద్యా ర్థులు ఆంగ్లంలో కూడా ఆంగ్లమాధ్యమం విద్యార్థులకు దీటుగా నైపుణ్యం కలిగివున్నారనే గణాంకాలను మేధావులు ప్రభుత్వానికి నివేదించినపుడే ప్రభుత్వం మాతృభాష ప్రాముఖ్యతను గుర్తిస్తుంది.

**-తోటపల్లి ఆంజనేయులు,** పరిశోధక విద్యార్థి,
హైదరాబాద్ విశ్వవిద్యాలయం



**ఆ**దివారం 19న విజయవాడలో జరిగిన సత్యాగ్రహంలో నేను పాలుపంచుకోవడం ఒక మంచి అవకాశంగా భావిస్తున్నాను. మాతృభాషలో బోధన జరగాలన్న నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో అనేకమంది తెలుగు ఉపా ధ్యాయులు, ఆచార్యులు, చర్చించిన విషయాలు మరెన్నో వేదికలపై చర్చించాలి. తెలుగు ప్రజల్లో మాతృభాషలో విద్యాబోధనపై అవగాహన కల్గించాలని నా ఉద్దేశ్యం. **మాతృభాషలో విద్యబోధన జరగకపోవడంవల్ల కలిగే నష్టాలను ప్రజలకి తెలియచేయడం చాలా అవసరం.** ఈ సత్యాగ్రహ ముఖ్యోద్దేశ్యం చర్చించడమేకాక అమలుపర్చడంలో ప్రభుత్వం మరియు ప్రజల సహకారం అవసరమని నా అభిప్రాయం.

జరిగిన కార్యక్రమం గురించి చెప్పాలంటే నిరసన దీక్షలో పాల్గొన్నవాళ్ళు వందల సంఖ్యలోనే ఉన్నారు. ఈ ఉద్యమాన్ని ఇంకా ముందుకు తీసుకువెళ్లాలంటే వేలల్లో లక్షల్లో జనాన్ని సమీకరించేందుకు వాళ్ళలో అవగాహన కలిగించాల్సిన బాధ్యత మనమీద ఉందని అనిపించింది. ఇలాంటి సత్యాగ్రహలూ అవగాహనా సదస్సులు మరికొన్ని జరపాలి.

**-సంగీత పెరుగు.** ఎం.ఎ.భాషాశాస్త్రం విద్యార్థిని, హైదరాబాదు విశ్వవిద్యాలయం



నా

ఆలోచించుకొంటాను. దీన్ని అమ్మభాష అంటావో నాన్నభాష అంటావో నాకయితే నా కలల

**కేంద్రప్రభుత్వాలు**

**సంస్కృతానికి, హిందీ పరిరక్షణ కోసం నిధులు కేటాయిస్తాయి, మరి నా భాషాపరిరక్షణ పరిస్థితి ఏమిటి? ఏ ప్రభుత్వాలు ముందుకు రావాలి? కేంద్రమా! రాష్ట్రమా! ఏడు కోట్లమంది ఉన్న మేము ఈ రోజు, నా భావాలను స్పష్టంగా తప్పులు లేకుండా వ్యక్తపరచే భాషకి ప్రమాదం ఉందని తెలిసినప్పుడు నేను ఏం చెయ్యాలి, ఎవరికి చెప్పుకోవాలి?**

**-డా.నాగేశ్వరరావు చెల్లి,**



మా

గ్రహం జరగటం మన ఈ సమాజానికి ఎంతో ఉపయోగకరమైన పోరాటం. మాతృభాషని దూరంచేస్తే శిశువుని తల్లి నుండి దూరం చేసినట్లుగా పరిగణించవచ్చు. ఎందుకంటే మాతృభాష మాట్లాడటంలో ఉండే స్వేచ్ఛ ఇంకే భాషలో కూడా కలగదు. **మన భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగేది మన మాతృభాషలోనే.**

**-లతశ్రీ,**



భా

యాలతో అవినాభావ సంబంధం కలిగి ఉంటుంది. విద్యార్థులకు దేనినైనా నేర్పించాలి అంటే అది అమ్మ భాషలోనే జరగాలి. అలాకాకుండా మన సమాజ సంస్కృతి సాంప్రదాయాలతో ఎలాంటి సంబంధం లేని ఆంగ్లాన్ని ప్రాథమికోన్నత, ఉన్నత

**మేధావుల,**

**భాషావేత్తల ఆలోచనలు పరిగణనలోకి తీసుకో కుండా ఇచ్చిన జి.ఒ.అవివేకం.**ఇటువంటి దుశ్చర్యను తెలుగు దండుగా కదిలి, అందరం ముక్తకంతంతో ఆంగ్లమాధ్యమాన్ని ఖండిస్తూ, గ్రామ గ్రామాన తెలుగు వేదికలను ఏర్పాటు చేస్తూ, భాషా విలువలను వెలుగెత్తి చాటుతూ, హేతుబద్ధమైన, సృజనాత్మక విద్యార్థి లోకాన్ని తెలుగు భాషద్వారా మానవతావిలువలు ఉన్న సమాజాన్ని నిర్మించాలి.

**- జె.డి.ప్రభాకర్,**

**గజల్**



**మా**తృభాషను తలచి అల్లాడి పోదురు కొందరు
అమ్మభాష యనుచు ఆదమరచి పోదురు కొందరు.

మదిలోని ఆలోచనలెల్లను మాలగ గూర్చి
సభలయందున జడివానగ చల్లుదురు కొందరు

చూపులతో చిత్తు చేసెడి మయసభను సృష్టించి
లేనిది ఉన్నటుల భ్రమింపజేయుదురు కొందరు

భాషావాదుల అక్షర జ్వాల ఎగసిపడుతుంటే
హిమపాతపు మందిరాన మెదలక యుందురు కొందరు

భాషకోసమై వెర్రి మొర్రి పరుగులేలనో యని
పాలనకి భాషని జత గుచ్చమందురు కొందరు

కల్లబొల్లి వాగ్దానములను కూలదోసి ఓ పృధ్వీ
నిక్కముగ భాషకు బంగరు బతుకీయమందురు కొందరు!

**-ఎస్.ఆర్.పృధ్వి**



# మాతృభాషా మాధ్యమ ఉద్యమాన్ని సమర్థిస్తూ నిరాహారదీక్షలో పాల్గొన్న

# పద్మశ్రీ డాక్టర్ ఎం.ఆర్.రాజు

ప్రతిష్ఠాత్మక లాస్ అలమోస్ నేషనల్ లాబొరేటరీ, అమెరికా ఫెలో, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎం. ఆర్ రాజుగారు పరులకు సహాయం చేయడంతోపాటు, ప్రజా ప్రయోజనాలు ఉన్న పనులే చేయాలని చిన్నతనంలోనే తన తండ్రి నుంచి వచ్చిన ప్రేరణే ఒక శక్తిగా, అదే చెరగని స్ఫూర్తిగా 2005 లో మహాత్మా గాంధీ మెమోరియల్ మెడికల్ ట్రస్ట్ ను పెద్దఅమీరం, భీమవరం లో స్థాపించి ఇప్పటిదాకా 1300 పైగా కేన్సర్ రోగులకు ఉచిత రేడియేషన్ చికిత్సలు, గ్రామీణ భాషలో కేన్సర్ గురించిన అవగాహనా సదస్సులను ఎన్నింటినో నడిపారు.

పద్మశ్రీ డాక్టర్ ఎం.ఆర్ రాజు గారు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎమ్.ఎస్.సీ. (ఫిజిక్స్), తరువాత ఆచార్య జ్ఞానానంద స్వామి మార్గదర్శకత్వంలో డి.ఎస్.సీ. (న్యూక్లియర్ ఫిజిక్స్) చేశారు. ఆపైన కొన్నేండ్లు మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ లోనూ, ఎమ్.ఐ.టీ., హార్వర్డ్ లో బయోఫిజిక్స్ లో పోస్ట్ డాక్టోరల్ ఫెలో గానూ ఉన్నారు. రెండు దశాబ్దాలపాటు పేరొందిన న్యూక్లీయభౌతిక శాస్త్ర ప్రయోగాలు చేస్తూ, బర్కిలీ లోనీ లాస్ అలమోస్ నేషనల్ లాబొరేటరీలో జీవభౌతిక శాస్త్రవేత్తగా పనిచేశారు. లాస్ అలమోస్ జాతీయ ప్రయోగశాల పేరు వింటేనే జనానికి వెన్నులో వణుకూ, మదిలో బెరుకూ కలిగించేదీ రెండవ ప్రపంచ యుద్ధానికి ముగింపు పలికినదీ కనీవినీ ఎరుగని జననష్టాన్ని కలిగించినదీ అయిన ఆటంబాంబును ఆవిష్కరించిన చోటు అది. అట్లాంటి ప్రయోగశాలలో రెండు దశాబ్దాలపాటు న్యూక్లీయ పరిశోధనలో పనిచేసి వందలాది పరిశోధనా వ్యాసాలను ప్రచురించారు.

అయితే నేడు జరుగుతున్న శాస్త్ర అభివృద్ధికి, గ్రామీణుల జీవితాలకూ పొంతనలేని అంతరాలను చూసి, కలత జెంది 1994లో అమెరికా నుండి భారతదేశానికి తిరిగివచ్చారు. అప్పటినుండి గ్రామీణుల ఆరోగ్యమూ విద్యాభివృద్ధే ధ్యేయంగా తన వంతు విశేషమైన కృషి చేస్తూ వచ్చారు. తను నేర్చిన అణువిజ్ఞానాన్నీ, సంపాదించిన అణుశక్తినీ కేన్సర్ చికిత్సలో వాడేందుకు వీలుగా వీటికోసం తన శ్రీమతి సుభద్రా దేవితో కలిసి మహాత్మా గాంధీ మెమోరియల్ మెడికల్ ట్రస్ట్ ను స్థాపించి ఒక గ్రామీణ క్యాన్సర్ కేంద్రాన్ని అప్పటి భారత రాష్ట్రపతి ప్రొ. అబ్దుల్ కలాం గారి చేతులమీదుగా ప్రారంభించి నడిపారు. దీనితోపాటుగా 'సైన్స్- సామాజిక సేవ', 'గ్రామీణ ప్రాంతాల్లో రేడియేషన్ చికిత్స', రేడియేషన్ ఫిజిక్స్, న్యూక్లియర్ రేణువులూ, రేడియో-బయాలజీ మొదలైన రంగాలలో వందకుపైగా పరిశోధనా పత్రాలు ఇంగ్లీషూ తెలుగులోనూ వెలువరించారు. భారతదేశం లో క్యాన్సర్ పై గ్రామీణులకు సరైన అవగాహనను పెంపొందించేందుకు 'క్యాన్సర్ చికిత్స'పై తెలుగూ ఇంగ్లీషు భాషలలో పుస్తకాలు కూడా రాశారు. అప్పటినుండీ, కోట్లాది గ్రామీణుల విద్య, వైద్య అవసరాలు తీర్చడం మాతృభాషల ద్వారామాత్రమే సాధ్యమని నిరూపించేందుకు కృషి చేశారు. ఈమధ్యనే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒకటవ తరగతినుండే ఇంగ్లీషు మాధ్యమాన్ని ప్రవేశపెట్టేందుకు వీలుగా వెలువరించిన జీ.ఓ. 14తో కలతజెంది, మాతృభాషామాధ్యమ వేదిక తరపున నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఇప్పుడు వారి వయసు 86 ఏళ్లు. ప్రజలు ఎన్నుకొన్న ప్రజా ప్రభుత్వాలు ప్రజల భాషలలో జరపవలసిన విద్య, వైద్య, పాలనను పక్కదారి పట్టించిన ఇంగ్లీషు జాడ్యాన్ని వదిలించేందుకు వారు చేస్తున్న కృషి మనకందరికీ స్ఫూర్తిదాయకం. ◆

## మీరు 'అమ్మనుడి' చందాదారులేనా?

'అమ్మనుడి' పత్రికకు చందాదారులు పంపే చందా సొమ్మే ఆధారం. కనుక-

1. తాము చందాదారులైతే మీకు పంపే పత్రికపై చందా ఏ నెల వరకు ఉన్నదీ పేర్కొని వుంటుంది. దయచేసి దానిని గమనించి, సకాలంలో మీ చందా సొమ్మును పంపించి పత్రికను ఎల్లప్పుడూ అందుకోండి.

2. తాము చందాదారులు కాకపోయినా, తమకు గౌరవప్రతిగా (కాంప్లిమెంటరీగా) ఉచితంగా అందుతూ వుండవచ్చు. అటువంటి మిత్రులకు పత్రిక నచ్చితే, దయచేసి చందాను పంపించి తోడ్పడగలరు. పత్రిక నచ్చకపోయినా, మీకు ఆసక్తి లేకపోయినా 'పత్రికను పంపవద్దు' అని దయచేసి ఒక కార్డుపైగాని, ఎస్.ఎం.ఎస్/మెయిల్ గాని పంపించి సహకరించగోరుతున్నాము.

3. పత్రికకు చందాను చెల్లించేవారు తమ ఇష్టాన్ని బట్టి శాశ్వత చందా (రు.5000/లు) గాని, 5 సం॥ల చందా (రు.1000/లు) గాని, 3 సం॥ల చందా (రు.700/లు) గాని పంపి పత్రికకు ఆర్థికంగా తోడ్పడగలరు. వీలుగాకపోతే సం॥చందా రు.240/లు పంపించి ఏటా పునరుద్ధరించుకొనవచ్చు.

-**ప్రచురణకర్త**, అమ్మనుడి

మాతృభాషా మాధ్యమం చర్చ

# మాతృభాష తర్వాతే పరాయి భాషలు

-రంగనాయకమ్మ

**తె**లుగు పిల్లలకి చదువు నేర్పేది తెలుగులోనా, ఇంగ్లీషులోనా – అనే చర్చకి ఏమైనా అర్థం వుందా? అసలు, చదువు నేర్పడం అంటే ఏమిటి? – మాట్లాడే భాషకే చదవడమూ, రాయడమూ, నేర్పడం! మాట్లాడే భాషలో చదువు ప్రారంభం కాకపోతే, అసలు 'చదవడం' అంటే తెలిసేది ఏ విధంగా? మాట్లాడని, తెలియని భాషలో పలికించడం మొదలు పెట్టడమా 'చదువు' అంటే?

ఒక భాషలో మాట్లాడే పిల్లలకి, ఆ మాట్లాడే మాటలకే 'రాత' చూపించడం తోనే చదువు నేర్పడం మొదలవ్వాలి. తెలుగు పిల్లల ఉదాహరణ తోనే చెప్పుకుందాం. వాళ్ళు తెలుగు మాటలు చక చకా మాట్లాడగలరు. పలకలు పట్టుకుని కూర్చున్నారు. అప్పటికే వాళ్ళు తెలుగు అక్షరాల్ని చూసి వున్నారు. వాటి శబ్దాల్ని విని వున్నారు.

ఒక పలక మీద, "పలక" అని రాసి చూపించి, ఆ అక్షరాలు "అక్షరమాల"లో ఎక్కడెక్కడున్నాయో చూపించి, "ఇదేమిటో చదవండి" అంటే, వాళ్ళు కంగారు పడుతూ, "పలక" అని చదివేసి, అది చదవగలిగినందుకు చాలా ఆశ్చర్యపోతారు.

'పలక' అని మీరే రాయండి" అంటే, రాసేస్తారు. అది వాళ్ళకి తెలిసిన మాట! తెలిసిన శబ్దాలు! అది తొందరగా అలవాటై, ఆ మాటని చదివినందుకూ, రాసినందుకూ, వాళ్ళకి గతంలో ఎన్నడూ లేని స్పందన కలుగుతుంది.

అదే మాటని ఇంగ్లీషులో చదివించాలంటే, 'ఎస్-ఎల్-ఎ-టి-యి' అనే అక్షరాలు మొదట చదివించి, "స్లేట్" అని చెప్పాలి. ఆ శబ్దాలన్నీ ఎన్నడూ విననివి. ఎన్నడూ మాట్లాడనివి. ఆ అక్షరాలే నేర్పి, ఆ శబ్దాలే చదివిస్తే, అది చిన్న మాటే కాబట్టి, దాన్నీ చదువుతారూ, రాస్తారూ కూడా! అయినా, 'పలక' అని చదివినప్పుడూ, రాసినప్పుడూ, ఆ మనస్సుల్లో కలిగిన స్పందన, 'స్లేట్' అని చదివినా, రాసినా, కలగదు. 'కుక్క – పిల్లి' అనే మాటల్ని చదివినప్పుడూ, రాసినప్పుడూ, తెలుగు పిల్లలకి కలిగే చలనం, 'డాగ్ – కేట్' అని చదివినప్పుడూ, రాసినప్పుడూ, వుండదు.

కాకపోతే, ఇంటా బైటా ఇంగ్లీషు చదువుమీద వున్న మోజు అంత చిన్న పిల్లల్ని కూడా ఆవహిస్తుంది. పిల్లాడు రెండు ఇంగ్లీషు ముక్కలు చప్పున చదివితే, తల్లి వెంటనే ముద్దులు కురిపించి, చాక్లెట్ ఇస్తుంది. "వీడికి ఇంగ్లీషు భలే వచ్చేస్తోంది" అని చెప్పుకుంటారు. వాడు ఆ మాటలు సరిగా చదవలేకపోతే, చిరచిర లాడతారు. పెద్దవాళ్ళ పొగడ్తల వల్లా, చిర చిరల వల్లా, పిల్లవాడికి ఆ ఇంగ్లీషు గురించి, "ఇదేదో గొప్పది గావును, నేను నేర్చుకోలేక పోతున్నాను" అని బాధ గానీ; దాన్ని చప్పున చదవగలిగితే, "నేను, గొప్పదాన్ని చదువుతున్నాను" అనే గర్వం గానీ, ఆ సందర్భాల్ని బట్టి కలుగుతాయి.

అక్షరాలతో ఏర్పడే మాటల్ని చదవగలిగినప్పుడూ, రాయగలిగినప్పుడూ, ఆనందం రావాలి; బాధో, గర్వమో కాదు.

కాస్త ఇంగ్లీషు ముక్కలు మాట్లాడగలిగే ఇద్దరు పిల్లలు, ఎంత చిన్న పిల్లలైనా, ఇద్దరూ తెలుగువాళ్ళే అయినా, ఇంగ్లీషులోనే చెప్పుకుంటారు. అలాంటి పిల్లలు, బస్సులు ఎక్కితే, అక్కడ డ్రైవర్లకీ – కండక్టర్లకీ ఇంగ్లీషు రాదని గ్రహించి, తమ ఇంగ్లీషు మాటలతో తెగ వాగుతూ వుంటారు. తెలుగు చదవగలిగే పిల్లలు కొంత అణకువగా వుంటే, ఇంగ్లీషు మాటల పిల్లలు బడాయితనాలు ప్రదర్శిస్తూ వుంటారు. ఈ రకం ప్రవర్తనకి కారణం, ఇంగ్లీషుని 'గొప్ప విలువ'గా పిల్లలు కూడా నమ్మడం!

అసలు, 'విద్య' అంటే, ఒక పాఠంలో వున్న విషయం అర్థమై, ఆ కొత్త విషయం తెలిసినందుకు ఆనందం కలగడం! చిన్న పిల్లలకి, చదువు మొదలైన కాలంలో, మాట్లాడే భాషలో కలిగే స్పందన ఏ పరాయి భాషలోనూ రాదు. ఇంగ్లీషు పుస్తకాల్లో అయితే, ఒకటో తరగతి వాచకంలో కూడా "పండు, పిట్ట చేత కొరక బడింది. గడ్డి, ఆవు చేత మేయబడుతోంది" అంటూ, దాదాపు అన్ని వాక్యాలూ 'బడు' వాక్యాలే! 'డాగూ-కేటూ' వంటి మాటలు కొన్నాళ్ళకైనా అర్థం అవుతాయి గానీ, ఇక తర్వాత వచ్చే పాఠాలన్నీ పిల్లలకి ముళ్ళ కంచెలే!




**పిల్లల కైనా, పెద్దల కైనా, చదువు కావాలంటే వాళ్ళు మాట్లాడే భాషలోనే అది ప్రారంభం కావాలి.** అలా కనీసం, 2 సంవత్సరాలు జరిగితే, మాట్లాడే మాటలు చదువు రూపంతో పుస్తకాల్లో ఎలా వుంటాయో, తెలిసి పోతాయి. మాట్లాడే మాటల్లోనే ఎన్ని వ్యాకరణాంశాలు వున్నాయో తెలుస్తాయి. ఇక, 3వ క్లాసు నించీ పరాయి భాషని

మొదలు పెడితే, అది 'ఇంగ్లీషైనా, మరోటైనా' అది భారం అవదు.

అసలు, మాతృభాషలో చదువు నేర్పడానికి ఎక్కువ సమయం పట్టదు. మాట్లాడే భాషే కాబట్టి, ఆ మాటలతో నేర్పడానికీ, నేర్చుకోడానికీ, అతి తక్కువ కాలం సరిపోతుంది. అప్పుడు, పరాయిభాష కోసం ఎక్కువ సమయం దొరుకుతుంది.

"మూడూ, రెండూ, కలిస్తే ఐదు" అని చదివితే, పిల్లలకి వెంటనే అర్థమై పోతుంది. కానీ, "త్రీ + టూ మేక్ ఫైవ్" అంటే, అది పది సార్లు చదివినదే అయినా, అది ప్రతిసారీ కంగారు పెడుతుంది. ఆ లెక్క చెయ్యగలిగినా, పిల్లల మనసులకు అది దూరం! మనసు వేరూ, విద్య వేరూ అవుతూ వుంటే, అది పిల్లలకు పైకి చెప్పలేని బాధ!

మొదట మాతృభాషలోనే చదువుని పరిచయం కానిచ్చి, తర్వాతే, రెండో భాష! ఆ తర్వాత మూడో భాష! ఈ ఇంగ్లీషు మీడియమ్ లేకపోతే, పిల్లలు అభివృద్ధి చెందరా? ఇప్పుడు జడ్జీల వంటి వుద్యోగాలు చేసే పెద్ద వయసుల వాళ్ళందరూ మాతృభాషల్లో చదివిన వాళ్ళు కాదా? వాళ్ళకి ఇతర భాషలు రాలేదా?

ఇప్పుడు ప్రభుత్వం బళ్ళల్లో, ఇంగ్లీషు మీడియమ్ పెట్టేస్తే, ఆ విద్యార్థు లందరికీ ఉద్యోగాలు వచ్చేస్తాయా? పెట్టుబడిదారీ విధానపు సహజ లక్షణమే 'నిరుద్యోగం' - అని, ఇంగ్లీషు మీడియమ్ మేధావులకు తెలీదన్నమాట! ఇప్పటి సాఫ్ట్‌వేర్ కార్మికులందరికీ, పని దినం 8 గంటలు కాదు, 10 గంటల దాకా పెరిగింది. పైగా వాళ్ళు ఇళ్ళకొచ్చి కూడా ఆఫీసు పనే చేస్తారు. టెక్నాలజీలు అనవసరంగా పెరుగుతున్నాయనీ, ఇంకో ఐదారేళ్ళల్లో సగం ఉద్యోగాలు ఎగిరిపోయి తీరతాయనీ, ఆ కార్మికులే చెపుతున్నారు. ఈ సమాచారం మంచి వాళ్ళకి సంతోషం కలిగించాలి. కోట్ల కోట్ల జనాలకి ఉద్యోగాలు పోతూ వుంటే, అప్పుడైనా ఆ జనం కళ్ళు తెరుస్తారని!

పిల్లలకి మాతృభాషలో చదువు రుచిని చూపించకుండా, వాళ్ళని పరాయి భాషలోకి లాగడం, వాళ్ళ మెదడుకీ, మనసుకీ, విషం పెట్టడంతో సమానం! మాతృభాషనే మాధ్యమంగా వుంచి, ఆ తర్వాత వరసగా ఎన్ని భాషలైనా నేర్పవచ్చు! మాతృభాషలో వ్యాకరణం పరిచయమైతే, పరాయి భాషలు ఆటలలాగా సాగుతాయి. **పాత కాలపు పండితులందరూ పరాయి భాష కన్నా ముందు మాతృభాషతో మొదలైన వాళ్ళే.**

ఇంగ్లీషు మీడియమ్ మోజుల తల్లిదండ్రులు, పిల్లలు ఇంట్లో తెలుగు మాటలు మాట్లాడితే, పళ్ళు రాలగొట్టినంత పని చేస్తారు. "అమ్మా! ఆకలిగా వుంది" అనకూడదు. "మమ్మీ! ఐ యాం హంగ్రీ!" అనాలి. తప్పుగా అయినా సరే, అలాగే అనాలి. పిల్లలకి తెలుగు మాటలన్నీ చచ్చినట్టు అయిపోతాయి. "మా పిల్లలకి తెలుగు రాదు. తెలుగులో చదవలేరు. ఇంగ్లీషు బుక్స్ తప్పితే ఏదీ ముట్టరు" అని తల్లిదండ్రులు ఇతరులకు చెప్పుకోడం పిల్లలు చిన్న ప్పట్నించీ వింటూనే వుంటారు. వాళ్ళకి తెలుగు రాకపోతే రాకపోయింది. ఇంగ్లీషు అయినా, మాతృ భాషలాగ వచ్చేస్తుందా? ఆ భాషని గ్రామరు పద్ధతిలోనే నేర్పరు. "పుస్తకాలు చదువుతూ వుంటే అదే వచ్చేస్తుంది" అంటారు.

చివరికి ఏమవుతుంది? ఆ పిల్లలకి తెలుగుపోయి, ఇంగ్లీషు కూడా రావలసినట్టు రాక, వాళ్ళు రెంటికీ చెడ్డ రేవడులై పోతారు!

ఏ భాష మాట్లాడే పిల్లల కైనా 2, 3 భాషలు రావాలంటే, ప్రారంభం మాత్రం, మాట్లాడే భాషలోనే చదువూ, రాతా! 'లిపి' లేని భాషకైతే, ఏ తేలిక గీతల లిపి అయినా పెట్టుకోవచ్చు. సమస్య, 'లిపి'ది కాదు.

*(ఆంధ్రజ్యోతి దినపత్రిక 7 ఫిబ్రవరి 2017 నుండి)*

◆

కవిత

# స్వాగత గీతి

-గుర్రాల రమణయ్య,
99639 21943



వమ్మా కోకిలమ్మా
నీకోసమే ఈ నిరీక్షణ!
వసంతుడొచ్చే వేళ
పూలకి మేల్కొలుపు పాట నివ్వాలి
తుమ్మెదలకు భ్రమరగీతం నేర్పాలి
ఎంత కుంగిపోయిందో ఎలమావి
ఆ పిందెల్ని పరామర్శిస్తే కదా
ప్రేమ పాయసంలాంటి నీ పాట
ప్రియురాలి మృదుహస్తమై స్పర్శిస్తేనే కదా
అమృతం చిలకరించేది
ప్రకృతి ఉగాది అలంకారం చేసుకునేది
మన్మథరథం ఊరేగి వస్తున్నవేళ
జడలో పూలు ముడిచి
తీవెలన్నీ సిగ్గులు పోతున్నప్పుడు
నీ తేటతెలుగు పాటల కాహళి
స్వాగత గీతాలాలపించాలి
అదిగదిగో రథంలాగుతున్న చిలకమ్మ
వెనుక హరివిల్లులా చెరుకుగడ
ఆ వెనుక పంచబాణాల ప్రోది
వసంతకంత జయంతుల రాకకోసం
దినకరుడి ఎదురుకోలు
తెలుగు వాడవాడలా
షడ్రుచి సమ్మేళంలా జనం
కవి సమ్మేళనాలోకవైపు
సిద్ధాంతుల భవిష్య కవనాలోకవైపు
తెలుగువారి వెలుగుల పండుగ
ఎదఎదలో ఆశల శ్వాసలై పొంగగా
నిరాశల్ని పటాపంచలు చేసే మంత్రం
నీ రాక-
సృష్ట్యాదికి, మనిషి పునాదికి
నీ మేళ కర్త రాగంతో
ఊపిరిలూదే నీ రాకకు స్వాగతం!

మాతృభాషా మాధ్యమం చర్చ

# భాషా..భావం..బతుకు...

94900 98026

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా గత కొన్ని వారాలుగా తెలుగుభాష గురించి మంచి చర్చ జరుగుతున్నది. భిన్నాభిప్రాయాలు సహజం. కానీ ఇది పండిత చర్చకు పరిమితం కాకుండా వాస్తవికతకు దగ్గరగా జరగటమే సంతోషకరమైన విషయం. ఇంగ్లీషు మీడియం మీద తల్లిదండ్రులకు వ్యామోహం పెరిగిందనీ, 'మమ్మీ డాడీ' సంస్కృతి విస్తరిస్తున్నదనీ ఆవేదన వెలిబుచ్చుతున్నారు. ఎవరా తల్లిదండ్రులు? ఇదొక తరం. ఈ తరంలోనే ఈ భావనలెందుకు వ్యాపిస్తున్నాయన్నదే పరిశీలించాల్సిన అంశం. కళ కళకోసం కాదు.. భాష భాష కోసం కాదు... బతుకు తెరువు కోసం. జీవన పోరాటంలో పుట్టింది భాష. బతుకు బాటలోనే వృద్ధిచెందింది భాష. పాలకుల విధానాలతో...వారి ప్రయోజనాలతో... ప్రజల జీవన విధానంతో పెనవేసుకున్నదే భాష. ఉపాధి అవకాశాలతో ముడిబడినది భాష. భాషతోనే ఉపాధి అవకాశాలు పెరుగుతాయా లేక ఉపాధి అవకాశాలు భాషను ప్రభావితం చేస్తాయా? అన్న అంశం కూడా ప్రస్తుతం జరుగుతున్న చర్చలో నలుగుతున్న విషయమే!.. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం కేజీ టూ పీజీ ఉచితవిద్య ఇంగ్లీషు మీడియంలోనే ప్రవేశ పెడతామన్నారు. ఇంగ్లీషు మీడియం లేకపోవటం వల్లనే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పడిపోతున్నాయనీ, విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నదనీ ఉభయ రాష్ట్రాల్లో చర్చ నడుస్తున్నది. మునిసిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దుచేస్తూ ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఉభయ చంద్రుల వైఖరి కూడా ఇప్పుడు చర్చ వాడిగా వేడిగా జరగడానికి మరొక కారణం. ఏమైనా ఈ భావ సంఘర్షణ భౌతిక ఫలితాలకు బాటలు వేయడానికి తోడ్పడుతుందని ఆశిద్దాం.

మాతృభాషలో విద్యాబోధన సక్రమంగా అమలు చేయకపోవటం వల్ల యువతరం నష్టపోతున్నది నిజం. ఇంగ్లీషు భాషలో తగినంత ప్రావీణ్యత లేకపోవటం వల్ల, కొందరు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నది కూడా నిజమే! ఇక్కడ మాతృభాషలో విద్యాబోధననూ, ఇంగ్లీషు నేర్చుకోవడాన్నీ ఒకదానికొకటి పోటీ పెట్టి చూడవల్సిన అవసరమున్నదా? విదేశాలకు వెళ్ళేవారు.. లేదా ఇక్కడే ఐటీ తరహా ఉద్యోగాలు చేసే రెండు మూడు శాతం మంది కోసం అందరి మీద ఇంగ్లీషు రుద్దటంలో ఔచిత్యం ఏమిటన్న ప్రశ్న కొందరు మిత్రులు లేవనెత్తారు. విషయ పరిజ్ఞానం ఉండీ, నైపుణ్యం ఉండికూడా ఇంగ్లీషు భాషలో తగినంత ప్రవేశం లేకపోవటం వల్ల ఉపాధి అవకాశాలు కోల్పోయిన ఉదాహరణలు కూడా మరికొందరు ప్రస్తావించారు. రెండూ నిజమే!

కానీ ఈ తర్కం నుండే మరోవాస్తవం కూడా వెలుగు చూస్తున్నది కదా! మాతృభాషలో విద్య గరపుతూనే అవసరమైన వారికి ఇతర భాషలూ అందుబాటులో ఉంచవచ్చు. అందరికీ మరో భాష నేర్పవచ్చుకూడా. ఇది ప్రభుత్వాల విధానాలకు సంబంధించిన సమస్య.

గత రెండున్నర దశాబ్దాలుగా మాతృభాషలో విద్యాబోధనకు ఆదరణ తగ్గిపోతున్నది. ఇందుకు కారణం తల్లిదండ్రులలో విదేశీ వ్యామోహం, ఇంగ్లీషు పట్ల మోజు పెరగడమా లేక పారిశ్రామిక, వాణిజ్యవేత్తల మార్కెట్ వ్యామోహం ఫలితమా అన్నది పరిశీలించాలి. సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత కాదనీ, ప్రజల జీవితాలను మార్కెట్టు నియంత్రించాలన్న ధోరణి వ్యాపించింది కదా! ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కనుమరుగవుతూ వచ్చాయి. టీచర్ పోస్టులు ఏండ్ల తరబడి ఖాళీగా పడిఉండటంతో పాఠాలు బోధించటం సమస్యగా మారింది కదా! మరోవైపు విద్యా వ్యాపారానికి ప్రభుత్వాల నుంచి ప్రోత్సాహం లభించింది. అదిప్పుడు విద్యా సంస్థల అధిపతులే ప్రభుత్వాలను నియంత్రించగల స్థాయికి చేరింది. ప్రయివేటు విద్యా సంస్థలు ఇంగ్లీషు మీడియంలోనే విద్యాబోధన సాగిస్తున్నారు. ఇంగ్లీష్ భాషతోనే ఉపాధి అవకాశాలు దొరుకుతాయని పాలకులే ప్రచారం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం కాలంలోనే ఈ ప్రచారం ప్రారంభ మైంది. స్వావలంబన పునాదిగా ఉంటే... అందుకనుగుణంగా పరి శోధనా...నూతన ఆవిష్కరణలూ జరుగుతాయి. మన ఉత్పత్తి రంగాన్ని అభివృద్ధి చేసుకుంటే ఉపాధి అవకాశాలు మన దగ్గరే పెరుగుతాయి. పొట్టచేత పట్టుకుని దేశ దేశాలు తిరిగి చాకిరీ చేయనవసరం లేదు. మన మేధస్సునూ, నైపుణ్యాన్నీ పణంగా పెట్టనవసరం లేదు. ప్రజల అవసరాల కనుగుణంగానే ఉత్పత్తి, వాణిజ్యం జరిగితే అందుకను గుణంగానే భాష కూడా అభివృద్ధి చెందుతుంది. కానీ ఇప్పుడు ఉత్పత్తీ వాణిజ్య అవసరాలను బట్టి భాషను రుద్దుతున్నారు.

ఒకప్పుడు బ్రిటిష్ ఇంగ్లీష్ రుద్దారు. ఇప్పుడు అమెరికన్ ఇంగ్లీష్ రుద్దుతున్నారు. ఇక్కడ ఉత్పత్తి అయిన సరుకులు ఇక్కడే అమ్ముడుపోతాయన్న భరోసా ఏర్పడితే... ఇక్కడే ఉత్పత్తిరంగం విస్తరిస్తుంది. ఇక్కడి భాషతో ఇక్కడే బతకవచ్చన్న భరోసా ఏర్పడుతుంది. మాతృభాష బువ్వ పెడుతుందన్న విశ్వాసం నింపుతుంది. మనిషి మాతృభాషలో ఆలోచిస్తాడు. ప్రేమ భావం కురిపిస్తాడు. కోపమొస్తే దూషిస్తాడు. ప్రశ్నించడంలో, పరిశోధనలో సృజనాత్మకత ప్రదర్శిస్తాడు. అరువు తెచ్చుకున్న భాషలో ఉన్న అదనపు శ్రమ ఇక్కడ ఉండదు. ఇది శాస్త్ర సాంకేతికాభివృద్ధికి కూడా తోడ్పడుతుంది. ఇదంతా పాలకులు దేశం గురించీ, ఇక్కడి ప్రజల గురించీ ఆలోచించినప్పుడు మాత్రమే సాధ్యం. లాభాపేక్ష, వ్యాపార సామ్రాజ్య విస్తరణ తప్ప జనం గురించిన యావ లేనప్పుడు సాధ్యం కాదు కదా! సంపద పోగేసుకోవటమా లేక సామా జిక ప్రయోజనమా అన్నదే నేటి సమస్య.

ప్రపంచ వాణిజ్యంలో జనాభా మన పెట్టుబడి. ఇదొక పెద్ద మార్కెట్. ఇక్కడ సరుకులు అమ్ముకుని లాభాలు సంపాదించాలనుకున్న వారు ఇక్కడి భాషనేర్చుకుని రమ్మంటే

రాకుండా పోతారా? ఇక్కడి ప్రజల ప్రయోజనాల మీద పాలకుల దృష్టి ఉంటే ఇది సాధ్యమే కదా! కానీ ఇందుకు భిన్నంగా ఎందుకు జరుగుతున్నది! అవసరం ఎన్ని భాషలనైనా నేర్పుతుంది. ఇక్కడ వ్యాపారం అవసరమనుకున్న విదేశీయులకైనా...విదేశాల్లో ఉపాధి చూసుకోవాలనుకున్న భారతీ యులకైనా...అంతే. కన్యాకుమారిలో సముద్రపు ఇసుకలో సేకరించిన నత్తగుల్లలు అమ్ముకునే పిల్లలు ఎన్నిరకాల భాషలు మాట్లాడగలుగు తారో మనం చూస్తున్నదే కదా! మన పాలకులు ఇందుకు భిన్నంగా ఎందుకాలోచిస్తున్నట్టు? **కొద్దిమంది పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులూ, విదేశీ పారిశ్రామిక వేత్తల పంచన జేరి ప్రయోజనం పొందేందుకు ప్రజల ప్రయోజనాలను పణంగా పెడుతున్న పర్యవసాన మిది.** రంగులోనూ, రూపంలోనూ భారతీయులుగా ఉన్నప్పటికీ ఆలో చనల్లో బ్రిటిష్ వారిగా వ్యవహరించాలని నాటి ఆంగ్లేయులు భావిం చిన విషయం తెల్సిందే. ఈ విషయం మెకాలే బహిరంగంగానే చెప్పాడు. అందుకనుగుణంగానే ఆనాటి విద్యావిధానం రూపుదిద్దు కున్నది. ఇప్పుడు బ్రిటిష్ ఆలోచనల నుండి అమెరికా ఆలోచనలకు మారింది.

వాణిజ్యరంగాలలో ఆధిపత్యం చెలాయించాలంటే ప్రజల మనసులను గెలవాలి. ప్రజలమీద సాంస్కృతిక ఆధిపత్యం సాధిం చాలి. ఇండియన్లు అమెరికన్లుగా ఆలోచించే ధోరణి వ్యాపించాలి. అందుకు భాష కీలకమైన సాధనం. అందుకే ఇంగ్లీష్‌ను ప్రమోట్ చేస్తున్నారు. మన పాలకులు తలాడిస్తున్నారు. భాషాపరమైన బాని సత్వానికి బాటలు వేసిన క్రమం ఇది. ఇక్కడ ఐటీ వంటి ఉద్యోగాలు చేసేవారు లేదా విదేశాలలో ఉపాధి వెతుక్కునే వారు భారత జనా భాతో పోల్చితే సముద్రంలో నీటిబిందువే కావచ్చు. కానీ విదేశీ వాణిజ్యం విస్తరించాలంటే, వినిమయదారీ సంస్కృతి ఆవహించా లంటే ఆంగ్లభాష ఆవహించటం కూడా ఒక ప్రాతిపదిక. **పరభాషలోనే బతుకు తెరువున్నదనీ, మన ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు సక్రమంగా లేకుండా పాలకులే చేసిన తర్వాత తల్లిదండ్రులకు మిగిలిన మార్గమేమిటీ? అందుకే తల్లిదండ్రులలో ఇంగ్లీషు మీడియం మోజుగా భావించటం కంటే పారిశ్రామికవేత్తల మార్కెట్ మోజు ఫలితమనటమే సరైంది కదా! అందువల్ల ప్రజల భాషకూ, ఉపాధికీ, పాలకుల విధానాలకూ అవినాభావ సంబంధం ఉన్నది. ప్రజల భాష కోసం, ఉపాధి బాట కోసం, ప్రజానుకూల విధానాల కోసం పోరాడ వల్సిన సమయమిది. మాతృభాషలో విద్యాబోధన ఒక్కటే విడదీసి ఎంత చర్చించినా ఫలితముండదు.**

## వాడుక భాష

బతుకుతెరువు నుండి భాషను విడగొట్టి పరిశీలిస్తే చీకట్లో వెతుకులాటగానే ఉంటుంది. ఉత్పత్తి, వాణిజ్య సంబంధాలు కొద్ది ప్రాంతానికే పరిమితమైనప్పుడు ఆయా ప్రాంతాలకే పరిమితమైన మాండలికాలూ యాసలూ ఎదగటం సహజం. మానవ సంబంధాలు విస్తృతమవటం, ఉత్పత్తి, వాణిజ్య వినిమయ సంబంధాలు విస్తరించ టంతో భాష మరింత పరిపుష్టమవుతుంది. కొత్తమాటలు పుట్టు కొస్తాయి. ఇతర భాషల పదాలు కలుస్తాయి. ఇతర భాషల్లో మన భాషల పదాలు కలుస్తాయి. పరభాషా పదాలు కొన్ని మార్పులకు లోనై మన భాషలో ఇమిడిపోయి రాణిస్తాయి. కొన్ని పదాలు కనుమరు గవుతాయి. ఇది సహజం. కొన్ని గ్రామీణ మాండలికాలు, యాసల వాడకమూ తగ్గుతుంది లేదా మార్పు చెందుతుంది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానంతరం కూడా కొన్ని స్థానిక యాసలను మీడియా స్వీకరించ లేకపోవడం మనం చూస్తూనే ఉన్నాం. కారణం పాఠకులూ, వీక్షకులూ ఆదరించక పోవటమే కదా! అంతేకాదు. ప్రజల వాడుకలోనున్న యాసలకు పునరుజ్జీవనం కూడా లభించింది కొంతమేరకు. అరువు తెచ్చుకుని మాట్లాడటం అవసరం లేదనీ, ప్రజల వాడుకభాషే ఉపయో గించటం మంచిదన్న భావనకు బలం చేకూరింది. ఇది పరాయి భాషలకే కాదు.. తెలుగుభాషలో యాసలకూ వర్తిస్తుంది. ఇక్కడ కూడా పెట్టుబడి పుట్టుక, విస్తరణకూ...కొన్ని యాసల వ్యాప్తికీ ఉన్న సంబంధం తెలిసిందే కదా! ఆధునిక పెట్టుబడి ఏ ప్రాంతంలో పుట్టిందో అక్కడి యాసలే ఆ పెట్టుబడి ప్రవేశించిన సినిమా, సాహిత్యం, మీడియా రంగాల ద్వారా తెలుగు ప్రజలందరినీ ప్రభావితం చేశాయి.

పూర్వకాలంలో జనం ఇక్కడ తెలుగులోనే మాట్లాడారు కదా! తెలుగు మాటలు ఉండబట్టే కదా తెలుగుభాష విస్తరించింది. ఇప్పుడు ఆధునిక పదాలకు తెలుగు మాటలెందుకు లేవన్నది మరో ప్రశ్న. పరిశోధనలకూ, నూతన ఆవిష్కరణలకూ భాషకూ ఉన్న సంబంధం ఇక్కడ కూడా కనిపిస్తుంది. కొత్త సాంకేతిక అంశాలను, పరికరాలను ఆవిష్కరించినవారు, వాటి వివరణకు వారికి అందుబాటులో ఉన్న భాషకు దగ్గరగా ఉండే పదాలే ప్రయోగిస్తారు. అవే అన్ని భాషల్లోకీ పాకాయి కదా! కంప్యూటర్, సెల్, పెన్, రెయిల్, బస్, పెన్సిల్ వంటి మాటలెన్నో మనం పరిశీలించవచ్చు.

**ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో వాణిజ్యం అనూహ్యంగా విస్తరించింది. మానవ సంబంధాలూ విస్తరించాయి. అంతర్జాతీయ, అంతర్రాష్ట్ర కుటుంబ బాంధవ్యాలు కూడా బలపడుతున్నాయి. ఆ మేరకు భాషాపరమైన సంబంధాలూ పెరిగి పరస్పరం కలిసిపోవటం కూడా సహజమే. ఇక్కడే మాతృభాష గురించి మరో విషయం చెప్పుకోవాలి. మాతృభాష అనే భావన ఒక శాస్త్రీయమైనది. దీనిని ఛాందసంగా మార్చగూడదు. తెలుగులోకి అనువాదం పేరుతో!**

నామవాచకాలకూ, సాంకేతిక పదాలకు కూడా తెలుగులో కొత్త పదాలు సృష్టించే ప్రయత్నం అంత అనివార్యమేమీ కాదు. ప్రజల వాడుకలోకి వచ్చే సులువైన పదాలు దొరికితే అభ్యంతరమూ అవసరం లేదు. కంప్యూటర్, ఇంటర్నెట్, సెల్ వంటి మాటలకు తెలుగు పేరుతో కొత్త మాటలు సృష్టించనవసరం లేదు. రైల్వేసిగ్నల్‌ను ధూమశకట గమనాగమన సూచిక అనీ, కప్ప శరీరంలోని అవ యవాలను జంభికలూ, ప్రలంబ గండికలూ అనీ రాయనవసరం లేదు. ఇలాంటి తెలుగు అకాడమీ ప్రయోగాలు ఫలించలేదు. వాడుకలో ఉన్న మాటలను రాతలో మార్చనవసరం లేదు. చేసినట్టు, పోయినట్టు, రాసినట్టు అంటాం. కాగితం మీద మాత్రం అట్లు, ఇట్లు అని రాస్తున్నాం. మాట్లాడుతున్నట్టే రాయొచ్చు కదా!

అందుకే ఈ చర్చ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంతో ఆగిపోకూడదు. కొనసాగాలి. జనం ఆలోచనలకు పదును పెట్టేందుకూ, కదిలించేందుకూ తోడ్పడాలి.

ఈ వ్యాసం 'మన తెలంగాణ' నుండి

రచయిత 'మన తెలంగాణ' పత్రిక సంపాదకులు.

–ధన్యవాదాలతో...

ఎల్లనాడుల అమ్మనుడుల పండుగ...

# తెలుగువారి కర్తవ్యం

-డా॥సామల రమేష్ బాబు,
9848016136

హాకవి కాళిదాసు కావ్యరచనకు ముందుగా- "వాగర్థా వివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ" అంటూ ప్రార్థన చేస్తాడు. వాక్కు, దాని అర్థమూ కలిసి ఉన్నట్లే విడదీయలేనంతగా కలిసివున్న పార్వతీ పరమేశ్వరులను తాను ప్రార్థిస్తున్నానని దాని భావార్థం. భాష, సంస్కృతి కూడా అలాంటివే. భాషకు, సంస్కృతికి ఉన్న పరస్పరానుబంధం అటువంటిది. ఇప్పుడు తెలుగు భాషాసంస్కృతులను రక్షించడానికే తాము కృషి చేస్తున్నామని నిరంతరం ప్రకటించే మన మంత్రులు, అధికారులూ ఇప్పుడు తెలిసో తెలియకో చేస్తున్నదంతా భాషా సంస్కృతులను విడదీయడానికీ, చివరకు రెండింటి విధ్వంసానికీ దారితీస్తుంది.

కూచిపూడి నృత్యప్రదర్శనల సందర్భంగానో, మరొక సాంస్కృతిక ఉత్సవ సందర్భంలోనో మన రాజకీయ నేతలు తాము తెలుగు భాషోద్ధరణ కోసమే ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామంటారు. ప్రతి సందర్భంలో చూడండి. దేవతల, దేవుళ్ల ఊరేగింపులోనైనా, పుష్కరాల సందర్భమైనా, యజ్ఞయాగాదుల సందర్భమైనా- అది ఎటువంటి కళల, మతాల, సామాజిక ఆచారాల సందర్భమైనా ఇదే విధమైన ప్రసంగాలు చేస్తారు. ఇటువంటి కార్యక్రమాలకు, తెలుగు భాషోద్ధరణకు సంబంధమేమిటో బోధపడదు.

ఇది ఇలా ఉండగా, కవులు, రచయితలు తెలుగులో ఇంకా ఉన్నారు. మరికొన్ని ఏళ్లపాటు ఉంటారు...కాని వారి రచనల్ని చదివే వారు తరిగిపోతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం చేపట్టిన విద్యావిధానంతో త్వరలోనే... అతి త్వరలోనే తెలుగునేల మీద చదువరులకే కాదు, రచయితలకు కూడా కఱవు ప్రబలిపోతుంది. ఈ సంగతి స్పష్టంగా గోచరమవుతున్నా పుస్తకాల ఆవిష్కరణల కోసం సభలకు విచ్చేసే మన నేతలు గొప్పగొప్ప ఉపన్యాసాలిస్తుంటారు. తెలుగు తియ్యదనాన్ని గురించి, మన ప్రాచీన, ప్రస్తుత కవుల గురించీ ప్రస్తుతిస్తారు. బాధంతా ఏమిటంటే ఆ తియ్యటి తేనెను గ్రోలేవారు నానాటికీ తరిగిపోతున్నారు.

తెలుగు భాషోద్యమ సమాఖ్య వంటి సంస్థల పుణ్యమా అని, ఇతర రాష్ట్రాల్లో తెలుగువారు- తెలుగు రాష్ట్రాల్లోని తెలుగువారి సంఖ్యకు సమానంగా ఉన్నారని గత పద్నాలుగు ఏళ్లుగా బాగా ప్రచారమై పోయింది. తెలుగువాణి వంటి సంస్థలు- తమిళనాడులో బయట తమిళమే మాట్లాడుతున్నా ఇంట్లోనూ బంధువులతోనూ తెలుగే మాట్లాడుకుంటూ బ్రతుకుతున్న తెలుగు కుటుంబాల్లోంచి ముందుకు వచ్చిన కొద్దివేలమందికి తెలుగు అక్షరాలను నేర్పడంతో వారిలోంచి వచన కవులూ, కథారచయితలూ పుట్టుకొచ్చి కథా సంపుటాల్నే తెలుగులో తెస్తున్నారు. వాటికి చదువరులు ఎక్కువగా తెలుగు రాష్ట్రా ల్లోంచే రావాలి. ఆ రచయితల గురించి గొప్పగా మాట్లాడి, సభలు పెట్టి సత్కరించే వారు చేతివేళ్ల మీద లెక్కించదగినంత మందే. వారికి తెలుగు ప్రజల్లోంచి సరైన స్పందన రాదు, వారిని చూసైనా నేర్చుకొందామన్న స్పృహే ఉండదు. మన రాజకీయరంగ ప్రముఖులు కొందరు వీరి కృషిని తమ ప్రచారానికి వాడుకొంటారు! కాని, అదంతా తెలుగు అక్షరాలను వారికి నేర్పడం వల్లే వచ్చిందని వారికి తోచదు. తెలిపినా పట్టించుకోరు. వాళ్లు తలచుకొంటే అక్కడ పనిచేసే సంస్థలకు తగిన సహకారమందించవచ్చు. వారలా చెయ్యరు! ఒక ఏడాది క్రితం తెలుగుదేశం పార్టీ జాతీయపార్టీగా ఆవిర్భవించాలనే ప్రయత్నాన్ని చేసినపుడు తమిళనాడులో, కర్నాటకలో కొన్ని శాసనసభా స్థానాలను గెలుచుకోవాలనే ఆశతో ప్రకటనలు చేసింది గాని, అది తమ స్వార్థ ప్రయోజనాలను దెబ్బతీస్తుందని భయపడి తోక ముడిచింది. బయటి రాష్ట్రాలలోని తెలుగువారిలో తెలుగును కాపాడినంతవరకే వారు మనతో సోదర సంబంధాన్ని పెట్టుకొంటారన్న ఇంగిత జ్ఞానం లేక పోయింది.

వైఎస్ రాజశేఖరరెడ్డి రెండోసారి ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో ఒకసారి నాటి కేంద్రమంత్రి వీరప్ప మొయిలీ హైదరాబాద్‌కు విచ్చేశారు. ఆయన వ్రాసిన 'భాష-సంస్కృతి-సమాజం' అనే కన్నడ పుస్తకాన్ని ద్రావిడ విశ్వవిద్యాలయం వాళ్లు తెలుగు చేసి ముద్రించారు. అనువాదంలో, ముద్రణలో ఉన్న అజ్ఞాన సంపద గురించీ, ముద్రా రాక్షసాల గురించీ పట్టించుకోకుండా ఉంటే ఆ రచనలోని అంశాలు అందరూ చదివి తెలుసుకోదగ్గవే. ముఖ్యంగా మన రాజకీయ నేతలు చదివి తెలుసుకోవలసినవి. వీరప్ప మొయిలీ పర్యటన సందర్భంగా ఒక సభను పెట్టి ముఖ్యమంత్రి వైఎస్ ఆ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అప్పుడు వీరప్ప మొయిలీ చేసిన-ఎప్పటికీ మరచిపోరాని ప్రసంగంలో- **ఆంధ్రప్రదేశ్ పాలకులకు భాషా సాంస్కృతిక స్పృహ లేదని ఎటువంటి మొఖమాటం లేకుండా అన్నారు. దాన్ని వింటూ యథాలాపంగా చిరునవ్వుతోనే సరిపెట్టారు మన ముఖ్యమంత్రి. మొయిలీ అన్నదాంట్లో తప్పేం ఉంది లెండి!**

తెలుగువాళ్ల దురదృష్టం అదే. మా తెలుగువాళ్లమంతా ఒక రాష్ట్రంలోనే ఉండాలంటూ, చుట్టుపక్కల ఇతర భాషీయులతో కలిసి వున్న కోట్లాదిమంది తెలుగు సోదరులను విడిచి, హడావిడిగా రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్న మన స్వార్థ రాజకీయనేతలు- నాటికీ నేటికీ తెలుగుభాషను పట్టించుకొంటున్నారా? చెప్పండి. అసలు ఆ కారణం చేతనే- ఆ స్వార్థ రాజకీయాల వల్లనే- తెలుగుభాషను అలక్ష్యం చేసి, రాజకీయ స్వార్థమే సర్వస్వంగా 60 ఏళ్ల పాలన చేయడం వల్లనే- రెండు రాష్ట్రాలుగా చీలిపోవడానికి దారి ఏర్పడింది.

ఇప్పుడైనా అటు తెలంగాణలో, ఇటు ఆంధ్రలో తమ భాషను కాపాడుకొనే చర్యలు తీసుకొంటున్నారా అంటే- దానికి పూర్తి భిన్నంగానే సమాధానం వస్తుంది. ఆ నేతల్ని కదిలించినా, లేకపోయినా

తమ భాషాసంస్కృతులను కాపాడుతున్నామంటారు. తెలంగాణ నేత కెసిఆర్ తెలంగాణ సంస్కృతి అంటుంటే, చంద్రబాబు ఆంధ్రా సంస్కృతి అనో ఆమరావతి సంస్కృతి అనో అంటుంటారు. కాని ఇద్దరూ తమ తమ రాష్ట్రాల్లో విద్యారంగంలో తెలుగు బోధనను కూకటి వ్రేళ్లతో తవ్వేస్తున్నారు.

వారి దృష్టిలో– అందరూ తెలుగులోనే మాట్లాడుతున్నారు కనుక తెలుగుకు ఏమీ కాదు! ఈ రెండు ప్రాంతాల్లో కళలు, హిందూ మతాచారాలు, పీఠాలు, పుష్కరాలు ఉన్నంత వరకూ తెలుగు సంస్కృతికి ఏమీ ఢోకా ఉండదు! అందుకే ఇద్దరు ముఖ్యమంత్రులూ వాటికే ప్రాధాన్యత ఇస్తారు. తమ ప్రాంతాల గొప్పదనాన్ని తెలుపడానికి వేరే గుర్తింపు ఏమీ లేదు గనుక తెలంగాణ అనో, ఆంధ్రా అనో అని తీరాల్సిందే. కాని, ఇవే పరిస్థితులు కొనసాగితే తెలంగాణ తెలుగు గాని, ఆంధ్ర తెలుగు గాని–ఏ తెలుగునూ రాయలేని, చదవలేని తెలుగుజాతి నిర్మాణం అవుతుంది.

యునెస్కో వారు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ప్రతి ఏటా ఫిబ్రవరి 21నాడు జరపండి అని ప్రతి ఏటా దానికి ముందుగా ఒక సందేశం ఇస్తుంటారు. జీవ వైవిధ్యం ఉండాలంటే భాషావైవిధ్యాన్ని కాపాడుకోవాలని, ప్రపంచంలో ఆరువేలకు పైగా ఉన్న మాతృభాషల్ని కాపాడుకోవాలని పదే పదే ఉద్ఘోషిస్తుంటారు. అది మన నేతల చెవినపడదు. కాదు, పట్టించుకోరు. వీళ్ల దృష్టిలో తెలుగును ఎంతో కొంత మాట్లాడుకోగలితే చాలు. తెలుగు సినిమాలు, టీవీ సీరియళ్లు ప్రేక్షకుల అభిమానాన్ని పొందుతున్నంత కాలం తెలుగుకేమీ కాదు. ఆ తెలుగు ఎన్ని మార్పులకు, క్షోభలకు గురి అయినా ఏమీ కాదు. అయినా వీటిని తెలుగు రాష్ట్రాలనే అంటారు. ఇక్కడ చదువుకొని, తెలుగు అక్షరం ముక్క రాకపోయినా, విదేశాల్లో ఉన్నా స్వదేశంలో ఉన్నా మనవాళ్లు తెలుగువాళ్లే కదా!

ఈ పరిస్థితికి పరిష్కారం ఏమిటో మనం ఆలోచించాలి. పరిష్కారమంతా ఒకే ఒక సూత్రంలో ఉంది. 2010లో కేంద్రం ఆమోదించిన విద్యా హక్కు చట్టంలోనే ఉంది. దాని ప్రకారం **ఎలిమెంటరీ విద్య (అంటే వాళ్ల లెక్క 8వ తరగతి అని)లో బాలబాలికలకు వారి మాతృభాషా మాధ్యమంలోనే చదువును నేర్పాలి.** ఇంగ్లీషును గాని, మరొక భాషను గాని– ఒక భాషగా చదువుకోవడం తప్పు కాదు. దాన్ని కూడా తన స్వంత భాషామాధ్యమంలోనే నేర్పాలి. కొత్తగా బడిలో చేర్చిన పిల్లలకు వారి భాషలో విజ్ఞానాన్ని అందించాలి గాని, తెలియని భాషలో తెలి యని జ్ఞానాన్ని అందించడం అవివేకం, అశాస్త్రీయం. కనుక మన రెండు రాష్ట్రాల్లోనూ, భారతదేశం అంతటా కనీసం 5వ తరగతి–ప్రాథమిక విద్య–వరకైనా మాతృభాషామాధ్యమంలోనే చదువు చెప్పాలి. ఈ సూత్రాన్ని మన భారత రాజ్యాంగం కూడా 350 (ఎ) అధికరణం చెప్తోంది. యునెస్కో చెబుతోంది. ప్రాథమిక విద్యను విద్యార్థి మాతృభాషలోనే నేర్పుతూ ఇతర భాషలను కేవలం భాషలు గానే నేర్పాలి. ఆరవ తరగతి నుంచీ విద్యార్థి కోరిన మాధ్యమంలో స్కూలు విద్యను కొన సాగించాలి. ఇంగ్లీషు మాధ్యమాన్ని విద్యార్థి ఎంచుకొంటే తెలుగును మాత్రం ఒక భాషగా తప్పనిసరిగా కొనసాగించాలి. కాలేజీ చదువు లోనూ, వృత్తివిద్యలు, సాంకేతిక విద్యల్లోనూ తెలుగును ఒక సబ్జెక్టుగా కొనసాగించాలి. ఇదే విద్యారంగంలో తెలుగును రక్షించుకోవడానికి మార్గం. విద్యారంగంలో తెలుగును రక్షించుకోకుండా ఎన్ని ఇతర వృథా ప్రసంగాలు చేసినా వాటిని మనం త్రోసిపుచ్చాలి. **అభివృద్ధి చెందిన దేశాలన్నీ స్వంత భాషలోనే అనంత విజ్ఞానాన్ని నిరంతరం పొందుతూ ఉంటే, మనకు మాత్రం ఈ బానిస బుద్ధి ఎందుకు?** తెలుగు గొప్ప భాషల్లో ఒకటి. అన్ని రంగాల్లో తెలుగును వినియో గిస్తూ– దాన్ని అత్యంత నవీనంగా ఎప్పటికప్పుడు రూపొందించు కోవాలి. ఈ కృషి నిరంతరం సాగాలి. ఇందుకోసం ఉద్యమాలు సాగాలి. కనీసం ప్రాథమిక విద్యలో మాతృభాషా బోధనను కాపాడు కోవడానికి వెంటనే ప్రజలు ఉద్యమించాలి. మన రాజకీయ నేతల భాషాద్రోహాన్ని క్షమించకూడదు. ఉద్యమించడమే, పోరాడడమే మనలను ఒక భాషాజాతిగా రక్షించుకోగల మార్గం.

చివరగా– రెండు నిజాల్ని మళ్లీ చెప్పుకొందాం.

**– తెలుగుకు తెగులు పట్టించిందీ, పట్టిస్తున్నదీ మన పాలకులే.**

**– ఆ తెగులును వదిలించడానికి ప్రజోద్యమాలే శరణ్యం,**

ఇదీ– ఈ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భాన– 'ఎల్లనాడుల అమ్మనుడుల పండుగ నాడు' మన తీర్మానం.

(ఆంధ్రభూమి దినపత్రిక ఫిబ్రవరి 20 నుండి సధన్యవాదాలతో)

కవిత

# అమ్మభాషకు అవసరం సాగునీరు!!



మి తల్లి కలల తొలి బిడ్డ మనిషి
ప్రతి మట్టి చెలకా చెట్టూ
ప్రకృతి రూపాల స్వరాల వైవిధ్యం
ఆ స్వరాలే మనిషి శ్వాసల కదలికలై యాసలై
ప్రత్యేక శబ్దాల అమ్మనుడు లయ్యాయి!!

మట్టికీ మనిషికీ నీరే పేగు బంధం !!
నీరే మానవ జీవన అనుబంధాల మూలం.
నీరు మాయమైతే మనిషి ఉనికే శూన్యం!!

అతడు లేని పల్లె పట్టుల్లో .....
తడి తడిగా పలికి పెదాలపై బతికిస్తున్న
వేల కాలాల భాషా యాసా సంస్కృతీ సంపదలు మాయం.

అందుకే తల్లి భాషలు పచ్చగా బతకాలంటే
మొక్కల పాదులకు నీరు పోసి పెంచినట్లు.
పల్లెలకు అందించాలి సాగునీరు !!

బోధనా మాధ్యమ చర్చ

# మూలాలను మరచిన, అపోహలతో కూడిన
# ఆంగ్లమాధ్యమ సమర్ధన

9849905069

" ంస్కృతం మీడియం తీసేద్దురూ! అనే శీర్షికన 25-01-2017 నాటి ఆంధ్రజ్యోతిలో 'హెచ్చార్కే' ఒక వ్యాసం రాశారు.

రచయిత ఉద్దేశ్యపూర్వకంగానే, ఆంగ్లభాషామాధ్యమాన్ని సమర్ధించే తర్కాన్ని ఎన్నుకొన్నట్లు కనపడుతుంది. లోతైన అధ్యయనం, పరిశీలన, అనుభవాల నుండి కాక, ఉపరితల అవగాహనతో ఏర్పడిన అనుభవంతో మాత్రమే వ్యాసం రాసినట్లు కొట్టొచ్చినట్లు కనపడుతుంది. సాధారణ జనం చేత, వెంటనే "నిజమే కదా" అని సమర్థింపజేసే ఉదాహరణలు, తలక్రిందుల తర్కం ఎన్నుకొన్నట్లూ కూడా కనపడుతుంది. వ్యాసం సాంతం పరస్పర విరుద్ధ భావాలతో సాగుతుంది. అర్ధవంతంగా జీవించడం కోసం కాకుండా, విద్య పరమార్ధం ఉద్యోగమనీ; ఆంగ్ల మాధ్యమ విద్య దానికి కావల్సిన నైపుణ్యశిక్షణ నిచ్చేదనీ, ఫలితంగా ఉద్యోగం తథ్యమనీ, సాధారణజనాని కంటే భిన్నంగా ఆలోచించలేదు హెచ్చార్కే. అపోహల తొలగింపు మరియు సమగ్ర చర్చ అవసరం చాలా వుందని మేము భావించి ఆ వ్యాసంలోని కొన్ని ప్రధాన వైరుధ్యాలను ఇక్కడ ప్రస్తావించదలిచాం.

భాషా మాధ్యమంపై (ఏ విషయంపైనైనా) చర్చ చేసేటప్పుడు, దాని (ఆ విషయం) వల్ల, అంతిమ లబ్దిదారు (విద్యార్థి) ప్రయోజనాలను మాత్రమే దృష్టిలో ఉంచుకొని, నిష్పక్షపాతంగా, పూర్వ నిర్ధారిత ఉద్దేశ్యాలేవీ లేకుండా అన్నికోణాల నుండి, విశ్లేషించి, ఒక నిర్ధారణ కొస్తే, అప్పుడు, వాది-ప్రతివాది దాదాపుగా, కొంచెం అటూ ఇటుగా ఒకే నిర్ణయానికొచ్చే అవకాశముంటుంది.

**వైరుధ్యము ఒకటి:**

తెలుగుతోకలతో కలిసి, సంస్కృతం, తెలుగుతోకల భాషగా అనగా 'తెంస్కృతం'గా రూపాంతరం చెంది, అది ఇప్పుడు, తెలుగు రాష్ట్రాలలో, విద్యామాధ్యమముగా ఉంది. ఆ తెంస్కృత భాషా మాధ్యమమువాళ్ళే ఇప్పటికీ మన తెలుగు వ్రాతగాళ్ళు. మనవాళ్ళు గతంలో సంస్కృతంలో చదువుకునేవాళ్ళు, ఇప్పుడు తెంస్కృతంలో చదువుకుంటున్నారు. కానీ, వాళ్ళెప్పుడూ తల్లిబాషలో చదువుకోలేదు. కాబట్టి తల్లిబాషలో విద్యాబోధన అనే వాదనెందుకు, అచ్చ తెలుగు కాని తెంస్కృతమాధ్యమాన్ని తొలగించి, ఏకంగా ఆంగ్ల భాషా మాధ్యమాన్ని ప్రవేశపెడితే, ఇంట్లో తల్లి భాష, పాఠశాలలో ఆంగ్లభాష నేర్చుకుని పిల్లలు అద్భుత నైపుణ్యాలతో రాణిస్తారు కదా, ఇంకా పోరాడాల్సింది దేనికని రచయిత వాదన. ఏ పిల్లలైనా (మన పిల్లలే కాదు) సంపూర్ణ వ్యక్తిత్వంతో కూడిన మనుషులుగా అభివృద్ధి చెందదానికైనా, విద్యాభ్యసన ప్రాథమిక స్థాయిలో భాషా మాధ్యమంగా తల్లిభాష తప్ప మరే భాష ఉండడానికీ వీల్లేదనే, సార్వత్రిక శాస్త్రీయ అవగాహనను గందరగోళపరిచే పరిస్థితులపై, ఈనాడు, విచిత్రంగా, పోరాటం కూడా అవసరమౌతున్నది. మన పిల్లలే కాదు, అందరు పిల్లలు సమాన గౌరవంతో సమాన అవకాశాలతో కూడిన శిక్షణ పొందాల్సిందే. ఏ శిక్షణివ్వాలి, ఏ స్థాయి నుండివ్వాలనేది విద్యావేత్తలు నిర్ణయిస్తారు. ఆంగ్లమాధ్యమమే శిక్షణ కాజాలదు. ఆంగ్ల మాధ్యమంలో మాత్రమే చదివితే 'శిక్షణ వస్తుందనేది' అపోహ. అంటే తెంస్కృత లేదా తెలుగు లేదా తల్లిభాషా మాధ్యమంలో చదివితే ఆ శిక్షణ దొరకదనీ, ఆంగ్ల మాధ్యమంలో చదివితే ఆ శిక్షణ పుష్కలంగా లభిస్తుందనే రచయిత అభిప్రాయం వాస్తవదూరం.

**వైరుధ్యము రెండు:**

భాషా మాధ్యమ చర్చకు సంబంధం లేకుండా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు యొక్క చారిత్రక ఆవశ్యకతను, దోపిడి-అణిచివేతల విముక్తి ఉద్యమ పోరాటాన్ని దాని పాక్షిక సాఫల్యాన్ని రచయిత, సులువుగా, "బోరు కొట్టి విడిపోవడం"గా వర్ణించి అవమానకర వ్యాఖ్య చేయడానికి ఏ మాత్రం వెనుకాడలేదు. మాధ్యమం తెలుగు ఉండాలనడం, రచయిత పేర్కొన్నట్లు "సెంటిమెంటు కాదు. పిల్లవాడికి ఇంట్లో, పరిసరాలలో పరిచయమవుతున్న భాష మాధ్యమంగా ఉండాలన్నది శాస్త్రీయ అంశం. అది తల్లి భాష కావచ్చు పరిసరాల భాష కావచ్చు, తెంస్కృతమైనా కావచ్చు, అవన్నీ అవిభాజ్య సంబంధమున్నవే కాబట్టి, శుద్ధ ప్రామాణిక భాషనే కావనవసరం లేదు. ఆ భాష శుద్ధ ప్రామాణికమా, అపభ్రంశమా అన్నది అనవసరం. ఆ విషయానికొస్తే, అన్ని భాషల్లో అనేక కారణాల వల్ల అనేక పరభాషపదాలొచ్చి చేరుతూనే ఉన్నాయి. అందుకు ఆంగ్ల భాష మినహాయింపేమీ కాదు. ఆంగ్ల భాషలో సైతం ఆంగ్లం కాని లాటిన్, గ్రీకు, ఫ్రెంచి, స్పానిష్ తదితర అనేక భాషల పదమూలాలే అధికంగా ఉంటాయి. ఆంగ్లం సైతం పరిశుద్ధ భాషేమీ కాదు.

**వైరుధ్యము మూడు:**

రచయిత గానీ, ఆ రీతిన అభిప్రాయపడే వాళ్ళంతా కూడా, ఇవ్వాళ, ఆంగ్ల భాషలో పిల్లలను, చదవించాలనే ఆలోచనలకు మూలాలు ఎప్పుడు పడ్డాయో, ఎలా ఉధృతమయ్యాయో, ఎవరి ప్రయోజనాలు నెరవేర్చు తున్నాయో, గ్రహించలేనివాళ్ళేమి కాదు. కానీ, వారి ఆసక్తుల, అభి రుచుల మేరకు, భాషా దురభిమానులపై కొంత కోపంతో, కావాలనే చేసే చర్చ స్పష్టత నీయకపోగా, అపోహలను, గందరగోళాన్ని సృష్టి స్తుంది. ఇదే వారి ఆశయం ఐతే, దానిని అందరూ అర్థం చేసుకొని ఖండించాల్సిందే. మన చర్చ 'పిల్లల ప్రయోజన' కేంద్రంగా మాత్రమే ఉండాలి తప్ప, ఇందులో, వ్యక్తులపై, వ్యవస్థలపై ఉద్యమాలపై ద్వేషానికి తావుండొద్దు. రచయితే చెబుతున్నట్లు దేశంలో కొద్ది సంవ త్సరాల నుండి ఆంగ్ల మాధ్యమంలో చదువుకొన్న వారెంతమంది, వారిలో 'దేశదేశాల్లో తెలుగు సంస్కృతికి ప్రాతినిధ్యం వహిస్తున్న' వాళ్ళెంతమంది? 'అన్ని అవకాశాలను సొమ్ము చేసుకుంటున్న వాళ్ళెంతమంది? అప్పుడు ఆంగ్లబభాషమాధ్యమ మద్దతుదారులు, వెంటనే, "మీపిల్లలు విదేశాల్లో స్థిరపడితే ఏం

# ‘తెంస్కృత’ మీడియం తీసేద్దురూ

ఆం

ఆంధ్రజ్యోతి దినపత్రిక (2017 జనవరి 27) నుండి

ఫర్వాలేదా, మా పిల్లలకైతేనే ఈ తెలుగు మాధ్యమ హితబోధనా? అంటూ ఉంటారు. - అసంబద్ధత ఎక్కడున్నా ఖండించాల్సిందే, సరిదిద్దాల్సిందే. ఐనా, "అందరూ ఆంగ్లం చదువుకొని దేశదేశాల్లో స్థిరపడితే, మన రాష్ట్ర పరిస్థితి ఏమిటి? లేదా ఇక్కడ కూడా ఉండి వాళ్ళు ఉద్యోగాలు చేస్తారనుకుంటే, ఆంగ్లం చదువుకున్నవాళ్ళు తెలుగో, తెంస్కృతమో, తల్లిభాషనో మాట్లాడే ప్రజలకెట్లా సేవ చేస్తారు?

**వైరుధ్యము నాలుగు:**

'అందరూ' ఇంగ్లీషులో చదివితే 'తమ ప్రత్యేకత పోతుందనే భయం' అంటారు రచయిత. అందరూ ఇంగ్లీషులో చదివిన తర్వాత ఇంగ్లీషు రాని వాళ్ళెవ్వరూ ఉండరు. మరి భయపడేదెవరూ? (రచయిత అంతటా బలవంతపు తర్కాన్ని వాడారు. కాబట్టే, ఇక్కడ దాదాపుగా ప్రతి అంశాన్ని ప్రస్తావించడమే సరియైందిగా తోస్తుంది.)

**వైరుధ్యము ఐదు:**

ఉద్యోగాలు రావాలి అంటే విద్యావంతులందరికీ నైపుణ్యాలతో పాటు, వారికి సరిపడే సంఖ్యలో ఉద్యోగాలు పెరగాలి. అది జరగకుండా అందరూ ఆంగ్లంలో చదువుకుంటేనేమి, మరో భాషలో చదువుకుంటేనేమీ? (ఇంకా చెప్పాలంటే సంపద కేవలం కొద్ది మంది చేతుల్లో మాత్రమే పోగుపడని సామాజిక వ్యవస్థ నిర్మాణమైతే, పనిచేయగలిగే వాళ్ళందరికీ పనిదొరుకుతుంది, పనిచేయక సోమరిగా, పరాన్నభుక్కులుగా తినమరిగిన వాళ్ళందరూ అనివార్యంగా పనిచేసే తిని బ్రతికే పరిస్థితి వస్తుంది-ఇది బహుశ వేరే చర్చ అయితే కావచ్చు.)

**వైరుధ్యము ఆరు:**

తెలుగులో బాగా రాసే వాళ్ళంతా ఆంగ్లం బాగా నేర్చుకున్న వాళ్ళే-అని. ఇందులో ఏది ముందు జరిగి ఉంటుంది? ఆంగ్లం బాగా రావడం ఎట్లా జరిగింది? తెలుగు బాగా రావడం వల్లనే కదా! వాళ్ళంతా ఆంగ్ల మాధ్యమంలో చదువుకోవడంవల్లనే తెలుగులో బాగా రాయడం వచ్చినట్లు కాదు కదా!

రచయిత ఓ పేరాగ్రాఫ్‌లో కొద్దిగా ఆంగ్లభాష ఉపయోగాలు ఉటంకించారు. మాతృభాష మాధ్యమ మద్దతుదార్లందరూ కేవలం మాతృభాషపైన ప్రేమతో కాదు, పిల్లలపైన (మనిషి హక్కులపైన) ప్రేమతో ఉద్యమిస్తున్నారని గమనించాలి. ఆంగ్లభాష మీద ఇక్కడ ఎవ్వరికీ శతృత్వం లేదనేది అన్ని సందర్భాల్లో చాలా స్పష్టంగా ప్రకటితమవుతూ వస్తూంది. దానినెవ్వరూ పట్టించుకోవడం లేదు. ఆంగ్ల భాష మీద అవసరమైనంత పట్టు అందరికీ రావాల్సిందే. దాని వల్ల లభించే ఏ కొద్ది మంచి అయినా, ఏ రూపంలోనైనా, అందరికీ దొరకాల్సిందే. మరి ఆంగ్లభాష సరిగ్గా రావాలన్నా తనకు, మొదటగా, ఏదో ఒక బాష (పరిసర భాష అయితేనే సులువు) పైన ఒక మోస్తరు పట్టు రావాలి అనేది శాస్త్రీయ, ప్రాయోగిక, చారిత్రక సత్యం, దానిని దాటవేసి చేసే వాదన సరియైనది కాదు. దీనిని రచయిత గుర్తించక కాదు కానీ ఆంగ్ల భాషా మాధ్యమోద్యమానికి మద్దతును సమకూర్చే క్రమంలో రచయిత వాడిన తర్కం తిరగబడింది.

**వైరుధ్యము ఏడు :**

'అమ్మలు నేర్పేది ఇంగ్లీషే అయితే రేపదే మన తల్లి భాష అవుతుందంటారు రచయిత. దాన్ని కూడా ఎవ్వరూ కాదంటలేరు. ఆ తల్లి(పరిసరాల) భాషలోనే ఒక మోస్తరు వరకు విద్యాభ్యాసం తప్పని సరిగా అవసరమన్నది గుర్తిస్తే చాలు. అలా అయితేనే, ఆ మాధ్యమ భాష, పిల్లలు ఊహలు చేయడానికి, పాటలు పాడటానికి, ఆయా శాస్త్రాల మౌలిక భావనలనర్థం చేసుకోవడానికి సృజనాత్మకంగా ఆలోచించడానకి, మరియు అవసరమైన ఇతర భాషలను సరిగ్గా అర్థం చేసుకోవడానికి కావల్సిన పునాదినేర్పరుస్తుంది. భాషను సంరక్షించాలనే ఉద్దేశ్యం వేరు, కాలగమనంలో భాష ఎన్ని మలుపులు తిరిగితే అన్ని తిరుగుతుంది. నిలదొక్కుకుంటే నిలబడుతుంది. ఆ వున్న భాషనే ప్రజల భాషవుతుంది, పరిసరాల భాషవుతుంది, తల్లి భాషవుతుంది. కానీ విద్యార్థిని ఈ అమానవీయ, అప్రజాస్వామిక, అశాస్త్రీయ ఒత్తిడి నుండి విముక్తి చేయాల్సిందే. భాష సంరక్షణ కాదు, విద్యార్థి (మనిషి) సంరక్షణ జరగాలి. తల్లి భాష వల్ల పిల్లవాడికి ఆ మాత్రం మేలు జరుగకపోతే, తల్లి భాష మీద ప్రేమ చూపాల్సిన అవసరం లేదు. కానీ, ఆ తల్లి భాషను ఉద్దేశ్యపూర్వకంగానే, యుద్ధ ప్రాతిపదికన మార్చే ప్రయత్నమెందుకు చేయాలి? కాలక్రమంలో అదే ఆంగ్ల భాషలోకి స్వచ్ఛందంగానే రూపాంతరం జరిగితే ఎవ్వరికీ ఏమీ అభ్యంతరముండాల్సిన అవసరం లేదు. దాన్ని బలవంతగా మార్చడం మాత్రం సరికాదు. తల్లి భాష-విద్యామాధ్యమ భాష ఒక్కటే అయితే, నేర్చుకునే పిల్లలు ఒత్తిడికి గురికారు. తల్లి భాష (ఉదాహరణకు, తెలుగు లేదా తెంస్కృతం)కు-బోధనామాధ్యమానికి (ఉదాహరణకు, ఆంగ్లము) అంతరము చాలా ఉన్నప్పుడు, పిల్లలు, విద్యనార్జించడంలో, ఒత్తిడికీ, గందరగోళానికి, తప్పుడు లేదా అసంపూర్ణ అవగాహనకు గురి అవుతారు. పరాయి భాష నేర్చుకోవడమే ఒక ఎత్తు అయితే, అర్థమేగాని, ఆ భాషలోనే పాఠ్యవిషయాలను సమగ్రంగా అర్థం చేసుకోవడం మరింత జటిలమవుతుంది.

**వైరుధ్యము ఎనిమిది:**

కమ్యూనిస్టు కార్యకర్త ఉదాహరణ: వ్యాసంలో ప్రతి అంశం, చెప్పదల్చుకొన్నదానికి విరుద్ధంగా ధ్వనిస్తుంది. రచయితేమో ఆంగ్ల భాషమాధ్యమానికి మద్దతు సమకూర్చే ప్రయత్నం చేస్తూంటే, వాడిన తర్కమేమో, విచిత్రంగా,తల్లి భాషామాధ్యమాన్ని బలోపేతం చేస్తూంటుంది. ఉదహరణకు, రెండు భాషల పిల్లల లోకజ్ఞానం ఎక్కువ అని సరిగ్గానే గుర్తించినా, రెండవ భాష నేర్చుకునేందుకు మొదటి భాష పునాది అని మరిచారు. 'ఇంట్లో తెలుగు నేర్చిన పాప బడిలో ఇంగ్లీషు ఇట్టే నేర్చుకోగల్గుతుంది' అనేదానిలో, "తెలుగునేర్చిన పాప ఇంగ్లీషు ఇట్టే నేర్చుకోగల్గుతుంది' గా రచయిత సరిగ్గానే గుర్తించారు. చదువుకున్న తల్లిదండ్రులున్న సందర్భంలోనే పిల్లలు ఇంట్లో నేర్చుకునే వాడుక తెలుగు సమగ్రంగా ఉండదు, అత్యధికంగా చదువురాని తల్లిదండ్రులున్నపిల్లల పరిస్థితేంటో రచయిత వదిలేశారు. బహుశా, మన పిల్లలు అని రచయిత పేర్కొంటున్న వారిలో వీరుండరేమో. ఈ మధ్యే విడుదలైన ప్రథమ్ సంస్థ నివేదిక, అసర్-2016, తల్లి విద్యార్హతలకు-పిల్లల విద్యలో రాణింపుకు మధ్య సంబంధాన్ని తెలుపుతూ,విద్యావంతురాలైన తల్లిని కలిగిన పిల్లల్లో కూడా భాషా సామర్థ్యాలు తగిన రీతిలో లేవని, తెలుపడం హెచ్చార్కే గారి విశ్లేషణను ఆధారరహితం చేస్తుంది. ఆ వాడుక భాష పరిమాణం, నైపుణ్యములపై పిల్లల భాష మరియు ఇతర పాఠ్యాంశాల అవగాహన ఆధారపడి యుంటుందనీ యునెస్కో అధ్యయనాలు చెబుతున్నాయి. ఒక భాష నేర్చుకున్న అనుభవం మరో భాషకు పనికొస్తుంది? అంటారు రచ

యిత. అందరూ చెప్పేది అదే. ఆ ఒక భాష, పరిసరాల భాష అయి తేనే బాగా నేర్చుకోవడం జరుగుతుంది. తద్వారా ఏ ఇతర భాష నైనా సులభంగా నేర్చుకోవచ్చు. అవసరమైనప్పుడు అభ్యసనం ద్వారా ఆ రెండో భాషలో బాగా రాణించవచ్చు కూడా. ఆంగ్లభాష ఆధారిత ఉన్నత లేదా విదేశీ ఉద్యోగావకాశాలను పొందడానికి ఆంగ్లాన్ని ఒక భాషగా, సరిగ్గా నేర్పించే పద్ధతులుంటే చాలు.

**వైరుధ్యము తొమ్మిది:**

ప్రగతిశీల ఉద్యమంలో పుస్తకాలకు, పురోగామి శాస్త్రాలకు తెలుగులో ఆధారపడదగిన అనువాదాలు లేవు అంటారు రచయిత. దానికి రచయితతో పాటు ఇతరులందరి కృషి అవసరం. ఆ కృషి జరగకుండా ప్రదర్శించే భాషాభిమానం వల్ల లాభం లేదు. అను వాదాలు లేకపోవడాన్ని సమస్యగా గుర్తించినప్పుడు, సరిపడినన్ని అనువాదాలు తీసుకురావడమే సమస్యకు పరిష్కారంగా ఉంటుందే తప్ప, దాని కోసం తమ (తెలుగు) భాషను వదిలివేసి, ఏకంగా పరాయి (ఆంగ్ల) భాషలోకే మారతాననడం సమంజసం కాదు. ఆ లెక్కన, నేడు ఆంగ్లంలో ఉన్న అన్ని గొప్ప పుస్తకాలన్నీ మొదలు ఆంగ్లంలోనే రాసినవి కాదు కదా, అనగా ఇవ్వాళ ఆంగ్లంలో ఉన్న పుస్తకాలన్నీ అచ్చంగా ఆంగ్ల రచయితలు ఆంగ్లంలోనే రాసినవి కాదు. ఆయా ప్రపంచ భాషలలో వచ్చిన అనేక అవసరమైన మంచి పుస్తకా లను ఆంగ్లంలోనికి అనువాదం చేసుకున్నవే అవి. మరి ఆంగ్లంలో సరిపడినన్ని అనువాదాలు లేవని ఆంగ్లేయులు, ఫ్రెంచి, జర్మనీ,గ్రీకు భాషల్లోకి మారుతలేరు కదా. మార్క్స్ రాసిన 'పెట్టుబడి', 'కమ్యూనిస్ట్ మానిఫెస్టోలు' కూడా జర్మనీ నుండి ఆంగ్లంలోకి అనువదింపబడినవే.

**వైరుధ్యము పది:**

ప్రభుత్వ బడులలో తెలుగు మాధ్యమం లేకపోతే పిల్లలు బడి మానేస్తారనడం మోకాలికి బోడిగుండుకు ముడిపెట్టే సామెతే అన్నారు. ఇది అధ్యయన రహిత వెక్కిరింత. 22 వర్ధమాన దేశాలలో 160 భాషా సమూహాలపై, 'ఇంటి భాష-అభివృద్ధి చెందుతున్న దేశాలలో విద్య' అనే అంశంపై అధ్యయనం చేసిన యునెస్కో ప్రపంచ పర్యవేక్షణ నివేదిక-2009, పిల్లలు బడిలో నమోదుచేసుకోకపోడానికి మరియు మధ్యలో బడి మానివేయడానికి, ప్రధాన కారణంగా, మాతృభాషను విద్యామాధ్యమంగా ఉపయోగించకపోవడమేనని తెల్చింది. మాతృభాష బోధనామాధ్యమంగా ఉన్నచోట, నమోదు మరియు హాజరు శాతం అత్యధికంగా ఉన్నట్లు కూడా ఆ నివేదిక తేటతెల్లం చేస్తుంది.దేశదేశాల సంగతినటుంచినా, మన దేశంలోని జార్ఖండ్ రాష్ట్రంలో ఇటీవలే నిర్వహించిన సర్వే ప్రకారం ప్రాథమిక విద్యనభ్యసిస్తున్న పిల్లలలో 96% మంది తరగతి గదిలో పాఠ్యాంశాలను అర్థం చేసుకోలేకపోతు న్నారని తేల్చింది. దానికి కారణం వాళ్ళు ఇంట్లో మాట్లాడుకునే ఆదివాసి భాష కాకుండా, ప్రాంతీయ భాష కాకుండా, బోధనా మాధ్యమం హిందీ ఉండటమే. జార్ఖండ్‌లో 4% మాత్రమే హిందీ, 96% ప్రజలు ప్రాంతీయ భాషలో మాట్లాడతారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇంగ్లీషు మాధ్యమ ప్రభావం వల్ల 80% పైగా పిల్లలు మధ్యలోనే బడి మానేస్తు న్నారని ఇటీవలి గణాంకాలు తెలియజేస్తున్నాయి.

హెచ్చార్కె లాంటి సీనియర్ రచయితలకు కూడా బోధనామాధ్య మానికి సంబంధించి చాలా మందికుండే అపోహలే ఉంటాయని అర్ధమవుతున్నది. బోధన, అభ్యసనలకు సంబంధించిన కనీస సూత్రాల విస్మరణ వల్లనే ఇలా జరుగుతున్నది. ఏది ఏమైనా వీటిని వ్యక్తపరిచి ఈ అంశాలపై మరొక్కసారి చర్చకు తావిచ్చి, ఈ అంశాల గురించి ఆలోచిస్తున్న వారందరిలో కొంత స్పష్టత కలిగేందుకు అవకాశాన్ని చ్చిన హెచ్చార్కె గారికి కృతజ్ఞతలు తెలపవలసిందే. ..హెచ్చార్కె గారి అభిప్రాయాలను విభేదించడం వెనుక వ్యక్తుల, సంస్థల స్వంత అభిప్రాయాలతో కాక విద్యార్థుల ప్రయోజనాల కేంద్రంగా, అర్ధ వంతంగా నేర్చుకునే వారి ప్రాథమిక హక్కు కాపాడే ప్రయత్నంలో భాగంగా, మరొకరి నియంత్రణలో చలించే యాంత్రికమైన డ్రోన్‌ల లాగ కాక స్వతంత్రంగా ఆలోచించగల, సృజనాత్మకంగా వ్యవహరించ గల తరం రూపుదిద్దుకోవాలన్న తాపత్రయం తప్ప మరేమీ లేదు. ...ఈ పనిలో మాకున్న అభిప్రాయాలు సహేతుకంగా లేకపోయి నట్లయితే మార్చుకోవడానికి గానీ, సరైన అభిప్రాయాలను స్వీకరించడానికి గానీ మేము సిద్ధం.

ఈ వ్యాస రచయితలు –ఎస్.సి.ఐ.ఇ. సొసైటీ ఫర్ ఛేంజ్ ఇన్ ఎడ్యుకేషన్ స్టీరింగ్ కమిటీ సభ్యులు, వరంగల్లు.




శిశువు శారీరక
వికాసానికి తల్లిపాలు
మానసిక వికాసానికి
తల్లి భాష

# కథ శ్రీకాకుళానికి...

98662 43659



**యిన్నేళ్ల తర్వాత యిప్పుడు తిరిగిచూస్తే కాళీపట్నం రామారావుగారి చిత్తశుద్ధీ, పూనిక, పట్టుదల యెంత గొప్పవో స్పష్టంగా అర్థమవుతుంది. 'కథ కంచికి, మనమింటికీ' అని తెలుగులో సామెత. యిప్పుడు మాత్రం తెలుగు కథలన్నీ శ్రీకాకుళానికే చేరుకుంటున్నాయి. 'కథ' వంటి వొక ప్రత్యేకమైన సాహిత్య ప్రక్రియ కోసమంటూ వొక గ్రంథాలయం ప్రపంచంలో మరెక్కడా లేదేమో!**

దాపు మూడు దశాబ్దాలక్రితం వొక కథారచయిత వొక ప్రసిద్ధ సాహిత్యసంస్థకోసం తొలితరం తెలుగుకథల్ని సంకలనం చేయవలసి వచ్చింది. ఆరోజుల్లో పాతకథల్ని వెతుక్కోవడానికీ, పాత పత్రికల్ని గాలించడానికీ పెద్దగా సౌకర్యాలుండేవి కావు. ఆ కథారచయిత అప్పుడు తనకు దగ్గరలోఉన్న విశ్వవిద్యాలయ గ్రంథాలయానికి మాత్రమే వెళ్లగలిగాడు. అక్కడ దొరికిన భారతి మాసపత్రిక, ఆంధ్రపత్రిక వుగాది సంచికలను మాత్రమే పరిశీలించగలిగాడు. అయితే అప్పటికే తెలు గులో ఢంకా, తెలుగు స్వతంత్ర, యువ, జ్యోతి వంటి పత్రికలు కొంతకాలం వచ్చి, ఆ తరువాత క్రమంగా ఆగిపోయాయి. ఆ పత్రి కల్లో చాలా మంచికథలు వచ్చే వుండవచ్చు. కానీ వాటిని వెతికి పట్టుకునే అవకాశంలేకపోవడంతో అప్పుడు వెలుగులోకొచ్చిన తొలి తరం తెలుగు కథల సంకలనంపైన విమర్శలు కూడా వచ్చాయిట! అప్పుడే కథానిక కోసమంటూ ప్రత్యేకంగా వొక పరిశోధక గ్రంథా లయముంటే బాగుంటుందనే అభిప్రాయం తనలో యేర్పడిందని కాళీపట్నం రామారావుగారు యిటీవల అన్నారు.

ఆ పాతకాలంలో తెలుగు పరిశోధకులందరూ కేవలం రెండు గ్రంథాలయాలపైన మాత్రమే ఆధారపడి వుండేవాళ్ళు. అవి రాజ మహేంద్రవరంలోని గౌతమీ గ్రంథాలయమూ, వేటపాలెంలోని సర స్వతీ నికేతనమూ. మూడు దశాబ్దాలక్రితం నాతోబాటు విశ్వవిద్యా లయంలో పరిశోధన చేస్తున్న వ్యక్తుల్లోని తెలుగుశాఖవాళ్ళు యెప్పుడూ 'వేటపాలెం' పేరు జపించడం నాకింకా స్పష్టంగా గుర్తుంది. బహుశా దశాబ్దం క్రితం ఆరెండు గ్రంథాలయాలనూ చూడగలిగే అవకాశం దొరికింది నాకు. ఆ రెండింటిలోనూ గౌతమీ గ్రంథాలయం పరిస్థితే కొంతలో కొంత మెరుగు. అప్పుడు అక్కడ పనిచేస్తున్న సన్నిధానం నరసింహశర్మగారు ప్రేమగా గ్రంథాలయమంతా చూపెట్టారు. వో పాత భవనంలో, బాగా పాతబడిన కొయ్యచట్రాల్లో, పాతపుస్తకాలు పరవశంగానే పలకరించాయి. వేటపాలెం గ్రంథాలయం స్థితి నేను వెళ్లినపుడు అంత బాగాలేదు. భవనమంతా పుస్తకాలదుమ్మే. చాలా పుస్తకాలు మూటలు మూటలుగా, దిబ్బలు దిబ్బలుగా పడివున్నాయి. ఆ పుస్తక సంచయంలో అరుదైన మాణిక్యాలు తప్పకుండా వుండే వుంటాయి. వాటినంతా జాగ్రత్త చేయగల ఆర్థిక వనరులూ, వుద్యో గులూ అక్కడలేరు. యేడు దశాబ్దాలక్రితం అక్కడ పుట్టిపెరిగిన ప్రసిద్ధ కథారచయిత్రి ఆర్. వసుంధరాదేవిగారు ఆ గ్రంథాలయంలోని పుస్త కాలను చదువుకుంటూనే ప్రపంచాన్ని తెలుసుకున్నానని చెప్తుంటారు. ఆ రెండు గ్రంథాలయాలు తెలుగుజాతికీ, సాహిత్యానికీ చేసిన సేవను లెక్కగట్టలేం. అయితే వాటి పురోభివృద్ధికి మనమెంత కృషిచేశామన్నదే మనముందున్న ప్రశ్న.

అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో యేవూరికెళ్ళినా ముఖ్యంగా చూడ వలసిన ప్రదేశాల్లో గ్రంథాలయమూ, వస్తుప్రదర్శనశాలా ముందుం టాయి. కేవలం 16వ శతాబ్దం నుంచీ మాత్రమే చరిత్ర వుండే ఆ దేశంలో, ప్రతి చిన్నగ్రామంలోనూ ఆ రెండూ వుండే తీరతాయి. చిన్నా చితకా అనే తేడా లేకుండా ప్రతి రచయితకూ, అతను పుట్టిన వూరులో, అతడి పేరుతో వొక స్మారకసంస్థ, అతని పుస్తకాలూ, వస్తువులూ, లిఖిత ప్రతులూ, వుత్తరాలూ మొదలైనవన్నీ జాగ్రత్తచేసే ప్రదర్శనశాలా వుండే వుంటాయి.

మనదేశ చరిత్ర అతి ప్రాచీనమైంది. క్రీస్తుపూర్వం అనేక శతా బ్దాలనుంచీ యిక్కడ నాగరికత వ్యాప్తి చెందుతూ వచ్చింది. యీ దేశంలో 'అడుగడుగునా గుడే! ప్రతి వూరికీ స్థలపురాణముంది. ప్రతి ప్రదేశంలోనూ పురాతన ఆలయాలూ, కోటలూ వున్నాయి. అయితే మన దేశంలోని పురాతన వస్తుప్రదర్శనశాలల దుస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. క్రీస్తుపూర్వం 5లేక 6వ శతాబ్దాలవని చెప్పే నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాల్లోని గ్రంథాలయాలు యిప్పటికి గుర్తుకొస్తుంటాయి. ఢిల్లీ పురాన్‌ఖిల్లాను చూసినప్పుడు హుమయూన్ గ్రంథాలయాన్ని ప్రత్యేకంగా పేర్కొంటారు. ఆ భవనం పైనుంచీ పుస్తకం చదువుకుంటూ వచ్చి, కాలు జారిపడి హుమయూన్ మర ణించాడని అంటారు. మన గతవైభవం మరపురానిది నిజమే! అయితే ప్రస్తుతం సంగతేమిటి?

స్వాతంత్ర్యం వచ్చాక భారతప్రభుత్వం గ్రంథాలయోద్యమాన్ని చేపట్టింది. తగినన్ని వనరులు చేకూర్చింది. టీవీ దురాక్రమణ చేయని తొలిరోజుల్లో అన్ని గ్రంథాలయాలూ కిటకిటలాడేవి. అయితే క్రమంగా మన గ్రంథాలయాలన్నీ చీకటికొట్లుగా మారిపోయాయి. నామ మాత్రంగా మిగిలిన పాత గ్రంథాలయాల్లో గబ్బిలాలు తిరుగుతూ వుంటాయి. గ్రంథాలయం వాళ్లు పుస్తకాలు కొనలేరు. యెవరో కొందరు ముసలివాళ్లు విధిలేక చేరుకునే పాత కచేరీ చావిడులుగా మాత్రమే యిప్పుడు కనబడతాయి. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఆ భాషల్లోప్రచురించబడిన ప్రతి

పుస్తకాన్ని 200 నుంచీ 400 దాకా ప్రతులు కొని ప్రతి గ్రంథాలయానికీ పంపుతున్నాయి. మన రాష్ట్రంలో ప్రతిజిల్లాకూ గ్రంథాలయ సంస్థలనే ప్రభుత్వ రాజకీయ సంస్థలు మాత్రమే మిగిలాయి.

మూడు దశాబ్దాల క్రితం వరకూ ప్రతివూరిలోనూ పుస్తకాలను అద్దెకిచ్చే అంగళ్లుండేవి. అన్ని పత్రికలతోపాటూ నవలలూ (యింగ్లీషు పుస్తకాలు గూడా) అద్దెకు దొరికేవి. చాటుగా డిటెక్టివ్ పుస్తకాలూ, బూతు పుస్తకాలూ యెక్కువ చలామణిలో వుండేవి గూడా! వున్నట్టుండి చెప్పాపెట్టకుండా ఆగిపోయిన వానలా, ఆ పుస్తకాల అంగళ్లన్నీ మాయమై పోయాయి. ఆ చోట్లోకి సీడీ అద్దెషాపులొచ్చాయి. యిప్పుడు అవి గూడా బాగా తగ్గిపోయాయి. 'కత్తిపోయి డాలు వచ్చె డాం డాండాం" అన్నట్టుందీ కథంతా!

కాళీపట్నం రామారావుగారు 1993లో అమెరికా పర్యటన కెళ్ళివచ్చారు. అప్పుడక్కడి గ్రంథాలయాలను చూసినప్పుడు మన గ్రంథాలయాల పరిస్థితిని జ్ఞాపకంచేసుకునే వుంటారు. ఆ ఆలోచనే క్రమంగా 1996 నాటికి 'కథానిలయం' అనే వొక గ్రంథాలయం స్థాపనకు బీజమయింది. అయితే ఆయన అప్పుడా మాట చెప్పినప్పుడు పెద్దగా పట్టించుకున్న వాళ్ళు మాత్రం చాలా తక్కువ. 1997 ఫిబ్రవరి 22న (గురజాడ తొలికథానిక "దిద్దుబాటు" ప్రచురించబడిన తారీఖు నాడు) కథానిలయం ప్రారంభోత్సవానికి హాజరైనపుడు నేనా సంగతిని స్పష్టంగానే గమనించాను. ప్రసిద్ధ విమర్శకుడు వల్లంపాటి వెంకట సుబ్బయ్యగారితో కలిసి నేనప్పుడు తిరుపతినుంచే శ్రీకాకుళం చేరు కున్నాను. అప్పుడొక చిన్న యింటిలో కథా లయం ప్రారంభమయింది. దానికి కావలసిన డబ్బెలా వస్తుంది? శ్రీకాకుళంలాంటి మారుమూల ప్రాంతంలో దాన్ని స్థాపించడం యెంతవరకూ సబబు? - అందరూ సందేహిస్తూనే వున్నారు. తన రచనలద్వారా తాను పొందిన డబ్బు నంతా, అణాపైసలతోపాటూ, కాళీపట్నం రామారావుగారు వెచ్చిస్తే సంపాదించగలిగింది ఆ చిన్న స్థలమూ, ఆ చిన్న యిల్లూ మాత్రమే! ప్రారంభోపన్యాసంలో వల్లంపాటి వెంకటసుబ్బయ్యగారు పాత పత్రి కలనంతా సేకరించడంవల్ల కలిగే లాభమేముంటుందనీ, మంచి రచనలను కాపాడడం దిబ్బల్లో రత్నాల్ని యేరడంకంటే భిన్నంగా వుండదనీ నిర్ద్వంద్వంగా చెప్పనే చెప్పారు. అయితే అనేకానేకమంది మిత్రులు, సన్నిహితులూ, శ్రేయోభిలాషులూ సందేహిస్తూండగానే కాళీపట్నం రామారావుగారు తన కథానిలయాన్ని చాలా వినయంగా, హుందాగా ప్రారంభించారు. ఇన్నేళ్ల తర్వాత యిప్పుడు తిరిగిచూస్తే కాళీపట్నం రామారావుగారి చిత్తశుద్ధీ, పూనిక, పట్టుదల యెంత గొప్పవో స్పష్టంగా అర్థమవుతుంది. 'కథ కంచికి, మనమింటికీ' అని తెలుగులో సామెత. యిప్పుడు మాత్రం తెలుగు కథలన్నీ శ్రీకాకు ళానికే చేరుకుంటున్నాయి. 'కథ' వంటి వొక ప్రత్యేకమైన సాహిత్య ప్రక్రియ కోసమంటూ వొక గ్రంథాలయం ప్రపంచంలో మరెక్కడా లేదేమో! చీకటే యెక్కువగా వుండే మన సమకాలీన తెలుగు సాహిత్య ప్రపంచంలో పెద్ద కాంతిరేఖ కథానిలయం.

కాళీపట్నం రామారావుగారు లెక్కల వుపాధ్యాయుడు. ఆయన జీవితంలోనూ, సాహిత్యంలోనూ ఆ స్వభావమే స్పష్టంగా కనబడు తుంది. ఆయన తన సాహిత్య సంపాదనంతా- అది సమాజాని



దేనన్న గొప్ప నమ్మకంతో- పూర్తిగా కథానిలయానికే వెచ్చించారన్న వొకేవొక గొప్ప సత్యమనే పునాదిపైన కథానిలయం దిట్టంగా నిల బడింది. యిప్పటికీ అది ఆ చిన్న మధ్యతరగతి యింటిలోనే వుంది. కానీపైన రెండో అంతస్థు చేరింది. డా॥బి.వి.ఎ. రామారావునాయుడు, ఎన్. రమణమూర్తి, దానం రామచంద్రరావు, కె.వి.యస్. ప్రసాద్, కాళీపట్నం సుబ్బారావు, ఆచార్య కవనశర్మ, వివినమూర్తి, కణుగుల వెంకటరావు, విశ్వనాథ నాగేశ్వరరావు, దాసరి అమరేంద్ర, డా.డి. విజయభాస్కర్, ని.ప్రసాదవర్మలతో వొక నిర్వహణా సంఘం తయారయ్యింది.

కాళీపట్నం రామారావుగారు రాష్ట్రమంతా తిరిగి పాతపత్రికలూ, పుస్తకాలూ తీసుకొచ్చారు. విదేశాలనుంచీ గూటాల కృష్ణమూర్తి, జంపాల చౌదరివంటివాళ్ళు తమవంతు బాధ్యతలను తీసుకున్నారు. యిప్పుడు కథానిలయంలో 16వేలమంది రాసిన కథలు, 9వందల పత్రికలూ, 3వేల కథా సంకలనాలూ వున్నాయి.వీటితోపాటు ఆత్మ కథలూ, సాహిత్యచరిత్రలూ, లిఖిత ప్రతులూ మొదలైనవన్నీ సమ కూర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. యిలా సమకూరిన సంచ యాన్నంతా డిజిటలైజ్ చేసి కంప్యూటర్లకెక్కించే పెద్దపనిని ప్రముఖ కథారచయిత వివినమూర్తిగారు గత యేడెనిమిదేళ్ళుగా, అదొక వ్రతంలా నిర్వహిస్తున్నారు. యివేగాకుండా కథానిలయానికంటూ వొక ప్రత్యేక వెబ్‌సైట్‌ను గూడా ప్రారంభించారు. యిప్పుడక్కడికి చాలామంది తెలుగు పరిశోధకులు వెళ్ళివస్తున్నారు. అయిదేళ్ళక్రితం పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వాళ్ళు కథకుల వివరా లతో 'కథాకోశం' అనే పుస్తకాన్ని తీసుకురావడానికి కథానిలయమే ఆధారమయింది. ఆ పుస్తకానికి కాళీపట్నం రామారావుగారే సంకలన కర్తగా వున్నారు.

కథానిలయం ప్రారంభంనుంచీ తెలుగు కథకుల ఫోటోలనూ, వివరాలనూ సేకరించడం ముఖ్యమైన పనిగా కాళీపట్నం రామారావు గారు భావించారు. విమర్శకుల వ్యాఖ్యలనాయన పట్టించుకోలేదు. యిప్పుడవే 'కథాకోశం' నిర్మాణంలో తోడ్పడ్డాయి. కథానిలయం రెండవ అంతస్థులో యిప్పుడు కథకుల ఛాయాచిత్రాలతో బొమ్మల కొలువు తయారయ్యింది.

అయిదేళ్ళక్రితం కేరళలోని తిరూరులో మలయాళ తొలికవి యెజు తచ్చియన్ పేరుతో జరిగే తుంచన్ సాహిత్యోత్సవాలకు హాజరై నప్పుడు ప్రసిద్ధ మళయాళీ రచయిత యు.టి. వాసుదేవనాయర్‌గారు పలకరించారు. మాటల్లో యధాలాపంగా ఆయన "సాహిత్యమూ, సంస్కృతివంటి రంగాల్లో- భారతదేశం వంటి దేశాల్లో- ముఖ్యమైన సంస్థలనూ, వుత్సవాలనూ వ్యక్తులే నిర్వహించక తప్పదు" అన్నారు. కథానిలయం ఆమాటనే నిజం చేసింది. అయితే యిప్పటికైనా **'కథా నిలయం' మొత్తం మన తెలుగువారిదంతా అని గుర్తించాలి. దాని యెదుగుదలకోసం అందరూ చిత్తశుద్ధితో ప్రయత్నించాలి. 'కథా నిలయం కేవలం వొక భవనంగాదు, అది సంస్కృతికీ, నాగరికతకూ చిహ్నం గూడా!' అని యిప్పటికైనా తెలుసుకోవాలి.**

# పొట్లూరి సుబ్రహ్మణ్యం కథలు

-కాళిదాసు పురుషోత్తం
9247564044



ంధ్రపత్రిక సచిత్రవార పత్రిక నుంచి కొడవటిగంటి కుటుంబ రావుగారి పర్యవేక్షణలో వెలువడిన 'యువ' మాసపత్రిక వరకు అన్ని తెలుగు పత్రికల్లో భారతితోసహా పొట్లూరి సుబ్రహ్మణ్యం రచించిన కథలు నూటపాతికపైగా అచ్చయ్యాయి. కొత్తవాళ్ళకు చాలా 'లో ప్రొఫైల్'లో కన్పించే సుబ్రహ్మణ్యం చిరకాలం గుర్తుంచుకోదగిన అన్ని రకాల కథలు రాశారు.

సాహితీ ప్రియులైన కుటుంబసభ్యులమధ్య పెరగడం, బాల్యం నుంచి టాగోర్, శరత్‌బాబు వంటి గొప్ప సాహితీకారుల రచనలను చదవటం వంటి అంశాలు పొట్లూరి సుబ్రహ్మణ్యం సాహిత్యాభిరుచిని సుసంపన్నం చేశాయి. రెవెన్యూశాఖలో పనిచేస్తూ గ్రామీణ ప్రజల మధ్య మెలగటం, సాటి ఉద్యోగులమాదిరి కాకుండా హృదయ సౌకు మార్యాన్నీ, ఆర్ద్రతను కాపాడుకోడం వల్ల ఆయనకు సామాన్య ప్రజల బ్రతుకుల్ని సునిశితంగా పరిశీలించే అవకాశం కలిగింది. తాను జీవించిన పరిసరాలు, తనకు తారసపడిన వ్యక్తులు- కన్నవి, విన్నవి అన్నీ ఆయన కథలకు ముడిసరుకులయ్యాయి. పొట్లూరి కథల్లో వస్తు వైవిధ్యం, సాహిత్యపు విలువలు కలిగిన మంచికథలను పాతికకు తగ్గకుండా ఎవరైనా సులభంగా ఎంపిక చేయొచ్చు. మధ్య తరగతి, ఆ కింది తరగతి ప్రజలకు సొంతిల్లు ఒక పగటికల. ఇల్లు కట్టి ఆ ముచ్చట తీర్చుకోడం, చావుకో, పెళ్ళిఖర్చులకో దాన్ని అమ్ము కోడం, మరోతరంవాళ్ళు ఆ ఇంటిని మళ్ళీ సొంతం చేసుకోవాలని కలలు కనడం, ఆ భ్రాంతితో జీవించడం 'మాయామృగం' కథలో పొట్లూరి అద్భుతంగా చిత్రించారు.

వయసు పైబడిన పోషించే శక్తిలేని బడుగు తల్లిని ఇంట్లోంచి పంపించివేస్తే, ఆమె ఊరు గెవినిలో చెట్టుకింద ఒంటరిగా బతుకీడ్చడం -శ్రీశ్రీ 'భిక్షు వర్షీయసి'ని గుర్తుకుతెస్తుంది. దారివెంటపోతున్న కలెక్టరమ్మ ఆమె దయనీయ స్థితికి వగచి పింఛను, ఇల్లు మంజూరు చేసిందని విని కొడుకు, కోడలు ఆ పండు ముదుసలిని ఇంటికి తీసుకొని వెళ్ళే ప్రయత్నం చెయ్యడం- 'గుడ్డిదీపం'కథ స్థూలంగా. రచయితకు ముసలమ్మను బయటకు పంపించిన కొడుకు-కోడలు మీదకూడా సానుభూతే. ఆర్థిక దుస్థితి మానవత్వాన్ని ఎట్లా మంట గలుపుతుందో 'గుడ్డిదీపం'లో చెప్పారు. తుఫాను బీభత్సంలో సమస్తం కోల్పోయిన ఒక ముసలామె అభిజాత్యాన్ని చంపుకోలేక, పరాయిచోట, నిరుపేదగా బతకటానికి ఇష్టపడుతుంది ఒక కథలో. పదవీ విరమణ చేసిన తర్వాత ఒక వ్యక్తిని సమాజం చెల్లని నాణెంగా ఎట్లా పరిగణిస్తుందో 'పడమటి సూర్యోదయం'లో సున్నితంగా చిత్రించారు.

'న్యాయం మీరే చెప్పండి' కథలో పొట్లూరి వరకట్న దురాచారాన్ని కాస్త నాటకీయంగా చెప్పినా సమస్య తీవ్రతను ఈ కథద్వారా పాఠకుల ముందు పెట్టారు. వధువు తండ్రి ఒప్పందం ప్రకారం కట్నం డబ్బు సమకూర్చలేకపోవడం వల్ల పీటలమీద పెళ్ళి ఆగిపోవలసిన పరిస్థితి. పెళ్ళికి వచ్చిన ఒక మనస్సున్న మనిషి ఆహూతులవద్ద జోలెపట్టి డబ్బు వసూలుచేసి పెళ్ళి జరిపించటం-కథ కాస్త మెలోడ్రామాగా సాగుతుంది.

ఉమ్మడికుటుంబాల విచ్ఛిత్తి అనే అనివార్య పరిణామాన్ని 'రెక్కలు తెగిన పక్షులు' కథలో చాలా శక్తిమంతంగా చెప్తారు పొట్లూరి సుబ్రహ్మణ్యం. ఉండూరులో చిరుద్యోగం చేసుకొంటూ పొలాలు సాగుచేస్తూ తమ్ముళ్ళందర్నీ చదివించి కృతార్థుల్ని చేస్తాడు ప్రభాకరం. తన పిల్లలు చదువుకు వచ్చేసరికి వ్యక్తులైన తమ్ముళ్ళు ఆస్తిలో భాగాలు పంచుకొని వేరుపడతారు. పరిస్థితి ప్రభాకరం చెయ్యి దాటిపోతుంది. అతని పెద్దకుమారుడు తమ్ముడి చేయి పట్టుకొని తాను కుటుంబానికి అండగా ఉంటానని, తమ్ముడు ఎప్పుడూ ఒంటరివాడు కాదని అంటాడు. ఈ వాగ్దానం కేవలం ప్రతీకాత్మకమే అయినా ప్రభాకరానికి ఒక ఊరట, ఆశ్వాసం లభిస్తుంది.

సంప్రదాయాన్ని ధిక్కరించడం, అంగీకరించి ఒగ్గడం, బొమ్మా బొరుసూ రెండూ 'ప్రేమ త్యాగాన్ని కోరుతుందా?' కథలో ఇతివృత్తం. మూడుతరాలుగా పెళ్ళైన కొత్తల్లోనే వితంతువులైన స్త్రీలున్న కుటుంబంలో పుట్టిన నాయిక సంఘాన్ని తృణీకరించి వివాహబంధం లేకుండానే ఒక వ్యక్తితో చాలాకాలం జీవించి, చివరకు స్నేహితురాళ్ళ ప్రోత్సాహంతో అతనిచేత తాళి కట్టించుకొని, కొద్దిరోజులకే భర్తను పోగొట్టుకొని వితంతువుగా మారుతుంది. కథాశిల్పం, ముగింపు వంటి విషయాలమీద పెట్టిన దృష్టి కథకుడు 'కథ దేన్ని సమర్థిస్తోంది' అన్న అంశంమీద లగ్నంచేయలేదనడానికి ఈ కథ ఒక నమూనా. ఇటువంటి సమస్యల్ని చిత్రించే రచయితలు కథలో ఏం ప్రతిపాదించదలిచారో చక్కగా ఆలోచించుకోవాలి.

1980ప్రాంతంలో యువ మాసపత్రికలో అచ్చయిన 'మురికి

కాలువ' కథావస్తువు, ఆ ఇతివృత్తాన్ని కథగా మలచిన తీరు మన మనసును ఆకట్టుకొంటాయి. పేదల ఆస్తులను ఆక్రమించు కోవడమే కాక, పేదస్త్రీలు లైంగికదోపిడీకి ఎట్లా లోనవుతారో సుబ్రహ్మణ్యం ఈ కథలో సున్నితంగా చిత్రీకరించారు. సాధారణ రైతులు, కల్లుగీత కార్మికులు, వేటగాళ్ళు, వేతనశర్మలు, వేశ్యలు ఆయన కథల్లో సజీవంగా మనముందు నిలబడతారు.

పొట్లూరి సుబ్రహ్మణ్యం కథల్లో నాకు చాలా ఇష్టమైన కథ '4455'. స్వతంత్రం వచ్చాక, నిరుపేద ముస్లింలు బస్సు, లారీ పనుల్లో, ఇంకా కొన్ని చిన్నచిన్న పనుల్లో స్థిరపడ్డారు. ఈ కథలో వచ్చే ఖాదర్ బాషా పద్నాలుగేళ్ళ వయసులో బాలకార్మికుడుగా '4455' బస్సులో క్లీనరు పనిలో ప్రవేశించి, ఆ బస్సుకి కండక్టరు, డ్రైవరుగా ఎదిగాడు. ఆ బస్సుతో 36 సంవత్సరాల అనుబంధం తనకు. అతని ధ్యాస, జీవితం అంతా ఆ బస్సుతోనే. యజమాని దాన్ని అమ్మబోతూంటే అమ్మవద్దని బాషా ప్రాధేయపడతాడు. యజమాని 'డొక్కుబస్సు'ను అమ్మనే అమ్ము తాడు. బాషా మానసికంగా డీలాపడి పిచ్చివాడులా తయారవుతాడు. బస్సు రాపూరు మార్గంలో తిరుగుతోందని విని ఎలాగైనా బస్సును చూడాలనే నిశ్చయంతో ఆ దారి పడ్తాడు.

ఈ చిన్నసంఘటనను, బాషా మనఃస్థితిని రచయిత ఎంతో నేర్పుతో, కళాత్మకంగా '4455' కథగా తీర్చిదిద్దాడు. కథ చదువుతున్నంతసేపూ నా మనసులో రిత్విక్‌గటక్ సినిమా 'అజాంత్రిక్' మెదులుతూనే ఉంది. సినిమా పిచ్చోళ్ళకు తప్ప సుబ్రహ్మణ్యం వంటి వాళ్ళకు ఘటక్ పేరు కూడా తెలిసే అవకాశమే లేదు.

బస్ అమ్మడం ఖాయమయింది. 'ఖదర్‌బాషా మనసు మనసులో లేదు. గళ్ళలుంగీ దించి క్రిందికి వదలి ఓనరువైపు చూస్తూ రెండు చేతులూ ఎత్తి నమస్కారం పెట్టాడు. డొక్కుబస్సు ఉంచుకొని ఏం చేస్తామని అంటాడు యజమాని. 'డొక్కుబస్సు' అనేప్పటికి బాషా గుండె బాధగా కొట్టుకొంది.

రేపు బస్‌ను కొత్తయజమానికి అప్పగించాలి. ఆ రాత్రి బాషా బస్సు దిగలేదు, అన్నం తినలేదు. స్టీరింగ్‌మీద తలవాల్చి రాత్రంతా అలాగే పడుకొన్నాడు. తెల్లవారి బస్సు అప్పగింత దృశ్యాన్ని రచయిత చాలా విశదంగా వర్ణించారు. కథాశిల్పంలో భాగమే ఇదంతా. క్లీనరు నీళ్ళందిస్తూ ఉంటే, అతను బస్‌నంతా సొంతంగా కడిగి శుభ్రం చేశాడు. అద్దాలు, లైట్లు, బాయ్‌నెట్, స్టీరింగ్ అన్నీ శుభ్రంగా కడిగి, తుడిచి, ఆరుమూర్ల పూలదండ తెచ్చి బస్సులోపల అద్దాలమీదుగా ఆ చివర నుంచి, ఈ చివరి వరకూ వేలాడదీశాడు. డ్రైవింగ్‌సీటులో కూర్చొని ఎదురుగా ఫ్రేములో బిగించిఉన్న వెంకటేశ్వరస్వామి, మక్కా మసీదు, ఏసుక్రీస్తు బొమ్మలకు కూడా మల్లెపూల దండలు అలంకరిస్తాడు. అయిదు సాంబ్రాణి కడ్డీలు వెలిగించి స్టీరింగ్‌కు ఒకటి, దేవుడి పటాలకు అటు యిటు రెండు కడ్డీలు గుచ్చి దేవుళ్ళకు దండం పెట్టుకుంటాడు.

ఈ వర్ణన చదువుతున్నపుడు ఒక దేశభక్తుణ్ణి ఉరికంబం ఎక్కించే ముందు ఉరితాడును, యంత్రాన్ని జైలరు పరీక్షించడం, ఖైదీని సన్నద్ధం చెయ్యడం వంటి అంశాలను సూక్ష్మవివరాలతో సహా చూపిన ఏదో సినిమా గుర్తుకు వచ్చింది.

బాషా కొత్తయజమాని ఇంటిముందు బస్సును విడిచి పెడతాడు.




కొత్తయజమాని బస్సుకు పూజలు చేయిస్తూ ఉంటే ఓరగా నిలబడి అన్నీ చూస్తూ ఉంటాడు. కొత్తయజమాని తనకు డ్రైవరు అవసరం లేదని చెప్పడంతో బాషా దిగులుతో మంచం పడతాడు. పాత యజమాని తన కొత్తబస్సుకు డ్రైవరుగా రమ్మని కబురుపెట్టినా వెళ్ళడు.

రాపూరు అడవిదారిలో పూనకం వచ్చిన మనిషిలాగా 4455 బస్సును వెదుక్కుంటూ వెళ్తున్న బాషాకు మసక చీకట్లో బస్సు ఎదురవుతుంది. డ్రైవరు తన సర్వశక్తులూ ఉపయోగించి బస్సును నిలువరించగలుగుతాడు బాషాకు తగులకుండా. ముందుటైర్లు రెండూ నేలమీద పడిపోయిన బాషా తలను స్పృశిస్తూ ఆగిపోతాయి కిర్రున శబ్దంచేస్తూ. బాషాకు, బస్సుకు మధ్య శిశువుకు, తల్లికి ఉన్న సంబంధం కథలో పాఠకులకు దృశ్యమానమవుతుంది. కథ ఇక్కడే ముగిసి ఉంటే అద్భుతమైన ముగింపు అనిపించేది. తర్వాత ఆ దృశ్యాన్ని వర్ణిస్తూ ఒకపేరా సాగదీశారు రచయిత. రచయిత కథ రాసి ముగించిన తర్వాత నిర్దాక్షిణ్యంగా కథ మొదలును, ముగింపును ఉత్తరించాలని చెహోవ్ కాబోలు అంటాడు. కేంద్రసాహిత్య అకాడమీ ప్రచురించనున్న 4455 ఇంగ్లీషు అనువాదంలో చివరిభాగాన్ని తొలగించి చాలా నాటకీయంగా అద్భుతంగా ముగించారు పొట్లూరి సుబ్రహ్మణ్యం.

పొరుగు నుడుల కవిత్వం

# సమకాలీన ఒడియా కవిత్వం

-డా.తుర్లపాటి రాజేశ్వరి
8093520819

ఒడియా మనకి పొరుగింటి భాష. సుసంపన్నమైన భాష. ఆధునిక ఒడియా సాహిత్యంలో కవితా ప్రక్రియను పద్మశ్రీ సచ్చిదానంద రౌత్‌రాయ్, సీతాకాంత మహాపాత్ర, రమాకాంత రథ్, బినోద చంద్రనాయక్, ఫణిమహంతి, ప్రసన్నకుమార్ పాతశాణి, కమళాకాంతపండా తదితరులు పరిపుష్టం చేశారు. విదేశాలలో ఆవిర్భవించిన 'ఇజమ్'లను ఆకళింపుకొని, వీరు కవిత్వంలో అనేక ప్రయోగాలు చేశారు. సమ కాలీనంగా సుమారు మూడు దశాబ్దాల కాలపరిమితిలో ఒడియా కవిత్వం కొంతవరకూ తెలుగు కవితాధోరణులలోనే పయనిస్తున్నట్లు చెప్పవచ్చు. మానవతావాదం, వామపక్ష భావజాలం, ప్రపంచీకరణ ప్రభావం పల్లె పట్టణాలలో సంస్కృతి విచ్ఛిన్నత, స్త్రీవాదం– ఈ విషయాలపై ప్రధానంగా ఒడియా కవిత్వం వెలువడింది.

నవతరం కవి కేదారమిశ్రా సమకాలీన కవిత్వం గురించి మాట్లాడుతూ "కవిత్వం కాల్పనికత నుండి బయటపడి సామాన్యులకి చేరువైంది. ఇంకా చెప్పాలంటే నేటికవిత అధోజగత్ సోదరులకి ప్రాతినిధ్యం వహిస్తోంది"అంటాడు.

దుర్గాప్రసాద్ పండా 'అనేక విషయాలు పేపర్లలో రాయరు' అనే కవితలో కొన్ని పంక్తులు:

*'కాగితం – సమూలంగా తుడిచిపెట్టుకుపోయిన ఊరి గురించి రాయదు!*
*శిశు మరణాల గురించి రాయదు!*
*వస్తువుల కొనుగోలులో జనం విషయమూ రాయదు!*
*గొప్పింటి పెళ్ళి ఊరేగింపుల్లో రెండుపక్కలా*
*నెత్తిమీద పెట్రోమాక్స్‌దీపాలు మోస్తూ నడిచే*
*అసహాయలైనమహిళల గురించి రాయదు!'*

జటాయు(రఘునాథ్ దాస్) మొదలుకుని రబీసింగ్, బ్రజునాథ రథ, హసేన్ రబిగాంధీ, సదాశిబదాస్, కుమారహసన్, కులమణి జెనా తదితరులు వామపక్ష భావజాలంతో, సమాజంలో స్వార్థపరుల కుట్రల నెదుర్కొనే క్రమంలో మనిషి న్యాయం కోసం చేసే పోరాటాలను కవిత్వంగా మలచారు. ఈ సాహిత్యాన్ని సాహిత్య విమర్శకుడు డా.గౌతమ్ జెనా 'నూతన సాధారణభేద' మని నిర్వచించాడు. సమాజంలో అసమానతలు –అట్టడుగు వర్గాల ప్రజల కన్నీటి గాథలు, భూమికోసం, భుక్తికోసం ఉద్యమించే మానవ దుఃఖాన్ని కుమారహసన్ కవిత్వీకరించారు.

కుమారహరన్ 'పగటివేషగాళ్ళు' కావ్యంలో కొన్ని పంక్తులు:

*"యాభై ఏళ్ళయి ఊళ్ళో ఈ పగటివేషగాళ్ళ నృత్యమే.*
*...............ముగిసేటట్లు లేదు.*
*అసలు ఈ తొడుగు వెనకాల*
*మనిషి ఉన్నాడో లేదో తెలీటం లేదు"*

శ్రీ అసుతోష్ ఫరీదా 'రక్తబర్ణబలీ' ఎరుపురంగు ఇసుక. 2000లో దేశపరి స్థితులను గురించి ఆలోచింపచేసే అనేక కవితలున్నాయి. ఇందులో 'ఎరుపురంగు ఇసుక' హృదయాన్ని స్పృశించే దీర్ఘకవిత. ఒడిసా బలియాపాల్‌లో కేంద్ర క్షిపణి తయారీకేంద్రం ఏర్పాటుకు ప్రజలలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమైంది. సముద్రతీర భూముల్లోని పచ్చటి కొబ్బరిచెట్లు, నదీముఖద్వారాలలో చేపలసంపద, వెదురువనాలు అన్నీ ధ్వంసమైపోతాయి. ఈ నేపథ్యంలో కవి బలియాపాల్‌ని ఉద్దేశించి వ్రాసిన కవిత సంవేదనాత్మకం.

ఒడియా కవిత్వంలో గ్రామాలలో వికాసం పేరుతో దోపిడీ. వ్యవసాయరంగం దెబ్బతిన్నవైనం, వాతావరణ కాలుష్యం, మానవీయ బంధాలు – నేపథ్యంలో కవిత్వం వస్తోంది. నీ ఊరు, నా ఊరు, నా చిన్నప్పటి గ్రామం, గ్రామం కథ. ఇలా పేర్లతో వెలువడిన కవిత్వంలో రాజకీయవేత్తల చేతుల్లో ఉన్న గ్రామం దీనస్థితిని, కవులు దృశ్యమానం చేస్తున్నారు. శ్రీ అజయస్వైన్ 'గ్రామం' కవిత ధ్వనిపూర్వకంగా సాగుతుంది. కవిత ఎత్తుకోలు ఇలా ఉన్నది.

"నా ఊళ్ళో ...... అన్నీ హృదయవిదారక దృశ్యాలే
అక్కడ దయానది ప్రవహిస్తోంది"

అక్కడ జరిగిన రక్తపాతానికి సాక్షి దయానది! నది తీరంలో నిర్దయ రాజ్యమేలుతోంది. కవి గ్రామం నదీతీరం దగ్గరే! నది అమ్మచీర అంచులాగ, సీతాకోక చిలుకలా వెన్నెలరేయి' 'తొంభై ఏళ్ళ అవ్వలాగ మర్రిచెట్టు' 'తులసికోటలాగ అమ్మ' 'వ్యాసపీఠంలాగ నాన్న' 'ఖుదురుకుళీ వ్రతం చేస్తున్న పూలకొమ్మలా ప్రేయసి!' కుటుంబ బంధాలను వ్యక్తులను వర్ణించటానికి చక్కటి ఉపమాసామగ్రి ఎంచుకున్నాడు కవి. బిష్ణుసాహు, సూర్యమిశ్ర, అభయనాయక్, ప్రదీప్ బిశ్వాల్, రమాకాంతమిశ్రా తదితరులు గ్రామం నేపథ్యంలోకవితలు రాస్తున్నారు. ఆదివాసీగ్రామాల చిత్రణ, గ్రామంయొక్క ప్రకృతి శోభలు, ప్రీతిధారా సామల్, సరోజ్, హృషీకేష్ మల్లికల కవిత్వంలో కనిపిస్తాయి.

'ప్రపంచీకరణ'ను ఒడియాలో 'జగతీకరణ' అంటున్నారు. 'ప్రపంచీకరణ' కారణంగా పల్లెల్లో కళరూపాలు దెబ్బతిన్నవైనం, మార్కెట్ శక్తుల విజృంభణ, డబ్బుతోనే జీవితం ముడిపడిందన్న ధోరణి, వైద్యం–విద్య ఖరీదు కావటం– వీటిని వస్తువులుగా స్వీకరించి అనేకమంది కవిత్వం వెలువరించారు.

'బిరజాబళ' కవిత 'బిశ్వగ్రామో' (విశ్వగ్రామం) అనువాదం చూడండి.

"సగం ముక్కలైన మట్టిగుర్రం / మట్టిని చీల్చుకుని బయటకు వస్తుంది.
పెద్దగా నవ్వుతూ/ మీ ప్రపంచీకరణగ్రామాన్ని/ అందంగా కన్పిస్తున్నానా?
మీ కళాత్మకతకు మంగళం పాడారు కదా!
కొత్తకొత్తగా ఎలా ఉంది జీవనం?"

ప్రపంచీకరణ విశ్వాన్ని విపణివీధిగా మార్చేసింది.

వ్యాపారంలో నీరు, భూమి, అడవి, శరీరం, భాష అన్నీ బందీ అయ్యాయి. ఈ విషయాన్ని సుచేతామిశ్రా 'బ్యబహృత' కవిలో చెప్పారు.

ఒడియా కవిత్వంలో స్త్రీ స్థితిగతులు, పురుషుల దురాగతాలను ప్రశ్నించడం 2000సం॥ నుంచి మొదలైంది. భర్తను దైవంగా భావించి, గుడ్డిగా ప్రేమించే ప్రేయసి చిత్రణకు కాలం చెల్లింది. అపర్ణామహంతి, రున్ను మహంతి మొదలగు కవయిత్రులు కుటుంబజీవనంలో మహిళలకు స్వేచ్ఛలేకపోవటం, అణచివేతపై ఎదురుదాడికి దిగారు. ఈ నేపథ్యంలో డా॥ గిరిబీలా మహంతి 'ఆదది', సుచేతా మిశ్ర 'సుహాసిని', 'అమ్మాయీ–రాతిదేవుళ్ళని ప్రేమించు' (అయస్కాంత) చెప్పదగినవి. సమకాలీన ఒడియా కవితలలో గృహహింసని కవయిత్రులు ప్రతీకాత్మకంగా, పురాణగాథలతో కవితాభాషలో వ్రాస్తున్నారు.

ఒడియా కవులు వివిధ విషయాలను కవితాంశాలుగా స్వీకరించి రచనలు చేస్తున్నా పెద్దపీటమాత్రం మట్టికీ, మనిషికే.

ఈ చిన్నవ్యాసాన్ని అజయ్‌ప్రధాన్ కవితాపంక్తులతో ముగించటం సముచితం!

'నేను వాళ్ళగురించే మాట్లాడుతున్నా
వారినడ్డంపెట్టుకునే రాజకీయ చక్రం తిప్పుతున్నారు
వాళ్ళకి దొరికేది – రెండే రెండు పైసలు!
రొట్టెముక్క–చిరిగిన ఫ్రాక్–కంబళి–మందులు–పోలిథిన్లు
ఇదే రాబడి--ఊరికే ఇస్తున్నట్లు! (మనిషి)

(26-11-2016 యానాం కవితోత్సవం – సమకాలీన భారతీయకవిత్వం సదస్సులో సమర్పించిన పత్రానికి సంక్షిప్తరూపం)

# 'తెనుగులెంక' సూక్తులు-20



*మన కాంధ్రత్వము ప్రాణము*
*తనువు సుమీ భారతీయ ధర్మము యావ*
*న్మనుజాభ్యుదయ ప్రవణత*
*యనుజా! విను వజ్రకవచమై దిటవొసగున్.*

**తుమ్మల సీతారామమూర్తి.**

నిషికి శరీరం ఎంత అవసరమో, ప్రాణం కూడా అంతే అవసరం. శరీరం లేకుండా, చలనహీనమైన ప్రాణం ఉన్నా ఆ బ్రతుకు దుర్భరమవుతుంది. కొన్ని భయంకరమైన జబ్బులుంటాయి. వాటిల్లో ఒకటి కోమా– ఏ వ్యక్తి అయినా కోమాలోకి వెళితే అతనిలో ప్రాణం ఉంటుంది. జీవించిన వాడికిందనే లెక్క. కాని శరీరావయవాలు పనిచేయవు. చేతనస్థితిలేని శరీరం శవంతో సమానమేకదా! అలాగే 'బ్రెయిన్‌డెడ్' అనే జబ్బుఉంది. ఈ జబ్బు వస్తే తాత్కాలికంగా మెదడు తప్ప అన్ని అవయవాలు పనిచేస్తుంటాయి. కొంత కాలం తరువాత అన్నీ ఆగిపోతాయి.

ఇంతకీ తాత్పర్యమేమిటంటే మనిషి అంటే పనిచేసే శరీరం ఉండాలి. దానితోపాటు ప్రాణంకూడా ఉండాలి. శరీరం, ప్రాణం ఉంటేనే మనిషి. మనిషి సక్రమంగా బ్రతకాలంటే శరీరానికి, ప్రాణానికి తగిన రక్షణ ఉండాలి. ప్రకృతిని, తనచుట్టూ ఉండే వాతావరణాన్ని తట్టుకునే రక్షణ లేకపోతే శరీరమో, ప్రాణమో, లేక రెండూనో అంతరిస్తాయి. కాబట్టి శరీరాన్ని, ప్రాణాన్ని రక్షించుకోవాలి.

మనం ఆంధ్రులం. అంతేకాదు, భారతీయులం కూడా. నేను ఆంధ్రుడనేకాని, భారతీయుడను కాదు అన్నా, నేను భారతీయుడనేతప్ప ఆంధ్రుడను కాదు అని ఒక ఆంధ్రుడన్నా అది సహేతుకమయింది కాదు. కేంద్ర సహాయం లేకపోతే ఆంధ్రప్రాంతం అభివృద్ధి చెందదు. కేంద్రం పక్షపాతంతో ఆంధ్రప్రాంతానికి సాయం అందించకపోతే ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోదు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెంది, ఒకప్రాంతం అభివృద్ధి చెందకపోతే అది పక్షవాతంతో సమా నమే. కాబట్టి ఆంధ్రులు భారతీయులం అనుకోవాలి. భారతీయులు మనలో ఒకరు ఆంధ్రులు అని భావించాలి. పరస్పర సహకారం, స్నేహశీలత, సోదరభావం ఉంటేనే రెండూ ప్రగతిని సాధిస్తాయి.

ఆంధ్రులు సుఖంగా ఉండాలి. భారతీయులందరూ సుఖంగా ఉండాలని అనుకోవాలి. ఆందుకు తమ ప్రాంతంతోపాటు అన్ని ప్రాంతాలూ ప్రగతిని పొందడానికి తోడ్పడాలి. అలాంటి అభిప్రాయం కలిగి ఉంటేనే అది వజ్రకవచంగా మన రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడు తుంది. అలాకాకుండా 'నేను' అని సంకుచిత స్వభావంతో వ్యవహ రిస్తూ, అందరితో ఘర్షణ వైఖరిని ప్రదర్శిస్తే మొదటికే మోసం వస్తుంది. అందుకే తుమ్మల "మనకు ఆంధ్రత్వం ప్రాణం వంటిది. భారతీయ ధర్మం శరీరం వంటిది. భారతీయులందరూ సుఖంగా ఉంటేనే మనంకూడా సుఖంగా ఉండగలం. అందరూ సుఖంగా ఉండాలనే భావమే మనను వజ్రకవచంగా కాపాడుతుంది" అన్నారు.

# బరంపురం(ఒరిస్సా)లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం





బరంపురం ఆంధ్రభాషావర్ధినీ సమాజం ప్రాంగణంలో ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథి: సాహితీవేత్త బమ్మిడి సుబ్బారావు, డా॥తుర్లపాటి రాజేశ్వరి, రాజాన సూరబ్బాయి, జామి శ్రీనివాస రావు, టి.శారద, డా॥ ఆర్ధి రఘునాధవర్మ, ఎ.రవికుమార్ గుప్తా, పోలాకి శ్రీరామమూర్తి, డి.వీరబ్రహ్మం, న్యాయపతి లక్ష్మణరావు, శిల్లా జగన్నాధరావు మొ॥పాల్గొన్నారు. తెలుగు అమ్మాయిలు పోతన, వేమన పద్యాలను, పాటలను పాడారు.

# చిత్తూరులో మాతృభాషా దినోత్సవం



తిరుపతిలో చిత్తూరు జిల్లా రచయితల సంఘం వారు అంత ర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఆముదాల మురళి అష్టావధానాన్ని నిర్వహించారు. తెలుగులోనే పాఠశాల విద్యను బోధించాలని వక్తలంతా కోరారు. ముఖ్య అతిథి అరసం రాష్ట్ర కార్యదర్శి శ్రీ సాకం నాగరాజ. యువశ్రీ మురళి, పేరూరు బాల సుబ్రహ్మణ్యం, ముని సుబ్రహ్మణ్యం మున్నగువారు పాల్గొన్నారు.

# తరువాతి తూర్పుగాంగులు

స్థపతి
సెల్ : 98485 98446

ప్పటి ఒడిషారాష్ట్రంలోని దక్షిణ జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలతో కలిసిన కళింగాంధ్ర ప్రాంతాన్ని త్రికళింగమని పిలిచారు. ఈ ప్రాంతాన్ని క్రీ.శ. 11వ శతాబ్ది నుంచి అనంతర గాంగులు లేక తూర్పుగాంగులు అనే రాజులు పాలించారు. వీరు క్రీ.శ.1038 నుంచి 1327 వరకూ రాజ్యాన్నేలారు. ఈ రాజవంశంలో మూడో వజ్రహస్తదేవుడు మొదటివాడు. అయితే ఇతడు మరియు తరువాతి రాజుల శాసనాల్లోని వంశావళి ప్రకారం, గుణమహార్ణవుడు గాంగవంశ మూలపురుషుడు. ఇతని కుమారుడు వజ్రహస్తుడు. ఇతని ముగ్గురు కుమారుల్లో రెండో కొడుకుకు పుట్టిన రెండోవజ్రహస్తుడు; ఇతనికి రెండో కామార్ణవుడు, రెండో గుండమరాజు, మధుకామార్ణవులు అనే ముగ్గురు కుమారులు. వీరిలో రెండో వాడైన కామార్ణవునికి, అతని భార్య వైదుంబవంశానికి చెందిన రాణి వినయ మహాదేవికి మూడో వజ్రహస్తుడు జన్మించాడు. ఇతడు క్రీ.శ.1038లో పట్టాభిషిక్తుడై కళింగ గాంగరాజ్యాన్ని స్థాపించాడు. మూడో వజ్రహస్తుని తరువాత వరుసగా అతని కొడుకు రాజ రాజదేవుడు (క్రీ.శ.1078), అనంతవర్మచోడగాంగులు (క్రీ.శ.1152), కుమార్ణవుడు (క్రీ.శ.1152 -56), రాఘవుడు(క్రీ.శ.1156-1170), రెండో రాజరాజదేవుడు (క్రీ.శ.1170-1190),రెండో అనియంక భీముడు(క్రీ.శ.1190-98), మూడోరాజరాజు(క్రీ.శ.1198-1211), మూడో అనియంక భీముడు(క్రీ.శ.1211-1238), మొదటి నరసింహుడు(క్రీ.శ.1238-1263), మొదటి భానుదేవుడు (క్రీ.శ.1263-1278),రెండో నరసింహ దేవుడు(క్రీ.శ.1278-1305), చివరగా రెండో భానుదేవుడు (క్రీ.శ.1305-1327) పాలించారు. తరువాత కళింగాన్ని సూర్యవంశ గజపతులు పాలించారు.

కళింగాన్ని పాలించిన పదముగ్గురు రాజులూ వారి శక్తియుక్తులు, విక్రమ, పరాక్రమాలు, పాలనాదక్షత, చేసిన యుద్ధాలు, వశపరచుకొన్న భూభాగాలను బట్టి కొన్ని బిరుదులను పొందారు. ఖచ్చితమైన పాలనా సం॥లు కలిగిన మూడో వజ్రహస్తునితో మొదలైన బిరుదులు, రానురాను వాటిసంఖ్య పెరిగిందనే చెప్పాలి.

మూడోవజ్రహస్తుడు **త్రికళింగాధిపతి, అనంతవర్మ, పరమ మాహేశ్వర, పరమభట్టారక, రాజాధిరాజ**

**త్రికళింగాధిపతి**

**రాజాధిరాజని**

**అనంతవర్మ**

**త్రికళింగాధిపతి, పరమ మాహేశ్వరుడు, పరమ భట్టారకుడు, మహారాజాధిరాజు, దేవేంద్రవర్మ**

**పరమ మాహేశ్వర, పరమ భాగవతుడని**

**విక్రమగంగు, ప్రతాపగంగు, నవనవీతి సహస్ర కుంజరాధీశ్వరుడు, త్రికళింగాధిపతి, మహారాజాధిరాజ, రాజపర మేశ్వం**

**అనంతవర్మ, జాలేశ్వర, అనంతవర్మ మధుకామార్ణవ, రాజరాజ దేవుడు**

**అనంతవర్మదేవి దాస రణరంగ రాఘవ చక్రవరి**

**అనంతవర్మదేవర**

**అనంగ భీముడు**

**అనంతవర్మ**

త్రికళింగనాధుడని

'ద్రుత జిత విలసద్వేంగీ భూమండలుడు' త్రయీవసుంధరాసముద్ధరణుడు, త్రికళింగేశ్వరుడు, అనంతవర్మ రావుతదేవుడు, అనంత భీమరావుతు, అనియంక భీవరసన్నిప హరిపదప్రియరావుతాఖ్యుడనే

అనంతవర్మ వీరనారసింహదేవుడు, వీరశ్రీనారసింహరావుతు దేవర, యవనావనీ వల్లభుడు

అనంతవర్మ

ప్రతాపవీర భానుదేవుడని, వీరభానుదేవుడని

ప్రతాప వీరనరసింహదేవుడని, ప్రతాప వీర శ్రీనరసింహదేవుడనీ, అనంతవర్మ ప్రతాప వీరశ్రీనరసింహ దేవుడనీ, ప్రతాప వీరశ్రీనరసింహరావుతుదేవర

గజపతిప్రతాపవీరనరసింహదేవ మహారాజు, గజపతి పెదనరసింహదేవరాజు, గజపతి నివహాపతి వీరనరసింహదేవ రాజని

నిశ్శంక భానుదేవుడని, ప్రతాప వీర నిశ్శంక భాను దేవుడనీ, గజపతి ప్రతాపవీర నిశ్శంక భానుదేవుడనీ

◆

కవిత

## సంపద

—ఎస్. కాశింబి,



తెలుగులోనే చదువు–తెలుగులోనే బ్రతుకు–తెలుగుతోనే వెలుగు

అమ్మనుడిలో విద్యాబోధనతోనే ఆర్థిక ప్రగతి–
ప్రజల భాషలో పాలనతోనే ప్రజాస్వామ్య సుస్థిరత

# అమ్మనుడి
# భాషా దినోత్సవ సంచిక

ఆధారపడినట్లు అనిపించదా? "కులాలు, స్త్రీ అంటరాని తనం ఇలాంటి విషయాల్లో బౌద్ధం ఎంత ప్రగతిశీల ధృక్పథంతో ఉందో రాజగోపాలరావుగారు చక్కగా వివరించారు'' అంటున్నారు గోవర్ధన్‌గారు. సరళంగా, సుబో ధకంగా దీనిని అర్థంచేసుకోవటం కష్టం. నేను వేదపండితుణ్ణి, ఉపనిష త్పారశీలినికాను. యజుర్వేదంలో శతరుద్రీయమని ఒక స్తోత్రం ఉంది. ఇది నమకం, చమకం అని రెండు భాగాలు, సమస్తవృత్తుల సమస్త చిహ్నాల్' నీవే నీవే అని శివుణ్ణి స్తుతించటం నమకంలో ఉంది. మరి కులవివక్ష ఎక్కడ ఉంది? యజుర్వేదాన్ని కూడా బౌద్ధమతమే ప్రభా వితం చేసిందంటారేమో! వడ్రంగ, కమ్మరి, కుమ్మరి, రథకారుడు, బాణకారుడు, చర్మకారుడు, శ్వపచుడు నీవేనీవే అని కదా నమకంలో ఉంది. "విద్యావినయ సంపన్నో బ్రాహ్మణోగవి హస్తిని శునిచైవ శ్వపా కేచ పండితాస్సమదర్శినః" అనేకదా భగవద్గీత ఘోషిస్తున్నది. పుస్తకా లలో ఉంటే ఏం ప్రయోజనం?! ఆచరణలో లేకపోయిన తరువాత, గురువులు, పెద్దలు అట్లా నడచుకోకపోయిన తర్వాత! అని వితర్కించ వచ్చు. ఇది సర్వకాలాలలోనూ, సర్వమతాలలోనూ, సర్వ సమాజాల లోనూ అఘోరిస్తున్నదే. ఇక స్త్రీల విషయమై బౌద్ధమతం ప్రగతిశీల దృక్పథం ప్రబోధిస్తున్నదని శ్రీ రాజగోపాలరావుగారు సిద్ధాంతీకరించి

'నడుస్తున్న చరిత్ర' ఒక అమూల్యమైన మాసపత్రిక. అతీతం లోని భారతి మాస పత్రిక వలెనే సాహిత్యవరివస్యలో కొంత కాలం మనుగడ సాగించి తరించింది. ధనా భావం సాహిత్య పత్రికలకు ఒక శాపం. అందువల్ల కాలగమనంలో ఈ రెండూ తెర మరుగు అయినవి. 'నడుస్తున్న చరిత్ర' నడిచి నంతకాలం, కవిగా సమీక్షకునిగా 'భారతి'ని అభిమానించిన విధంగానే అభిమానించాను. వాని వెలితిని అందరిలాగే నేనూ సైచలేక పోయినాను..

పట్టువిడవని విక్రమార్కునిలా సామల వారు 'అమ్మనుడి' మొదలెట్టి, పైనచెప్పిన విషాదాంతికకు ముగింపు పలికారు. ఇది స్వాగతార్హమైన సంఘటన.

'అమ్మనుడి' ఒక ఉద్యమ పత్రిక. తెలుగు భాష కలకాలం మనాలని, దొరతనంవారి గుర్తింపుపొంది బోధనామాధ్యమంగా అన్ని స్తలాల విద్యాలయాల్లో స్వీకృతం కావాలని లక్ష్యంగా పెట్టుకొన్న పత్రిక. దీనికే పరిమితం కాకుండా సాహిత్య సర్జనకూ, విమర్శకూ ఊత మిచ్చే దృఢసంకల్పంతో ఇటీవల బాట పట్టింది.

'నడుస్తున్న చరిత్ర'లో బౌద్ధంపై సాధి కారతగల కీ.శే.రాజగోపాలరావు గారి వ్యాసాలు ప్రచురితమైనవి. అలాగే వివిధ తెలుగు మాండలికాల్లో పురుడుపోసుకున్న కథలు – ఇవి మున్ముందు పుస్తక రూపంలో రాను న్నాయి. ఇది మరొక తీపి కబురు. మరి కవితలు! సాహితీ ప్రియులని అలరించేవి ....ఎన్నో కాకపోయినా కొన్ని. ఈ వేళ 'నానీ

–గజానన్ తమన్,

◆◆◆

అమ్మనుడి ఫిబ్రవరి పత్రిక అందినది. సంతోషం. ఉప్పల నరసింహంగారి వ్యాసం చాలా స్వాభిమానాన్ని కలిగించినది. కీ.శే. రాజీవ్‌దీక్షిత్ గారి గురించి ఇచ్చిన సమా చారం బాగుంది. అయితే వారి ప్రసంగాలు తెలుగులోకి అనువదించి ప్రచురిస్తే ఇంకా ఉపయోగంగా భావిస్తున్నాను. శ్రీ నాగిరెడ్డిగారి 'మన రాజులు' శీర్షిక చాలా బాగుంటున్నది.

చలసాని నరేంద్రగారి వ్యాసం సర్వత్రా అభిలషించే విషయాలు, తెలిసినవి తెలియ నివి వ్రాసారు. కాని, దేశప్రధాని Apps

త్రిపురమల్లు పున్నారావు





తెలుగుజాతి ట్రస్టు ప్రచురణం
పుటలు : 254
వెల : రు.200/–లు

**మీరు చదివారా? చదవకపోతే, వెంటనే చదవండి.**

రెండు తెలుగు రాష్ట్రాలకు బయటి రాష్ట్రాలలోని తెలుగువారి గురించి ఎన్నో విశేషాలు తెలుసుకోండి. తెలుగు సమాజ పరిశోధకుడు, నిరంతర అన్వేషి **స.వెం.రమేశ్** వ్యాసాల సంపుటి.

**'ఎల్లలు లేని తెలుగు'**

పుస్తకం కావలసినవారు రు.200/–లను ఎం.ఓ గాని, బ్యాంక్ డ్రాఫ్టు గాని పంపాలి. సొమ్ము చేరిన వెంటనే పుస్తకాన్ని కొరియర్ ద్వారా గాని రిజిస్టర్డు బుక్‌పోస్టుగా గాని పంపగలము. చిరునామా, ఫోన్ నెంబరుతో సహా తెలియపరచాలి.

డా॥సామల లక్ష్మణబాబు, ట్రస్టీ, తెలుగుజాతి (ట్రస్టు), 8–386, జీవక భవన్, అంగలకుదురు, తెనాలి–522 211, ఫోన్ : 94404 48244

హైదరాబాదులో : నవోదయ బుక్‌హౌస్, ఆర్యసమాజ్ ఎదురు సందు, కాచిగూడ క్రాస్‌రోడ్స్ దగ్గర, ఆర్ట్స్ అండ్ లెటర్స్, ఇందిరాపార్క్ క్రాస్‌రోడ్స్ వద్ద లభించును.

# నిజమైన అక్షరాస్యతకు తొవ్వ ఇదీ....

-డా॥చుక్కా రామయ్య

*హైదరాబాదులో నిరంతర వయోజనవిద్యా ప్రోత్సాహక సంస్థ (స్పేస్) మరియు రాష్ట్ర వయోజన విద్యావనరుల కేంద్రం(ఎన్.ఆర్.సి) కలిసి నిర్వహించిన 'ఆచార్య రావెళ్ళ కృష్ణారావు' మూడవ స్మారకోపన్యాసాన్ని డా॥చుక్కా రామయ్య ఇచ్చారు. ఆ పూర్తిపాఠాన్ని ఇక్కడ ఇస్తున్నాము. విద్యారంగంమీద-ముఖ్యంగా వయోజన విద్యపై ఆసక్తిగలవారికి ఈ ఉపన్యాసం ఎంతో ఆలోచనను కలిగిస్తుంది. -సం॥*


డా॥చుక్కా రామయ్య

**'స్కూలును మూసివేయడాని కోసం ఐఏఎస్ ఆఫీసర్లు అవసరం లేదు. తెరిపించడానికి ఐఏఎస్ ఆఫీసర్లు కావాల'**



**పుస్తకంలో ఉన్నది చెప్పడానికోసం నువ్వు అవసరం లేదు. వయోజనకేంద్రంలో అక్షరాలు చెప్పే అవసరం లేదు. వాని యొక్క సమాజంలోకి నువ్వు బోయి, వాని కల్చర్ నువ్వు అర్థం చేసుకున్నట్లైతే అప్పుడు ఆ అభ్యాసకుడు నీ తరగతిలో కూర్చుంటాడు.**

అధికారులకు బేజా ఉంటది కాని జీవితం తెలియదు. అవి అర్థం చేసుకునే చదువు కావాలి. వయోజనులకు జీవనం ముఖ్యం.

వయోజన విద్యలో అభివృద్ధి సాధించడానికి అఫీషియల్ ముద్ర పనికిరాదు. వయోజన విద్యాకేంద్రం నడిపేవారికి అక్కడి కల్చర్ తెలిసి ఉంటేనే ఆ వయోజన కేంద్రం ఉంటది. దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత మన రాజకీయనాయకులకు ఎన్నికల మీదే గాని నిర్మాణాత్మక కార్యక్రమాలమీద దృష్టి అంతగా లేదు. అధికారులకు వదిలిపెట్టారు. అధికారులకు కల్చర్‌తో పనిలేదు. నేడు ప్రభుత్వం అధికారులకు ఈ కార్యక్రమాన్ని అప్పగించడం వల్లనే పరిస్థితి ఇట్లా ఉంది. కాబట్టే ఈనాటి వరకు తెలంగాణలో అక్షరాస్యత 67 శాతం మాత్రమే ఉంది. అది పెరగదు. దీనిని పెంచడం అధికారుల వల్ల

మా దేశంలో గోదావరి కాలువలు లేవు. ఏమొచ్చినగాని కుషి భూములే. ఆ కుషిభూముల్లో గూడ అప్పుడు మేం పండించేది సజ్జలే. తినేది సజ్జ గట్క. సజ్జ తరువాత డబ్బులెక్కువ ఎక్కడ అన్న ఆలోచనతో వేరుసెనగ వచ్చింది. ఆ తరువాత ఆమదాల పంట వచ్చింది. ఇంతకంటే పైస లెక్కువ ఎక్కడ అని చూసి, మిరపకాయ వేశాడు. ఆ తరువాత ఇంకా ఎక్కువ పైసలు ఎక్కడ అని ఆలోచించాడు. పత్తి వేశాడు. ఈ మార్పుకు కారణం కొంత చదువే. కాబట్టి తెలంగాణ లోపట వ్యవ సాయం ఎట్ల ఉండేదో తెలియాలి. వయోజన విద్య ప్రచారంలోకి రావాలంటే పాఠకులకు, ఉపాధ్యాయునికి సామాజిక స్పృహ కావాలి. సామాజిక స్పృహ ఉంటేనే వయోజన కేంద్రం నిలబడుతుంది. నడిపేవారికి ఇక్కడి వ్యవసాయం గురించి తెలిసిన మనిషి కావాలి. పాలేరుల జీవితాలు తెలియాలి. గ్రామాలయొక్క పరిస్థితి తెలిసిన మనిషి కావాలి. పోరాటాలు చేసిన మనిషి కావాలి. అప్పుడే మన వయోజన కేంద్రాలు పనిచేస్తాయని చెప్పగలను.

ఈ నాడు ఎక్కడన్నా ఈ దిశగ పని జరిగిందా అంటే కేరళలో జరిగింది. ఎందుకు కేరళలో జరిగింది? ఎందుకు తెలంగాణలో జరగలేదు? ఒకపారి ఆలోచించండి. కేరళలో క్రిస్టియన్ మిషినరీలవల్ల అక్షరాస్యత పెరిగింది. క్రిస్టియన్ మిషినరీ ప్రచారం అంతా అక్షరంతో జరిగింది. వాళ్లు అక్షరజ్ఞానం ఉంటేనే వాళ్ల మత ప్రచారం జరుగుతది అని గ్రహించారు. హిందూ మత ప్రచారం ముఖతా జరిగింది. క్రిస్టియన్ మత ప్రచారం అంతా అక్షరంతో జరిగింది. **ఎక్కడైతే పుస్తకం చదవవలెనని వస్తదో అక్కడ లిటరసీకూడా వస్తది. ఒకసారి మీరు ఆలోచించండి. జపాన్. జపాన్‌లో వందశాతం అక్షరాస్యత ఎట్లా వచ్చింది. బౌద్ధం వల్ల, బౌద్ధమత ప్రచారం అంతకూడా ప్రశ్నించే తత్త్వంతో వచ్చింది. కేవలం పుస్తకాల ద్వారా వచ్చింది. అందువల్లే అక్కడ పెద్దల చదువు వయోజన విద్యాకేంద్రాల ద్వారా రాలేదు. స్వతహాగా వచ్చింది. ఆ మతం వాళ్లని చదువులోకి తెచ్చింది. జపాన్లో వందశాతం అక్షరాస్యత కేవలం మతంలోని ప్రశ్నించే తత్త్వంతో వచ్చింది. థాయిల్యాండ్, మలేసియా .....ఎక్కడ బౌద్ధం ఉన్నదో అక్కడ లిటరసీ కూడ వచ్చింది.** అంతే కాదు పక్కనే ఉన్న శ్రీలంకలో బౌద్ధం ఉన్నది. ఆ మతం వల్ల అక్కడ లిటరసి వచ్చింది. అంతే కాదు ఎక్కడైతే ప్రశ్నించే తత్త్వం ఉన్నదో అక్కడ లిటరసీ ఉన్నది అని చెప్పవచ్చు.

ఆ మతం ప్రశ్నించే తత్త్వం నేర్పింది. హిందూమతం విధేయత నేర్పింది. ఏ దేశంలో అయితే విధేయత ఉంటుందో అక్కడ మనుషులను అయ్యగారి కింద ఉంచడానికి ఉపయోగపడింది. ఎక్కడైతే ప్రశ్నించడాన్ని మనం అణగతొక్కుతామో, అక్కడ లిటరసీ పెరగడం జరగదు. తెలంగాణ లోపట ప్రశ్నించే తత్త్వం ఉన్నంత వరకు లిట

# మన న్యాయస్థానాల్లో తెలుగు అమలు తీరుతెన్నులు

,
9394489263

మిగిలిపోయింది. తెలుగుభాష న్యాయస్థానాల్లో వినిపించడమే పాపంగా ఉంది. ఎక్కడో ఓ చోట మెరుపులా మెరిసి తక్షణం మాయమై పోయి, కోర్టుకెళ్లిన సామాన్యుణ్ణి వెక్కిరిస్తుంది. భారతంలో కర్ణుని చావుకు కారణాలు అనేకం అన్నట్లు ఈ పరిస్థితికీ అనేక కారణాలున్నాయి.

**అమలుకు నోచుకోని చట్టాలు**

అసలు రాజ్యాంగంలోని 343,345,348 అధికరణలు ప్రాంతీయ భాషల ప్రాధాన్యతను వివరిస్తున్నాయి. 1974 ఏప్రిల్ నుంచి అమలులోకి వచ్చిన నేర శిక్షాస్మృతి (క్రిమినల్ ప్రొసీజర్ కోడ్) ప్రకారం, 137వ నిబంధన పౌరశిక్షాస్మృతి (సివిల్ ప్రొసీజర్ కోడ్) ప్రకారం తెలుగును జిల్లా నుంచి అన్ని కింది న్యాయస్థానాలలోనూ రాజ్యాంగ బద్ధంగా అమలు చేయవచ్చు. కానీ ఏమాత్రం మన మాతృభాష అమలుకు నోచుకోలేదు. న్యాయాధికారులకూ కనికరం కలగలేదు. ఆ తర్వాత ప్రభుత్వం 1962లో ఒక జి.ఓ.ను, 1965లో మరో జి.ఓ.ను తీసు కొచ్చింది. కానీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లయింది. 1974,1980లలో మళ్లీ ఉత్తర్వులు వెలువడ్డాయి. దాంతో 1980ల నుంచి తెలుగునేలపై అక్కడక్కడా మిణుకుమిణుకు మంటూ న్యాయ స్థానాల్లో తెలుగు కనిపిస్తుంది. ఆ భాషా వెలుగు అరిపోకుండా కాపాడాల్సిన బాధ్యత న్యాయనిపుణుల మీద, ప్రభుత్వాల మీద ఉంది.

**ఆశలు రేపని తీర్పులు!**

ప్రయత్నించినా అందని ఫలితాలు

అవరోధాలు కాని అడ్డంకులు

ఆశలతో సూచనలు

◆

## తెనాలిలో మాతృభాషా మాధ్యమ వేదిక కార్యక్రమం





మాతృభాషామాధ్యమ వేదిక పిలుపు మేరకు తెనాలిలో తెలుగుభాషోద్యమ సమాఖ్య కార్యకర్తలు ఫిబ్రవరి 21న ఊరేగింపుగా వెళ్ళి, ముఖ్యమంత్రిగారికి ఉద్దేశించిన వినతిపత్రాన్ని తెనాలి ఆర్.డి.ఓ.గారికి అందజేశారు. డా॥సామల లక్ష్మణబాబు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీయుతులు బొల్లిముంత కృష్ణ, పొత్తూరి నాగేంద్రం, డా॥ పి.యస్.వల్లభమూర్తి, చందు నాగేశ్వరరావు, భీమిరెడ్డి నరసిరెడ్డి, డా॥ వేమూరి శేషగిరిరావు, డా॥ కొత్త శివరామకృష్ణ ప్రసాదు, కొడాలి శివయ్య, కోడూరు మల్లిఖార్జున రావు, యఱ్ఱంశెట్టి హనుమంతరావు, వి.యస్. బ్రహ్మేశ్వరరావు, టి.కోటేశ్వరరావు, డా॥ జంగా వెంకటరెడ్డి, డా॥అచ్యుత ప్రభాకర బాబు, డా॥సామల శివరామకృష్ణ, సోమరౌతు నాగేంద్రయ్య, డి.లక్ష్మీకాంతారావు, బొమ్మదేవర వెంకటేశ్వర రావు, అడపా వెంకట లక్ష్మీసంపత్ నాయుడు, వాకా పేరిరెడ్డి, కోడూరు సాంబశివరావు, ఇ.ఎల్.వి.అప్పారావు, గాజుల వెంకయ్యనాయుడు.

**అభివృద్ధి చెందిన దేశాలన్నింటిలోనూ మాతృభాషామాధ్యమంలోనే పాఠశాల విద్య**

# హింస, వేధింపుల నుండి మహిళలకు స్వాతంత్ర్యం ఎప్పటికి ?

-చలసాని నరేంద్ర




అంశంపై అభిప్రాయం చెప్పే ప్రయత్నం చేస్తే “ఆ సంగతి నీకెందుకమ్మా, నీ






మహిళా పార్లమెంటు ప్రారంభ సభాదృశ్యం : దలైలామా, ముఖ్యమంత్రి, స్పీకర్. ప్రసంగిస్తున్న లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్

ශ్రద్ధాంజలి





అధ్యాపకుడు, గ్రంథ రచయిత, సాహితీ విమర్శకుడు, నటుడు,

## కరణం సుబ్బారావు గారు కనుమరుగయ్యారు

పిల్లలే మన
అమూల్య సంపద–
పిల్లల వికాసమే జాతి వికాసం!

ఆంగ్ల మాధ్యమం అనర్థం
ఆంగ్లం అవసరం!

పేదలైనా ధనికులైనా
సొంతభాషలోనే
ప్రాథమిక విద్య!

'చలసాని ప్రసాద్ లేఖలు'




'జ్ఞాపకాలే ఊపిరిగా వెలుగు జాడను వెంబడిస్తూ'



'శెట్టి సమయాలు'




'డార్విన్-బుద్ధుడు-అంబేద్కర్'




'చిట్టిమనసులు'




'భ్రమల్లేని భావుకుడు'




'రాధేయ జీవితం-కవిత్వం'




'గ్రంథాలయకల్పవృక్షం'




'జాంపండ్లు'




'చంద్రవర్షం'




'పోతన భాగవతము-ప్రతీకాత్మక సౌందర్యము'




**'రాళ్ళపల్లి సుందరం రచనలు'** తెలుగు ఆచార్యులు, భాషాశాస్త్రజ్ఞులు, రచయిత డా.ఆర్వీ యస్ సుందరంగారి వంద రచనల వివరణాత్మక సూచి. పుటలు: 72, వెల: రు.50/, ప్రతులకు: ప్రొ. ఆర్.వి.యస్.సుందరం, 498, చిత్రభాను రోడ్, కువెంపు నగర్, మైసూరు-570 023. సెల్: 09844015759.




Owned, printed & published by Samala Lakshmana Babu (9440448244) and printed at Sri Mahalakshmi Offset Printers, 16-7-20, Veera Raghavulu Street, Sharabu Bazaar, Tenali, Guntur Dist. and published from 8-386, Jivaka Bhawan, Angalakuduru Post, Tenali Mandal, Guntur Dist. - 522211. Editor: Dr. SAMALA RAMESH BABU (9848016136)
RNI-APTEL/2015/62362

# మాతృభాషా మాధ్యమంపై మేధోమథనం

## ఉద్యమించాలని తెలంగాణ మేధావుల నిర్ణయం





ఫిబ్రవరి 25న కొంతమంది ఔత్సాహికుల ఆధ్వర్యంలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాతృభాషా మాధ్యమంపై చర్చా సమావేశం జరిగింది. వివిధ రంగాల నుండి వచ్చిన వక్తలు తమ అభిప్రాయాలను తెలుపుతూ మాతృభాషా మాధ్యమ ఉద్యమం అనేక రంగాలవారిని కూడగట్టుకొని ఉమ్మడి విద్య, వైద్యం, పాలన అన్నింటా ప్రజల ఉమ్మడి భాషను మాధ్యమంగా తీసుకొని ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ప్రస్తుత సమస్యలూ, ముందున్న సవాళ్ళూ, రేపటి కార్యాచరణ గురించి చర్చించారు.

సమావేశం చాలావరకు ప్రస్తుత పరిస్థితులలో ఇంగ్లీష్ మీడియం అమలు, దానినుండి వస్తున్న ప్రతికూల ఫలితాలు, ప్రత్యేకంగా ఇంగ్లీషు మాధ్యమంతో బడి మానేసే విద్యార్థుల సంఖ్య పెరుగుదలపై చర్చ సాగింది. తమ మాతృభాష కాని ఇంగ్లీష్‌లో బోధనవల్ల పిల్లల్లో విషయావగాహనపై పట్టు రావడం లేదు. ఏమీ అర్థంకాని అయోమయ పరిస్థితులలో పిల్లలుంటున్నారు. ప్రస్తుత ఇంగ్లీష్ బోధనాపద్ధతి వలన ఇంగ్లీష్‌ను సరిగా నేర్చుకున్న దాఖలాలు కూడా లేవు అన్నారు. తెలుగు పిల్లలు అటూ ఇటూ కాకుండా రెంటికీ చెడినవారయ్యారు. పరిస్థితులు దిగజారాయి. ఇది రాష్ట్ర సమస్యే కాదు, దేశ సమస్య. ప్రపంచ దేశాల సమస్య కూడా అని అంటూనే ఇంగ్లీష్ బోధనా పద్ధతి అమలును, వ్యవస్థను పునఃసమీక్షించాలి అని అభిప్రాయపడ్డారు. మాతృభాషలో విద్యాబోధన అంటే ఇంగ్లీష్ వద్దు అని చెప్పడం కాదు. దాని అవసరం మేరకు నేర్చుకుంటే చాలునని, బహుభాషలు నేర్చుకోవడం వలన ముప్పేదీ లేదు కాబట్టి ఇంగ్లీష్‌ను నేర్చుకోవడానికి, నేర్పడానికి ఓ ప్రత్యేక పద్ధతిని అవలంబించాలని పేర్కొన్నారు. అయితే అది పాఠశాలలో బోధనామాధ్యమంగా వుండకూడదని వారంతా అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వున్న ఇంగ్లీష్‌పై మోజు, ఇంగ్లీష్ నేర్చుకుంటేనే ఉపాధి అవకాశాలు వుంటాయనే భ్రమలను తొలగించివేయడానికి మనం కలిసికట్టుగా పూనుకోవాలని అన్నారు. ఉపాధిని స్థానిక వనరులతో మనమే సమకూర్చుకునేలా మన ప్రణాళికలను మార్చాలన్నారు. ఈ మార్పులు స్థూల జాతీయోత్పత్తిలో తెలుగూ ఇతర భారతీయ భాషల తోడ్పాటుకు సంబంధించిన గణాంకాల ఆధారంగా ఆర్థిక వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. మాతృభాషలో విద్యాబోధన వల్ల మానవ వనరులు పుష్కలంగా పెరిగే అవకాశం వుండడంతోపాటు ఉపాధిని మనకు మనమే సమకూర్చుకోవచ్చని స్పష్టం చేశారు.

చర్చ చాలా లోతైన అంశాలలోకి సాగింది. విద్యావిధానంలో వ్యవస్థీకృత మార్పులను తీసుకురావాలని, సిద్ధాంత రీత్యా మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని నినదిస్తుంటే ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజలు కొందరు కోరుకుంటున్నారనే మిషతో ప్రజలకు ఏంకావాలో ప్రభుత్వమే నిర్ణయించి, కేవలం డిమాండు-సప్లయ్ విధానాలను అనుసరిస్తున్నదని, ఇది సమంజసం కాదని, ప్రస్తుత సమస్యలన్నింటికీ అంతర్జాతీయ ద్రవ్యనిధి, బహుళజాతి వాణిజ్య సంస్థలూ ప్రపంచబ్యాంకు మొదలైనవాటి కట్టడులే కారణమని అన్నారు. సరైన విద్యావిధానం కోసం పోరాడే వివిధ విద్యార్థి సంఘాలను, ఇంకా ఇతరేతర సంఘాలను కలుపుకొని మాతృభాషా మాధ్యమ ఉద్యమాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకుపోవాలని, ప్రభుత్వ విధానాలను మార్చే దిశగా ఈ ఉద్యమం సాగాలని నిర్ణయించారు.

ఈ సమావేశంలో తెలుగు అకాడమీ పూర్వ సంచాలకులు ఆచార్య యాదగిరి, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ డీన్ ఆచార్య ఉషాదేవి, ఆచార్య జయధీర్ తిరుమలరావు, ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు స్వరాజ్యలక్ష్మి, అడ్వొకేట్ నైనాల గోవర్ధన్, డా॥పిల్లలమర్రి రాములు, డా॥చంద్రశేఖరరెడ్డి(ఎమెస్కో), డా॥అప్పం పాండయ్య, కంప్యూటర్ రంగ నిపుణుడు వీవెన్, డా॥చంద్రశేఖర్, డా॥బాలాజీ, డా॥మాధవశర్మ మున్నగువారు, పలువురు పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

–కొయ్యాడ మహేందర్,

పరిశోధక విద్యార్థి, హైదరాబాదు విశ్వవిద్యాలయం

అమ్మనుడి (తెలుగుజాతి పత్రిక)
AMMANUDI (Telugu Monthly)
March 2017, Vol.3, Issue 1
Date of publication : 1st of every month
Date of posting : 4th of every month
RNI-APTEL/2015/62362
Postal Reg. No.TEN/12/2015-17

శ్రీ హేవిళంబి నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు...



# శ్రీ తులసి ఆయుర్వేద నిలయం

31-10-2003 నుండి విజయవాడలో

అన్ని ప్రఖ్యాతి గాంచిన ఆయుర్వేద కంపెనీల మందులు మరియు అనుబంధ ఉత్పత్తులు లభించును. అన్ని వ్యాధులకు నిపుణులైన వైద్యులచే చికిత్స గలదు.

ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలలో రిటైరైన నిష్ణాతులైన వైద్య ప్రముఖులు

డా॥ పావులూరి హిమసాగరచంద్రమూర్తి
యం.డి., (ఆయుర్వేద)
చరవాణి : 94401 62256

డా॥ వై.వి. నారాయణరావు
యం.డి., (ఆయుర్వేద)

గార్లచే మా షాపులో క్లినిక్ నిర్వహించబడుతోంది

వివరములకు : అంబడిపూడి తులసీ ప్రసాద్
ప్రొప్రయిటర్ : శ్రీ తులసి ఆయుర్వేద నిలయం
చరవాణి : 94408 65824

27-38-1, గోపాలకృష్ణయ్య వీధి, రామమోహన లైబ్రరీ వెనుక ప్రక్కన,
గవర్నమెంట్ ఆయుర్వేదిక్ కాలేజి గేటు దగ్గర, విజయవాడ - 520 002
దూరవాణి : 0866 - 6536784, చరవాణి : 80086 07297